ప్రతినిత్యం తాజా సమాచారంతో నిజాలు నిగ్గుతేలుస్తూ సమకాలిన అంశాలను విశ్లేషణతో ముస్తాబయి మీ ముందుకు వస్తున్న అక్షరం తెలుగు దినపత్రిక


ప్రకటనలకు(అడ్వర్టైజ్‌మెంట్స్ ) కొరకు సంప్రదించండి.
Publisher & Editior:9391690609,office:7893003409
aksharamtsnews@gmail.com https://www.facebook.com/aksharamnewspaper/ https://epaper.aksharamtelugudaily.com/


www.aksharamtelugudaily.com
సుఖం అక్షరం
సామాన్యుడి అస్త్రం తెలుగు దినపత్రిక
మంగళవారం 28 నవంబర్ 2023 ఎడిటర్ : షేక్ యాకూబ్ పాషా
పేజీలు : 12+12 సంపుటి : 06 సంచిక : 251 వెల : రూ.3/- కొత్తగూడెం తెలంగాణ
CIRCULATED BY : ADILABAB,, ASIFABAD, BHADRADRI KOTHAGUDEM, HYDERABAD, JAGITYAL, JAYASHANKER, JOGULABMA, KAMAREDDY, KHAMMAM, MAHABUBABAD, MAHABOODNAGAR, MANCHIRYAL, MEDCHAL, MALKAJGIRI, NAGARKARNOOL, NALGONDA, NIRMAL, NIJAMABAD, RAJANNA SIRICILLA, RANGAREDDY, SANGA REDDY, SIDDIPET, SURYAPET, VIKARABAD, WANAPARTHY, WARANGAL (RURAL), WARANGAL (URBAN), YADADRI

## నాలుగు రోజులు వర్షాలు



# రైతన్న నోట్లో మట్టికొడ్తరా?

-పట్టుబట్టి రైతుల నోటికాడి బుక్కను ఎత్తగొడ్తరా?
-కాంగ్రెస్ షికాయత్ చేసి రైతుబంధు ఆపింది: కేసీఆర్
-కాంగ్రెస్సే రైతుబంధును ఆపింది
-రైతుల నోటికాడి బుక్క ఎత్తగొట్టింది
-అట్లనన్న గెలవాలన్న లంగతనం
-రైతులు అధైర్యపడాల్సిందేమీ లేదు
-డిసెంబర్ 3 వరకే కాంగ్రెస్ దుష్ట శక్తి
-మళ్లీ గెలిచేది బీఆర్ఎస్ పార్టీయే
-6 నుంచి ఖాతాల్లో రైతుబంధు
-అసైన్డ్ భూములకు పట్టాలిస్తాం
-తొలి క్యాబినెట్‌లోనే ఆ నిర్ణయం
-ఉద్యోగులకు మంచి పీఆర్సీ ఇస్తాం
-బీఆర్ఎస్‌ను మళ్లీ గెలిపించండి
-షాద్‌నగర్, చేవెళ్ల, అందోల్, సంగారెడ్డి సభల్లో సీఎం కేసీఆర్








**హైదరాబాద్, నవంబర్ 27 (అక్షరం న్యూస్):**
ఓట్లకోసం కాంగ్రెస్ పార్టీ రైతుల నోట్లో మట్టి కొట్టిందని ముఖ్యమంత్రి కే చంద్రశేఖర్‌రావు విమర్శించారు. 'కాంగ్రెసోళ్లకు పిచ్చి పట్టుకున్నది. రైతుబంధు ఆపితే ఇట్లనన్న గెలుస్తమేమోనని లంగతనం చేస్తున్నరు. ఢిల్లీకి షికాయత్‌ల మీద షికాయత్‌లు జేసి రైతుబంధును ఎత్తగొట్టింద్రు. రైతు నోటికాడి బుక్క కొట్టింద్రు. ఎన్ని రోజులు ఆపుతావ్ నువ్వు? మూడో తారీకు ఓట్లు లెకపెడితే మళ్ల బీఆర్ఎస్ గవర్నమెంటే.. ఆరో తారీఖు నుంచి ఎవరి మోతాదు లేకుండా సంతోషంగా రైతుబంధు ఇస్తాం' అని స్పష్టంచేశారు.
షాద్‌నగర్, చేవెళ్ల, అందోల్, సంగారెడ్డిలో బీఆర్ఎస్ సోమవారం నిర్వహించిన ప్రజా ఆశీర్వాదసభలో సీఎం కేసీఆర్ ప్రసంగించారు. 'కాంగ్రెస్‌లో కూడా రైతుబంధు తీసుకునే నాయకులున్నరు.. కార్యకర్తలున్నరు. మీకేమన్నా సిగ్గు మానం ఉన్న దా? ఎట్ల సపోర్ట్ చేస్తున్నరు కాంగ్రెస్‌కు? రైతు ల నోటికాడ బుక్క ఎత్తగొట్టాలె.. ధరణి తీసే స్తం.. కరెంటు 3 గంటలే ఇస్తం అని చెప్పే కాం గ్రెస్‌ల ఎట్ల ఉంటున్నరు? కాంగ్రెస్ అని తిరిగి తే రేపు మీ కొంపలు కూడా ఆరుతయ్ కదా? కొల్లారమే కదా? నువ్ రైతువేనా? కాంగ్రెస్ కా ర్యకర్తలు కూడా గుండెమీద చేయ్యి వేసుకుని ఆలోచన చేసుకోవాలె' అని సూచించారు.

బీఆర్ఎస్, కాంగ్రెస్ పాలనను పోల్చండి
అభ్యర్థుల గుణగణాలతోపాటు వారి వెనుక ఉన్న పార్టీల పాలసీలను చూడాలని సీఎం కేసీఆర్ కోరారు. ఓటును చెడ్డవారికి వేస్తే చెడ్డ ఫలితాలు, మంచివారికి వేస్తే మంచిఫలితాలు వ స్తాయని అన్నారు. విజ్ఞతతో ఆలోచించి, ప్రలోభాలకు లొంగకుండా ఓటేయాలని సూచించారు. కాంగ్రెస్ చేసిన మోసం వల్లే 58 ఏండ్ల పాటు అరిగోస పడ్డామని వాపోయారు. కాం గ్రెస్ చరిత్ర ప్రజలందరికీ తెలుసని అన్నారు. మళ్లా ఇప్పుడు ఇందిరమ్మ రాజ్యం తెస్తామంటున్నారని, మరి ఇందిరమ్మ రాజ్యంలో ఏం సక్కదనం ఉన్నదని, ఎవరు బాగుపడ్డారని, ఎమర్జెన్సీ పెట్టి లక్షలాది మందిని జైళ్లలో పెట్టారని ధ్వజమెత్తారు. కాంగ్రెస్ నేతలు ఇంకా 1940 మాడల్‌లోనే ఉన్నారని ఎద్దేవా చేశారు.
బీఆర్ఎస్‌తోనే లంబాడీల గౌరవం
లంబాడీలు దశాబ్దాలపాటు పోరాడినా నాటి ప్రభుత్వాలు పట్టించుకోలేదని, బీఆర్ఎస్ ప్రభుత్వమే తండాలను పంచాయతీలుగా చేసి, లంబాడీలు స్వయం పాలన చేసుకొనే అవకాశం కల్పించిందని సీఎం చెప్పారు. గిరిజన రిజర్వేషన్లు 10 శాతానికి పెంచి విద్య,

## కర్ణాటక సర్కారుపై ఈసీ సీరియస్

కోడ్ ఉల్లంఘించి తెలంగాణలో ప్రకటనలా?
నేటి సాయంత్రం 5లోగా వివరణ ఇవ్వండి
పౌరసంబంధాల ఇన్‌చార్జి కార్యదర్శిపై ఎందుకు చర్య తీసుకోకూడదో సమాధానం ఇవ్వాలని ఆదేశం

**హైదరాబాద్, నవంబర్ 27 (అక్షరం న్యూస్):**
ఎన్నికల సంఘం ఆమోదం లేకుండా ఎన్నికలు జరిగే రాష్ట్రాల్లో ప్రకటనలు ఇచ్చినందుకు కర్ణాటక కాంగ్రెస్ ప్రభుత్వంపై ఎన్నికల సంఘం సీరియస్ అయ్యింది. మంగళవారం సాయంత్రం 5 గంటల్లోగా వివరణ ఇవ్వాలని ఆదేశించింది. ఆ రాష్ట్ర సమాచార, పౌరసంబంధాల శాఖ ఇన్‌చార్జి కార్యదర్శిపై ఎందుకు క్రమశిక్షణ చర్యలు తీసుకోకూడదో వివరణ ఇవ్వాలని తెలిపింది. కాంగ్రెస్ పార్టీ ఈ నెల 24 నుంచి 27 వరకు వరుసగా వివిధ పత్రికల్లో ఇచ్చిన కర్ణాటక ప్రభుత్వ ప్రకటనలపై బీఆర్ఎస్, బీజేపీ ఈసీకి ఫిర్యాదు చేశాయి. ఈ ఫిర్యాదులపై ఎన్నికల సంఘం సోమవారం స్పందించింది. ఇది ఎన్నికల నియామవళి ఉల్లంఘన కిందకి వస్తుందని స్పష్టం చేసింది. అక్టోబరు 9న దీనికి సంబంధించిన ఆదేశాలను అన్ని రాష్ట్రాల ప్రభుత్వ ప్రధాన కార్యదర్శులకు లేఖ ద్వారా చేరవేసినట్టు పేర్కొన్నది. ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నంత వరకు తెలంగాణలో ప్రకటనలు జారీ చేయవద్దని కర్ణాటక ప్రభుత్వానికి స్పష్టం చేసింది. ప్రకటనల కోసం కర్ణాటక ప్రభుత్వం తమ అనుమతి తీసుకోలేదని స్పష్టం చేసింది. ఎన్నికలు లేని రాష్ట్రాలు ఎన్నికలు జరిగే రాష్ట్రాల్లో ప్రకటనలు ఇవ్వాలనుకొంటే ముందుగా ఈసీ అనుమతి తీసుకోవాలని సూచించింది.




## రైతుబంధుపై కాంగ్రెస్ డ్రామా

ఆపాలని అక్టోబర్ 23న, నవంబర్ 25న ఈసీకి లేఖలు
ప్రజలకన్నీ తెలుసు.. కాంగ్రెస్‌కు గుణపాఠం ఖాయం
అన్నదాతల నోటికాడి ముద్దను లాక్కుంటారా?
కర్ణాటకలో గెలవగానే సంక్షేమ పథకాల్లో కోత
పెట్టుబడి సాయం బంద్.. స్కాలర్‌షిప్ కట్
2 లక్షల ఉద్యోగాలిస్తామన్న రాహుల్ హామీ వట్టిదే
దమ్ముంటే బెంగళూరులో నిరుద్యోగులతో భేటీ కావాలి
తెలంగాణ ఆత్మగౌరవంపై జాతీయపార్టీల దాడి
వ్యవసాయం దండగన్న నేతకు వారసుడు రేవంత్
సీఎం కేసీఆర్ హ్యాట్రిక్ పక్కా.. 6న రైతుబంధు ఇస్తాం
మీడియా సమావేశంలో మంత్రి తన్నీరు హరీశ్‌రావు



**హైదరాబాద్, నవంబర్ 27 (అక్షరం న్యూస్):**
రైతుబంధుపై కాంగ్రెస్‌వి అన్నీ డ్రామాలేనని మంత్రి తన్నీరు హరీశ్‌రావు మండిపడ్డారు. తెలంగాణ రైతుల నోటికాడి బుక్కను ఎత్తగొట్టిన కాంగ్రెస్ పార్టీ కపట ప్రేమలన్నీ ప్రజలకు తెలుసని, ఈ నెల 30న ఓటుతో గుణపాఠం చెప్పడానికి సిద్ధంగా ఉన్నారని చెప్పారు. అరచేతిని అడ్డుపెట్టి సూర్యకాంతిని ఆపలేరని, కాంగ్రెస్ హస్తాన్ని

## రైతుబంధు నిలిపివేత

రాష్ట్ర ప్రభుత్వానికి ఎన్నికల సంఘం ఆదేశాలు
కాంగ్రెస్ ఫిర్యాదుతోనే ఆగినట్టు ప్రచారం
ఈసీకి పీసీసీ రాసిన లేఖ వైరల్
అనుమతినిచ్చి మళ్లీ నిలిపివేయడం సరికాదు
రాజకీయాల కోసం రైతుల్ని ఇబ్బంది పెట్టొద్దు
పీఎం కిసాన్ పథకం అమలవుతున్నది కదా!
రైతుబంధుకు మాత్రం నిబంధనలెందుకు?
ఈసీ తన ఆదేశాలను వెనక్కి తీసుకోవాలి
సీఈవో వికాస్‌రాజ్‌కు బీఆర్ఎస్ విజ్ఞప్తి




## నేటి నుంచి వైన్స్ బంద్

**హైదరాబాద్, నవంబర్ 27 (అక్షరం న్యూస్):**
అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో మూడు రోజుల పాటు మద్యం దుకాణాలు మూతపడనున్నాయి. మంగళవారం సాయంత్రం 5 గంటల నుంచి 30వ తేదీ సాయంత్రం 5 గంటల వరకు మద్యం అమ్మకాలు నిలిపివేయనున్నారు. ఈ విషయంపై వైన్స్, బార్ల యజమానులకు కేంద్ర ఎన్నికల సంఘం ముందస్తు సమాచారం ఇచ్చింది. ఈ నేపథ్యంలో రాష్ట్రంలోని మద్యం దుకాణాల యజమానులను రాష్ట్ర ఎక్సైజ్‌శాఖ అప్రమత్తం చేసింది. ఎన్నికలను సజావుగా నిర్వహించే క్రమంలో కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశాలను పాటించకపోతే.. లైసెన్సులు రద్దు చేయడంతో పాటు కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించింది.



## నోట్ల కట్టలు బట్టబయలు

పలుచోట్ల సోదాల్లో భారీగా బయటపడుతున్న నగదు
ఖమ్మంలో 'పొంగులేటి' డబ్బు మూడుకోట్లు పట్టివేత!
కాంగ్రెస్ అభ్యర్థి కుటుంబీకులదిగా అధికారుల నిర్ధారణ
రామగుండంలో రెండుచోట్ల 2.68 కోట్లు స్వాధీనం

**హైదరాబాద్, నవంబర్ 27 (అక్షరం న్యూస్):**
ఖమ్మం జిల్లా పాలేరు నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థి పొంగులేటి శ్రీనివాసరెడ్డి కుటుంబీకులు దాచిన రూ.3 కోట్ల నగదును పోలీస్, టాస్క్‌ఫోర్స్, ఫ్లయింగ్ స్కాడ్ సోమవారం పట్టుకున్నది. అధికారులు తెలిపిన వివరాల ప్రకారం.. ఖమ్మం రూరల్ మండలంలోని వరంగల్ క్రాస్ రోడ్ సమీపంలో శ్రీరాంనగర్ కాలనీలోని ఓ ఇంట్లో పొంగులేటి కుటుంబీకులు



మిగతా 2లో..

# రైతన్న నోట్లో మట్టికొడ్తరా?

ఉపాధి అవకాశాలు పెంచామని తెలిపారు. సేవాలాల్ జయంతిని అధికారికంగా నిర్వహిస్తున్నామని, ఆ గౌరవం తెచ్చింది బీఆర్ఎస్ ప్రభుత్వమేనని వివరించారు. సేవాలాల్ మహరాజ్ జయంతిరోజు సెలవు ఇవ్వాలని గిరిజనులు కోరుతున్నందున ఆ రోజు తప్పనిసరిగా సెలవు ఇస్తామని ప్రకటించారు. 'కాంగ్రెస్ వాళ్లు అనేక అబాండాలు వేస్తున్నారు.

పిచ్చిపిచ్చి మాటలు ప్రచారం చేస్తున్నరు. కాంగ్రెస్ నేతలు ఎన్నడ న్న దళితబంధు గురించి ఆలోచన చేశారా? ఇయ్యాల మనం దళితబంధు ఇచ్చుకొంటు న్నం. క్రమంగా అందరికీ తప్పకుండా ఇచ్చుకుంటం. దానిపై అబద్ధాలు ప్రచారం చేస్తున్న రు. అసైన్డ్ భూములకు పట్టాలిచ్చి అమ్ముకొనే హక్కులు ఇద్దామని నేనే చెప్పిన. దానికి కాం గ్రెస్ దొంగలు ఉల్టా వచ్చి అసైన్డ్ భూము లు గుంజుకుంటరు అని తప్పుడు ప్రచారం చేస్తున్నారు. ఎందుకు గుంజుకుంటరు? పోయిన పదేండ్లు గుంజుకున్నదా బీఆర్ఎస్? ఈ లంగ ప్రచారాన్ని నమ్మవద్దు. రేపు గెలిచాక తొలి క్యాబినెట్‌లో అసైన్డ్ భూములపై యజమానులకు పట్టాలిచ్చే నిర్ణయం చేస్తాం. తొలి నిర్ణయం అదే ఉంటది' అని వెల్లడించారు.

%జ‌ఎ

%కాంగ్రెస్‌లో కూడా రైతుబంధు తీసుకునే నాయకులున్నరు.. కార్యకర్తలున్నరు. మీకేమన్నా సిగ్గు మానం ఉన్నదా? ఎట్ల సపోర్ట్ చేస్తున్నరు కాంగ్రెస్‌కు? రైతుల నోటికాడ బుక్క ఎత్తగొట్టాలె.. ధ రణి తీసేస్తం.. కరెంటు 3 గంటలే ఇస్తమనే కాంగ్రెస్‌ల ఎట్ల ఉంటున్నరు? నువ్ రైతువేనా?
%--% సీఎం కేసీఆర్

రైతు బాగుండాలన్నదే మా విధానం
రైతుబంధు దుబారా, వ్యవసాయానికి మూడుగంటల కరెంటు చాలు అని కాంగ్రెస్ నేతలు అంటున్నారని సీఎం కేసీఆర్ ధ్వజమెత్తారు. కౌలుదారులకు మాత్రమే రైతుబంధు ఇస్తామని రేవంత్‌రెడ్డి చెప్తున్నారని, మూడేండ్లు కౌలు చేసినోళ్లకే ఆ భూమి సొంతమవుతుందని అన్నారు. 'కౌలురైతులపై అసెంబ్లీలో పెద్ద లొల్లి అయింది. భట్టి విక్రమార్క దీ నిపై వాదించారు. చావైనా.. బతుకైనా మేం రైతు పక్షానే ఉంటామని చెప్పినం. రైతు సేఫ్ గా, సుఖంగా ఉండాలి.

రైతు భూమి కౌలుకు ఇచ్చుడంటే కిరాయికి ఇచ్చుడే. కౌలుకు ఇస్తే రికార్డులో కబ్జాపేరు రాస్తారు. మరి బంజారాహిల్స్‌లో బిల్డింగులు కిరాయికి వస్తే అక్కడ కిరాయిదార్ల పేర్లు ఎందుకు రాయరు? బంజారాహిల్స్‌లో బిల్డింగులకు ఒప్పుకుంటే రైతులవి కూడా రాద్దామని స్పష్టంచేసిన' అని గుర్తుచేశారు. ఆ లంగా ముచ్చట్లు వద్దనే ధరణి తె చ్చామని, నేడు రైతుల భూములకు ఎటువం టి ధోకా లేకుండా పోయిందని పేర్కొన్నారు. కాంగ్రెస్ వాళ్లకిది జోక్‌లా ఉన్నా.. రైతులకు మాత్రం జీవన్మరణ సమస్య అవుతుందని హె చ్చరించారు. కౌలురైతును దూలం లెక్క మెడ కు పెడతా అని కాంగ్రెస్ అంటున్నదని, రైతులెవరైనా కట్టుకుంటరా? అని ప్రశ్నించారు.

రెండు నెలల్లోనే జీవో -111 క్లియర్
చేవెళ్ల నియోజకవర్గంలో ప్రధానంగా రెండుమూడు సమస్యలున్నాయని, ఇక్కడ భూము లు అమ్మకుండా జీవో -111 పెట్టారని, దానిని ఎత్తివేసే ప్రయత్నం ఎవరూ చేయలేదని సీఎం కేసీఆర్ పేర్కొన్నారు. గత ఎన్నికల్లో ఇచ్చిన మాట ప్రకారం ఆ జీవోను ఎత్తివేశామని గుర్తుచేశారు. జీవో -111 సమస్యలను రెండు నెలల్లో క్లియర్ చేయించే బాధ్యత తనదేనని ముఖ్యమంత్రి హామీ ఇచ్చారు. చేవెళ్ల, అందోల్ నియోజకవర్గాలకు ఆ స్థానాల ఎమ్మెల్యేలు కాలె యాదయ్య, చంటి క్రాంతికిరణ్ కోరినట్టు ఒకే విడతలో దళిత బంధు ఇస్తామని సీఎం కేసీఆర్ భరోసా ఇచ్చారు. దళితబంధు ఒకే విడుతలో వస్తది కాబట్టి.. ఒక దళిత ఓటు కూడా వేరే పార్టీకి పడొదని ఆయన పిలుపునిచ్చారు.

%కాంగ్రెసోళ్లకు పిచ్చి పట్టుకున్నది. రైతుబంధు ఆపితే ఇట్లనన్న గెలుస్తమేమోనని లంగతనం చేస్తున్నరు. ఢిల్లీకి షికాయత్‌ల మీద షికాయత్‌లు జేసి రైతుబంధును ఎత్తగొట్టింద్రు. ఎన్ని రోజులు ఆపుతావ్ నువ్వు? మూడో తారీకు ఓ ట్లు లెకపెడితే మళ్ల బీఆర్ఎస్ గవర్నమెంటే.

%--% సీఎం కేసీఆర్

రైతుల నోటికాడి బుక్క ఎత్తగొట్టిందే కాంగ్రెస్
'కాంగ్రెసోళ్లకు పిచ్చి పట్టుకున్నది. రైతుబంధు ఆపితే ఇట్లనన్న గెలుత్తమేమోనని లంగతనం చేస్తున్నరు. ఓ వైపు వానాకాలం వడ్లు వస్తుండగా, మరోవైపు రైతులు యాసంగి మడులు తడుపుకుంటున్నరు. ఇప్పటికే రైతుబంధు పడాల్సి ఉన్నది. అందుకు ఏర్పాట్లు చేస్తుండంగనే కాంగ్రెసోళ్లు రైతుబంధు నిలిపివేయాలని ఎన్నికల సంఘానికి లేఖ ఇచ్చిన్రు. రైతుబంధు ఇయ్యనీయొద్దంటే.. ఇయ్యనీయొద్దని కాంగ్రెసోళ్లు ప్రతిరోజూ ఎలక్షన్ కమిషన్‌కు దరఖాస్తు పెట్టిన్రు.

ఇది రెగ్యులర్ కార్యక్రమం.. పాతదే అని చెప్తే ఒక రోజు టైం ఇచ్చా రు. నిన్న కాంగ్రెస్ మళ్లీ ఢిల్లీకి పోయి షికాయత్ చేసి రైతుబంధు ఆపేశారు. రైతుబంధు ఆపితే వాళ్లకు ఓట్లు వస్తాయని అనుకుంటున్నరు. మూడో తారీకు ఓట్లు లెకపెడితే మళ్ల బీఆర్ఎస్ గవర్నమెంటే వస్తది. ఆరో తారీకు నుంచి సంతోషంగా రైతుబంధు ఇచ్చుకుందాం. తెలంగాణ రైతులెవరూ రంది పడాల్సిన అవసరం లేదు. ఈ దుష్ట దుర్మార్గ కాంగ్రెస్ శక్తి డిసెంబర్ మూడో తేదీ వరకే. డిసెంబర్ 6వ తేదీ నుంచి యథావిధిగా రైతుబంధును రైతుల ఖాతాల్లో జమచేస్తాం' అని సీఎం కేసీఆర్ హామీ ఇచ్చారు. కేసీఆర్ బతికుండగా రైతుబంధును ఆపగలరా? అని కాంగ్రెస్ నేతలను సవాల్ చేశారు.

మళ్లీ మంచి పీఆర్సీ ఇచ్చుకుందాం
రాష్ట్రంలోని పేదలు, రైతులు, ప్రభుత్వ ఉద్యోగులందరినీ సమ దృష్టితో చూస్తున్నామని సీఎం కేసీఆర్ తెలిపారు. తెలంగాణ ఉద్యోగులకు కేంద్ర ప్రభుత్వ ఉద్యోగుల కంటే ఎకువగా జీతాలు ఇస్తున్నామని చెప్పారు. దేశంలో అత్యధిక వేతనాలు అందుకొంటున్నది తెలంగాణ ఉద్యోగులేనని వెల్లడించారు. 'మళ్లీ మంచి పీఆర్సీ ఇచ్చుకుందాం. బ్రహ్మాండంగా డీఏలు ఇచ్చుకుందాం. చిరు, చిన్న ఉద్యోగుల సంక్షేమాన్ని పట్టించుకున్నాం. అంగన్‌వాడీలు, ఆశా వర్కర్లు, కాంట్రాక్టు ఉద్యోగులను చాలా మందిని రెగ్యులరైజ్ చేశాం. ఉద్యోగులకు పీఆర్సీ 30 శాతం ఇస్తే, చిన్న ఉద్యోగుల కడుపు నింపాలని వారికి కూడా 30 శాతం జీతాలు పెంచినం. చరిత్రలో ఇలా ఎన్నడూ జరగలేదు. రాష్ట్ర సాధనకోసం పోరాడిన ఆర్టీసీ ఉద్యోగులను మొన్ననే ప్రభుత్వంలో విలీనం చేశాం. ఇలా అందరినీ ముందుకు తీసుకుపోయే ప్రయత్నం చేస్తు న్నాం' అని సీఎం కేసీఆర్ తెలిపారు.

%బీఆర్ఎస్ పార్టీ చరిత్ర ప్రజలందరి కండ్ల ముందే ఉన్నది. కొట్లాడి తెలంగాణ సాధించినం. పదేండ్ల పాలన కూడా ప్రజలకు తెలు సు. కాంగ్రెస్ పరిపాలన 50 ఏండ్లు. బీఆర్ఎస్ పరిపాలన 10 ఏండ్లు. రెండింటినీ బేరీజు వేసుకొని చూసి ఓట్లు వేయండి.
%--% సీఎం కేసీఆర్

అంజయ్యయాదవ్ అజాత శత్రువు
షాద్‌నగర్ బీఆర్ఎస్ అభ్యర్థి అంజయ్యయాదవ్ వజ్రపు తునకలాంటి మనిషని సీఎం కేసీఆర్ ప్రశంసించారు. అలాంటి ఎమ్మెల్యేలు చాలా తక్కువమంది ఉంటారని అన్నారు. ఉద్యమం నుంచి ఇవ్వాల్టి వరకు ఒక్క చెడ్డ పనికూడా చేయలేదని, నియోజకవర్గం అభివృద్ధి కోసం తండ్లాడుతడని, అంజయ్యయాదవ్ ఎమ్మెల్యేగా ఉంటే షాద్‌నగర్‌కు ఏది కావాలంటే అది వస్తదని తెలిపారు. మెట్రోరైల్ షాద్‌నగర్ వరకు రావాలని పట్టుబట్టి పెట్టించారని, అది పూర్తిచేసే బాధ్యత తనదేనని భరోసా ఇచ్చారు. మెడికల్ కాలేజీ కావాలని కోరారని, అది కూడా నెరవేరుస్తానని హామీ ఇచ్చారు. మెట్రోరైల్ పూర్తయితే ఇక్కడి భూముల ధరలు మూడింతలు పెరుగుతాయని, కాలుష్యం లేని పరిశ్రమలు వస్తాయని తెలిపారు. కాంగ్రెస్‌కు ఓటేస్తే అవన్నీ పోతాయని హెచ్చరించారు.

బీఆర్ఎస్ గెలుపుతో సంగారెడ్డి దశ మారుతది
సంగమేశ్వర, బసవేశ్వర ప్రాజెక్టులు నిర్మించుకుంటున్నామని, సింగూరు నిండు కుం డలా ఉండేలా కాళేశ్వరంతో లింక్ చేస్తున్నామని, అవి అయిపోయాయంటే సంగారెడ్డి, జహీరాబాద్, అందోల్, నారాయణ్‌ఖేడ్ సస్యశ్యామలమవుతాయని సీఎం కేసీఆర్ భరోసా ఇచ్చారు. 'సంగారెడ్డి పట్టణం హైదరాబాద్‌లో అంతర్భాగం అవుతున్నది. సంగారెడ్డికి మెట్రో వచ్చిదంటే మీ దశ మారిపోతది.

బీఆర్ఎస్ అభ్యర్థి చింతాప్రభాకర్‌ను పోయినసారి ఓడగొట్టినా నర్వస్ కాకుండా ప్రజల మధ్యలో ఉండి సేవ చేశారు. ఆయనను భారీ మెజార్టీతో గెలిపించండి. ఇకడ గతసారి గెలిచిన ఎమ్మెల్యే మాటలను నేను కూడా సోషల్ మీడియాలో చూశా. ఈ ఎమ్మెల్యే మొదట్లో బీఆర్ఎస్‌లో ఉండె. ఉద్యమ ద్రోహిగా మారి అమ్ముడు పోయిండు' అని ఆగ్రహం వ్యక్తం చేశారు.

యాదయ్యే నాకు ఆర్డర్లు వేస్తడు
కాంగ్రెస్ హయాంలో రంగారెడ్డి జిల్లా లో చాలా దుర్భరమైన పరిస్థితులు ఉండేవని సీఎం కేసీఆర్ గుర్తుచేశారు. ఇవాళ భూముల ధరలు ఏ విధంగా పెరిగాయో, ఏ విధంగా లాభ పడుతున్నారో ఆలోచించాలని కోరా రు. కేంద్రం కాజీపేట రైల్వేకోచ్ ఫ్యాక్టరీ ఎగ్గొట్టినా మంత్రి కేటీఆర్, ఎమ్మెల్యే కాలె యాదయ్య కలిసి చేవెళ్ల నియోజకవర్గం శంకర్‌పల్లి మండలానికి రైల్వేకోచ్ ఫ్యాక్టరీని తీసుకొచ్చారని ప్రశంసించారు. 'బీఆర్ఎస్ చేవెళ్ల అభ్యర్థి యాదయ్య నాకు ఓ విచిత్రమైన దోస్తు. నేనేమో అందరికీ ఆర్డర్ ఇస్తాను. యాదయ్య నాకు ఆర్డర్ ఇస్తారు. నా దగ్గరోడు కాబట్టి.. ఆయన రాంగనే ఎమ్మెల్యే సాబ్ ఏం ఆర్డర్ వేస్తున్నారు.. ఏం కావాలని నేనే అడుగుతా. అడిగిన పని చేసేదాకా యాదయ్య ఊకోడు. ఈసీ వాగు, మూసీవాగు మీద బ్రిడ్జిలు కావాలని నన్ను, మంత్రులను ఆగం పట్టించిండు. పంచాయతీరాజ్, ఆర్అండ్‌బీ మంత్రులైతే చచ్చే పరిస్థితి వచ్చింది. అంతగా వెంటపడి బ్రిడ్జిలు తెచ్చిండు' అని వివరించారు. యాదయ్యను మరోసారి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు.
%మళ్లీ మంచి పీఆర్సీ ఇచ్చుకుందాం. బ్రహ్మాండంగా డీఏలు ఇచ్చుకుందాం. అంగన్‌వాడీలు, ఆశా వర్కర్లు, కాంట్రాక్టు ఉద్యోగులను చాలా మందిని రెగ్యులరైజ్ చేశాం. ఉద్యోగులకు పీఆ ర్సీ 30 శాతం ఇస్తే, చిన్న ఉద్యోగుల కడుపు నిం పాలని వారికీ 30 శాతం జీతాలు పెంచినం.
%--% సీఎం కేసీఆర్

ఏ ముఖం పెట్టుకొని ఓట్లు అడుగుతున్నవ్ రాజనర్సింహ
కాంగ్రెస్ నేత దామోదర రాజ నర్సింహపై సీఎం కేసీఆర్ మండిపడ్డారు. సమైక్యవాద పాలకులు మన నోళ్లుగొట్టి నిజాంసాగర్ ఆయకట్టును ముంచి, సింగూరును హైదరాబాద్ మంచినీళ్ల కోసం అప్పగిస్తే, ఒక్క కాంగ్రెస్ నాయకుడు కూడా నోరు తెరవలేదని విమర్శించారు. 'ఇక్కడి నుంచి దామోదర రాజనర్సింహ ఉపముఖ్యమంత్రి పదవి వెలగబెట్టలేదా? ఆయన పదవిలో ఉండగా నీళ్లు ఎందుకు తేలేదు? ఆంధ్రప్రదేశ్ చివరి సీఎం కిరణ్‌కుమార్ రెడ్డి తెలంగాణకు ఒక్క రూపాయి కూడా ఇవ్వను అన్నప్పుడు కూడా ముసిముసి నవ్వులు నవ్వుకుంట అసెంబ్లీలో కూర్చున్నారు. ఇప్పుడు ఏ ముఖం పెట్టుకొని ఓట్లు అడుగుతున్నాడు?' అని నిలదీశారు. అందోల్ బీఆర్ఎస్ అభ్యర్థి క్రాంతికిరణ్‌ను గెలిపించాలని కోరారు.

ప్రజాశీర్వాదం.. ప్రభంజనం కేసీఆర్ సభలన్నీ సూపర్‌హిట్
అసెంబ్లీ ఎన్నికల ప్రచారం మంగళవారంతో ముగియనున్నది. తెలంగాణ గడ్డపై ఓట్లవేటకు ప్రధాని మోదీ, అమిత్‌షా, కాంగ్రెస్ అగ్రనేతలు రాహుల్‌గాంధీ, ప్రియాంక గాంధీ సహా పలువురు జాతీయ నేతలు ప్రజల ముంగిట వాలిపోయారు. మరోవైపు బీఆర్ఎస్ ప్రచారం ప్రజల మనసులను మరోసారి దోచుకున్నది. ప్రజల ఆశీర్వాదం కోరుతూ పార్టీ అధినేత, సీఎం కేసీఆర్ గత నెల 15న హుస్నాబాద్‌లో ప్రారంభించిన ప్రజాఆశీర్వాద సభల ను నిరాటంకంగా సోమవారం వరకు కొనసాగించారు. ప్రతిరోజు నాలుగు సభల్లో పాల్గొంటూ ముందుకుసాగారు.

సోమవారం షాద్‌నగర్, చేవెళ్ల, అందోల్, సంగారెడ్డి నియోజకర్గాల్లో పాల్గొనటం ద్వారా ఆయన 94 సభలను పూర్తిచేశారు. మంగళవారం వరంగల్, గజ్వేల్ సభల్లో ప్రసంగించనున్నారు. దీంతో ఈ ఎన్నికల్లో 96 సభల్లో పాల్గొని అశేష ప్రజానీకాన్ని కలిసిన నేతగా కేసీఆర్ రికార్డు నెలకొల్పనున్నారు. ప్రత్యర్థి పార్టీల సభలు వెలవెలబోగా.. కేసీఆర్ ప్రతి సభ జనంతో హోరెత్తింది. మంత్రులు కేటీఆర్, హరీశ్‌రావు ప్రజల మధ్యనే ఉంటూ.. రోడ్‌షోలు, బహిరంగ సభల్లో పాల్గొని మద్దతును కూడగట్టారు. ఓ వైపు పార్టీ శ్రేణులను ఎన్నికలకు సమాయత్తం చేస్తూనే.. మరోవైపు ప్రత్యర్థి పార్టీలపై నిప్పులు చెరిగారు. మంత్రులు, రాష్ట్రస్థాయి కార్పొరేషన్ చైర్మన్లు, పార్టీ నాయకులు, నియోజకవర్గ ఇన్‌చార్జీలతోపాటు గులాబీ పార్టీ శ్రేణులు ఉద్యమస్ఫూర్తితో ప్రజా ఆశీర్వాదాన్ని పొందేందుకు పోటీలు పడ్డారు.

## రైతుబంధుపై కాంగ్రెస్ డ్రామా

అడ్డుపెట్టి రైతుబంధును ఆపలేరని అన్నారు. సోమవారం హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో మంత్రి హరీశ్‌రావు మీడియాతో మాట్లాడారు. ఎన్నికల ప్రక్రియ ప్రారంభమైన మొదటి రోజుల్లోనే కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఇన్‌చార్జి మాణిక్‌రావ్ ఠాక్రే అక్టోబర్ 23న కేంద్ర ఎన్నికల సంఘాన్ని కలిశారని, యాసంగికి రైతుబంధు ఇవ్వకుండా అడ్డుకోవాలని దరఖాస్తు చేశారని చెప్పారు.

ఈ విషయాన్ని ఢిల్లీలో పీసీసీ అధ్యక్షుడు రేవంత్, పీసీసీ మాజీ అధ్యక్షుడు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి స్వయంగా చెప్పారని గుర్తు చేశారు. కేంద్ర ఎన్నికల సంఘాన్ని తాము కలిసి రైతుబంధు కొత్త పథకం కాదని, ఇప్పటికే 11 సార్లు రైతుబంధు వేశామని వివరించినట్టు చెప్పారు. ఈ నేపథ్యంలో కేంద్ర ఎన్నికల సంఘం అనుమతి ఇచ్చిందని తెలిపారు. వెంటనే ఎన్నికల సంఘం బీఆర్ఎస్‌కు కొమ్ముగాస్తున్నదని, 4 రోజుల ముందు రైతుబంధు ఎట్లా ఇస్తారని, బీజేపీ, బీఆర్ఎస్, ఎలక్షన్ కమిషన్ కుమ్మక్కయ్యాయని రేవంత్‌రెడ్డి ఆరోపించారని గుర్తుచేశారు. నిజంగా రైతులమీద ప్రేమే ఉంటే రైతుబంధును రేవంత్‌రెడ్డి ఆహ్వానించేవారని, కానీ ఎందుకు అనుమతిస్తారని బ్లాక్‌మెయిల్ చేసే ప్రయత్నం చేసేవారు కాదని అన్నారు.

రైతుబంధు అనుమతిని ఉపసంహరించుకోవాలని పీసీసీ ఉపాధ్యక్షుడు నిరంజన్ ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేశారని తెలిపారు. రైతుల అకౌంట్లలో రైతుబంధు పడే సమయంలో రైతుల నోట్లో కాంగ్రెస్ మట్టికొట్టిందని మండిపడ్డారు. దొంగే దొంగా దొంగా అని అరిచినట్టు ఇప్పుడు మళ్లీ కాంగ్రెస్ కొత్త డ్రామాలు మొదలు పెట్టిందని అన్నారు. కాంగ్రెస్ తీరు..'వంద ఎలుకలు తిన్న పిల్లి నేను శాఖాహారిని' అన్నట్టు ఉన్నదని చెప్పారు. మాజీ పీసీసీ అధ్యక్షుడేమో రైతుబంధు దుబారా అంటున్నారని, ప్రస్తుత పీసీసీ అధ్యక్షుడేమో రైతుబంధు బిచ్చమేస్తున్నడని అవహేళన చేస్తున్నారని మండిపడ్డారు.

కరోనాలోనూ రైతుబంధు ఇచ్చాం
సీఎం కేసీఆర్ రైతుల పక్షపాతి అని, అందుకే దేశంలోనే తొలిసారిగా రైతుబంధు పథకాన్ని తీసుకొచ్చారని మంత్రి హరీశ్‌రావు తెలిపారు. దేశంలో ఎంతోమంది ప్రధానులు, సీఎంలు ఉన్నారని, కానీ ఎవరైనా రైతులకు ఒక్కరూపాయి ఇచ్చారా? అని ప్రశ్నించారు. కేసీఆర్ కూడా రైతేనని, అందుకే కరోనావంటి క్లిష్ట పరిస్థితుల్లోనూ మంత్రులు, ఎమ్మెల్యేల జీతాలు బంద్‌పెట్టి మరీ రైతుంబధు పైసలు ఇచ్చామని గుర్తుచేశారు. కాంగ్రెస్‌కు రైతులంటే ఎప్పుడూ గిట్టదని పేర్కొన్నారు. గతంలో కాంగ్రెస్ పదేండ్లు అధికారంలో ఉన్నప్పుడు ఉచిత కరెంట్‌ను ఉత్త కరెంట్ చేసిందని మండిపడ్డారు. ఎరువులు దొరకక రైతులు పడిన ఇబ్బందులు వర్ణనాతీతమని చెప్పారు. నకిలీ విత్తనాలతో ఎంతోమంది రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారని తెలిపారు. పగటి పూట 9 గంటల కరెంట్ ఇస్తామని 2009లో కాంగ్రెస్ తన మ్యానిఫెస్టోలో పెట్టిందని, కానీ ఆ తర్వాత ఆ మాటను మరిచిపోయిందని మండిపడ్డారు. కాంగ్రెస్ హయాంలో చెరువులను పట్టించుకున్నది లేదని, చెక్‌డ్యామ్‌లు కట్టింది లేదని, ప్రాజెక్టులు పూర్తి చేసిందిలేదని చెప్పారు. కాంగ్రెస్ హయాంలో రైతులను రాచి రంపాన పెట్టిందని గుర్తుచేశారు.

వారసత్వాన్ని కొనసాగిస్తున్న రేవంత్
ఒకప్పుడు వ్యవసాయం దండగ అన్న నాయకుడికి ప్రస్తుత పీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి వారసుడని, అందుకే ఆ వారసత్వాన్ని కొనసాగిస్తున్నాడని హరీశ్‌రావు తెలిపారు. రేవంత్‌రెడ్డి వ్యవసాయానికి 3 గంటల కరెంటే చాలని, కావాలంటే 10 హెచ్‌పీ మోటర్లు పెట్టుకోవాలని చెప్తున్నాడని మండిపడ్డారు.

రైతుబంధు బిచ్చమంటూ రైతులను అవమానిస్తున్నాడని ఆగ్రహం వ్యక్తంచేశారు. 50 ఏండ్ల పాలనలో రైతుల బాధలను పట్టించుకోని కాంగ్రెస్ పార్టీ.. ఇప్పుడు కొత్తగా రైతులపై ప్రేమ ఉన్నట్టు నటిస్తున్నదని మండిపడ్డారు.

కాంగ్రెస్‌ను ప్రజలు నమ్మే పరిస్థితి లేదు
కాంగ్రెస్ పార్టీని ప్రజలు నమ్మే పరిస్థితి లేదని, అందుకే.. నియోజకవర్గాల్లో బాండ్లు రాసిస్తున్నదని మంత్రి హరీశ్‌రావు తెలిపారు. గతంలో ఒకాయన పసుపుబోర్డు తెస్తానని ఇట్లనే బాండ్లు రాసిచ్చారని, అట్లనే ఇప్పుడు కాంగ్రెస్ ఆరు గ్యారెంటీల మీద బాండ్లు రాసిస్తున్నదని ఎద్దేవా చేశారు. కర్ణాటకలోనూ బాండ్లు రాసిచ్చారని, ఐదు గ్యారెంటీలని రాహుల్‌గాంధీ, ప్రియాంకగాంధీ ఊదరగొట్టారని.. ఆ తర్వాత ముఖం చాటేశారని ఎద్దేవా చేశారు. కర్ణాటకలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి ఆరు నెలలు అవుతుందని, కానీ ఆ గ్యారెంటీల ఊసేలేదని చెప్పారు. కరెంట్ కోతలు, స్కాలర్‌షిప్‌లో కోతలు, రైతుబంధు రద్దు.. ఇవీ కర్ణాటకలో కాంగ్రెస్ అమలు చేస్తున్న గ్యారెంటీలని ఎద్దేవా చేశారు. కర్ణాటక రైతుల పరిస్థితి పెనం మీదనుంచి పొయ్యిలో పడినట్టు అయ్యిందని అన్నారు. గతంలో 9 గంటల కరెంట్ వస్తే, ఇప్పుడు 5 గంటల కరెంట్ కూడా రావడం లేదని చెప్పారు. ఎంబీబీఎస్, పీజీ, లా చదువుకునే పిల్లలకు స్కాలర్‌షిప్‌లో 80 శాతం కోత విధించారని పేర్కొన్నారు. యువశక్తిని అమలు చేస్తామని హామీ ఇచ్చారని, 100 రోజుల్లో 2 లక్షల మందికి ఉద్యోగాలిస్తామని రాహుల్‌గాంధీనే స్వయంగా హామీ ఇచ్చారని గుర్తు చేశారు. ఆరునెలల్లో ఒక్క ఉద్యోగమైనా ఇచ్చారా? ఇస్తే అతని పేరు చెప్పాలని డిమాండ్ చేశారు. కనీసం ఒక నోటిఫికేషన్ కూడా ఇవ్వలేదని చెప్పారు.

రెండు జాతీయ పార్టీలు కుమ్మక్కు
తెలంగాణలో ఎన్నికల ప్రక్రియ ప్రారంభమైనప్పటినుంచి రాహుల్‌గాంధీ, ప్రియాంకగాంధీ, రేవంత్‌రెడ్డి ఎన్నడైనా బీజేపీని, నరేంద్ర మోదీని పల్లెత్తు మాటైనా అన్నారా? అని మంత్రి హరీశ్‌రావు ప్రశ్నించారు. రెండు జాతీయ పార్టీలు కుమ్మక్కై తెలంగాణ ఆత్మగౌరవం మీద దాడిచేసే ప్రయత్నం చేస్తున్నాయని మండిపడ్డారు. ఎంఎస్ స్వామినాథన్ కమిటీ సిఫార్సులను అమలు చేయకుండా రైతులను మోసం చేసింది కాంగ్రెస్, బీజేపీలేనని అన్నారు. కాంగ్రెస్, బీజేపీ రెండూ రైతు వ్యతిరేక పార్టీలేనని దుయ్యబట్టారు. బోరు బాయిలకాడ మీటర్లు పెట్టాలని బీజేపీ చెప్తే.. మీటర్లు పెట్టి పైసలు తెచ్చుకొన్నది కాంగ్రెస్ పార్టీ అని దుయ్యబట్టారు. కాంగ్రెస్ అధికారంలో ఉన్న రాజస్థాన్, హిమాచల్‌ప్రదేశ్‌లో మోటర్లకు మీటర్లు పెట్టారని, కొత్తగా అధికారంలోకి వచ్చిన కర్ణాటకలోనూ బోరుబాయిల కాడ మీటర్లు పెడతామని అసెంబ్లీలో బిల్ పాస్ చేశారని హరీశ్‌రావు తెలిపారు. మరి రేపు ఒకవేళ కాంగ్రెస్ అధికారంలోకి వస్తే తెలంగాణలో బోరు బాయిలకాడ మీటర్లు పెట్టదంటే ఎలా నమ్మాలని ప్రశ్నించారు. తెలంగాణ రైతుల్లారా? తస్మాత్ జాగ్రత్త.. అని హెచ్చరించారు.

కల్లబొల్లి మాటలు నమ్మదు!
గత ఎన్నికల్లో కాంగ్రెస్ అధికారంలోకి వస్తే గడ్డమే గీయనని ఉత్తమ్‌కుమార్‌రెడ్డి చెప్పారని, కొడంగల్‌లో ఓడిపోతే రాజకీయ సన్యాసం తీసుకుంటానని రేవంత్ చెప్పాడని, మరి అవ న్నీ ఏమయ్యాయని హరీశ్‌రావు ప్రశ్నించారు. తెలంగాణ ఉద్యమాల గడ్డ అని.. కాంగ్రెస్ కల్లబొల్లి మాటలను, అబద్ధపు బాండు పేపర్లను ఇక్కడి ప్రజలు నమ్మరని చెప్పారు. 30న ఓటు వేసేందుకు లైన్లలో నిలబడినప్పుడు ప్రజలు అన్నీ గుర్తుకు తెచ్చుకోవాలని, ఓటుతోనే కాంగ్రెస్‌కు గుణపాఠం చెప్పాలని పిలుపునిచ్చారు. 80 సీట్లలో బీఆర్ఎస్ గెలిచేది ఖాయమని తెలిపారు. సమావేశంలో బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ నేత కే కేశవరావు, పార్టీ ప్రధాన కార్యదర్శి సోమ భరత్‌కుమార్, మాజీ ఎమ్మె ల్సీ శ్రీనివాస్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## నాలుగు రోజులు వర్షాలు

**హైదరాబాద్, నవంబర్ 27 (అక్షరం న్యూస్):**
తెలంగాణలో మరో నాలుగు రోజుల పాటు వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ వెల్లడించింది. బంగాళాఖాతంలో అల్పపీడనం వాయుగుండంగా బలపడుతున్నదని, దీంతో కొన్ని ప్రాంతాల్లో మోస్తరు నుంచి భారీ వర్షాలు కురుస్తాయని పేర్కొన్నది.ముఖ్యంగా భద్రాద్రి-కొత్తగూడెం, ఖమ్మం, నల్లగొండ, రాజన్నసిరిసిల్ల, పెద్దపల్లి, జనగాం, జగిత్యాల జిల్లాల్లో వర్షాలు కురుస్తాయని చెప్పింది.

## నోట్ల కట్టలు బట్టబయలు

నగదు దాచినట్టు సమాచారం మేరకు అధికారులు సోదాలు నిర్వహించేందుకు వచ్చారు. వీరి రాకను గమనించిన ఇద్దరు వ్యక్తులు ఇంటి గోడ దూకి పారిపోయారు. విషయం తెలుసుకున్న ఐటీ అధికారులు వచ్చి సోదా చేయగా మొత్తం రూ.3 కోట్ల నగదును గుర్తించారు.
ఆ ఇంట్లో ఉన్న చుండు కరుణను అధికారులు విచారించారు. పాలేరు కాంగ్రెస్ అభ్యర్థి పొంగులేటి శ్రీనివాసరెడ్డి సోదరుడు పొంగులేటి ప్రసాదరెడ్డి, ఆయనకు చెందిన నిర్మాణ సంస్థ (రాఘవ కన్‌స్ట్రక్షన్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్) ప్రాజెక్ట్ మేనేజర్ జగ్గవరపు శ్రీకాంత్‌రెడ్డి కలిసి అక్టోబర్‌లోనే ఈ నగదును తమ ఇంట్లో ఉంచినట్టు ఆమె తెలిపారు. కాంగ్రెస్ పార్టీపై అభిమానంతోనే ఆ డబ్బును తమ ఇంట్లో ఉంచడానికి అంగీకరించినట్టు వెల్లడించారు. ఆ డబ్బును ఆదివారం అర్ధరాత్రి తీసుకెళ్లేందుకు ఓ ఇద్దరు వ్యక్తులు వచ్చారని, పోలీసులను చూసి తప్పించుకున్నారని ఆమె పేర్కొన్నారు. ఆ డబ్బుతోపాటు కాంగ్రెస్ పార్టీ టవల్స్, జెండాలను అధికారులు పరిశీలించారు. నగదును ఐటీ అధికారులు స్వాధీనం చేసుకున్నారు. టౌరూరల్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపడుతున్నారు.

## రైతుబంధు నిలిపివేత

**హైదరాబాద్, నవంబర్ 27 (అక్షరం న్యూస్):**
రైతులకు పెట్టుబడి సాయం కింద రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న రైతుబంధు పథకాన్ని నిలిపివేయాలని కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశించింది. యాసంగి సీజన్ ప్రారంభమైన నేపథ్యంలో రైతులకు పెట్టుబడి సాయం అందించాలని, గత ఐదేండ్లుగా అమలులో ఉన్న పథకాన్ని ఎన్నికల నేపథ్యంలో నిలిపివేయరాదంటూ రాష్ట్ర ప్రభుత్వం చేసిన విజ్ఞప్తి మేరకు ఎన్నికల సంఘం రెండు రోజుల క్రితం రైతుబంధుకు అనుమతినిచ్చింది. రైతుబంధు పంపిణీకి అభ్యంతరం లేదంటూ ఈ నెల 25న రాష్ట్ర ప్రభుత్వానికి ఒక లేఖ రాసింది. అయితే ఇంతలోనే సోమవారం ఒక ప్రకటన జారీచేస్తూ రైతుబంధును నిలిపివేయాలని ఆదేశించింది.

ఎన్నికల కోడ్ నేపథ్యంలో నియమాలను ఉల్లంఘించారని పేర్కొంటూ రైతుబంధు పంపిణీని నిలిపివేస్తున్నట్టు తెలిపింది. అయితే కాంగ్రెస్ నాయకుల ఫిర్యాదు మేరకే ఎన్నికల సంఘం రైతుబంధు పథకాన్ని నిలిపివేసినట్టు ఆరోపణలు వస్తున్నాయి. పంట రుణాలమాఫీ, రైతుబంధు వంటి .. లబ్ధిదారులకు ప్రత్యక్షంగా జరుగుతున్న నగదు పంపిణీ పథకాలను నిలిపివేయాలని కాంగ్రెస్ పార్టీ ఇదివరకే ఎన్నికల సంఘానికి విజ్ఞప్తిచేసింది. ఆ మేరకే ఎన్నికల సంఘం నిర్ణయం తీసుకున్నట్టు తెలుస్తున్నదని సామాజిక మాధ్యమాల్లో పలువురు పరిశీలకులు అభిప్రాయపడుతున్నారు. ఈసీ నిర్ణయంపై ముఖ్యమంత్రి కేసీఆర్, మంత్రి హరీశ్‌రావు విస్మయం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ నాయకులే రైతుబంధు ఆపారని పేర్కొన్నారు. ఈ అంశాన్ని రాజకీయ కోణంలో కాకుండా రైతుల కోణంలో ఆలోచించి రైతుబంధుకు పంపిణీకి అనుమతిని పునరుద్ధరించాలని బీఆర్ఎస్ ఎన్నికల సంఘాన్ని కోరింది.

రైతుబంధు ఆపొద్దు!
రైతులకు పెట్టుబడి సాయం కింద రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న రైతుబంధు పథకం అమలుకు అనుమతించాలని బీఆర్ఎస్ పార్టీ ఎన్నికల సంఘానికి విజ్ఞప్తిచేసింది. రైతుల ఖాతాల్లో నిధులు జమచేయడానికి అనుమతి ఇచ్చిన తరువాత నిలిపివేయాలని నిర్ణయించడం సరికాదని తెలిపింది. ఈ అంశాన్ని రాజకీయ కోణంలో కాకుండా రైతుల కోణంలో ఆలోచించి అనుమతిని పునరుద్ధరించాలని కోరింది. ఈ మేరకు బీఆర్‌కేఆర్ భవన్‌లో సోమవారం రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్‌రాజ్‌ను బీఆర్ఎస్ పార్టీమెంటరీ పార్టీ నాయకుడు కే కేశవరావు, ప్రధాన కార్యదర్శి సోమ భరత్‌కుమార్, సీఎల్పీ కార్యదర్శి కే రమేశ్‌రెడ్డి కలిసి వినతిపత్రం అందజేశారు. అనంతరం కేశవరావు మీడియాతో మాట్లాడుతూ.. రైతుబంధు అంశం పార్టీలకు సంబంధించినది కాదని, రైతులకు అందించే సాయమని, దీనికి అన్ని పార్టీలు సహకరించాలని కోరారు.

రైతుబంధుకు అనుమతి ఇచ్చి, ఇప్పుడు వెనకు తీసుకోవడంతో నాలుగు కోట్ల మంది ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. ముందు అనుమతి ఇచ్చి, ఆ తరువాత కనీసం నోటీసు కూడా ఇవ్వకుండా ఎలా నిలిపివేస్తారని ప్రశ్నించారు. కేంద్ర ప్రభుత్వం పీఎం కిసాన్ స్కీం ద్వారా రైతుల ఖాతాల్లో నిధులు జమ చేయడానికి మాత్రం ఎన్నికల సంఘం అనుమతించిందని గుర్తుచేశారు. దానికి అనుమతించిన ఎన్నికల సంఘం రైతుబంధును ఎలా నిలిపివేస్తారని నిలదీశారు. రైతుబంధు 2018, మే నెల నుంచి కొనసాగుతున్న పథకమని, దీనిని రాజకీయం చేయడం సహేతుకం కాదని అన్నారు. యాసంగి సాగు మొదలైనందున వారికి పెట్టుబడి సాయం కింద ఎకరానికి రూ.5వేల చొప్పున ప్రభుత్వం ఈ నెల 24 నుంచి రైతుబంధు అమలు చేయాలని నిర్ణయించిందని, దీనికి ఎన్నికల సంఘం కూడా అనుమతించిందని గుర్తుచేశారు.
ఇంతలోనే రైతుబంధు నిలిపివేయాలని ఎన్నికల సంఘం సోమవారం ఇచ్చిన ఆదేశాలు తమను ఆశ్చర్యానికి గురిచేసిందని అన్నారు. ఎన్నికల సంఘం ఆదేశాల్లో పేర్కొన్నట్టుగా మంత్రి హరీశ్‌రావు ఎలాంటి వ్యాఖ్యలు చేయలేదని కేశవరావు వివరించారు. రైతుబంధును పంపిణీ చేయడానికి అనుమతి ఇచ్చినందుకు కేవలం ధన్యవాదాలు తెలిపారని అన్నారు. రైతుబంధును నిలిపివేయడం ద్వారా రైతులకు తీవ్ర నష్టం జరుగుతుందని, పంట కాలం నష్టపోయే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. కేంద్ర ఎన్నికల సంఘం తన ఆదేశాలను వెనక్కి తీసుకోవాలని ఆయన కోరారు.

# తుది దశకు ప్రచార పోరు

**జోరందుకున్న ర్యాలీలు, సమావేశాలు**
**నిద్రాహారాలు మాని శ్రమిస్తున్న అభ్యర్థులు**
**నేడు సాయంత్రం ఐదు గంటల లోపు ముగియనున్న ప్రచారం**



**హనుమకొండ/భీమదేవరపల్లి/నవంబర్ 27 (అక్షరం న్యూస్):**

అసెంబ్లీ ఎన్నికల ప్రచార ఘట్టం ముగింపు దశకు చేరింది. గత నెల రోజులుగా ఆయా పార్టీల అభ్యర్థులు రంగంలో నిలిచి ప్రచార కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. అభ్యర్థుల గెలుపు కోసం ప్రధాన రాజకీయ పార్టీల ముఖ్య నేతలంతా హుస్నాబాద్ నియోజకవర్గ వ్యాప్తంగా వారి వారి పార్టీల అభ్యర్థుల గెలుపు కోసం ప్రచార కార్యక్రమాలను నిర్వహించారు. ప్రచారం నేడు సాయంత్రం ఐదు గంటలకు ముగియనుండడంతో హుస్నాబాద్ నియోజకవర్గ వ్యాప్తంగా బరిలో ఉన్న అభ్యర్థులు అందరూ తమ ప్రచార కార్యక్రమాలలో మరింత వేగం పెంచుతున్నారు. ఎన్నికలలో ఎలాగైనా విజయం సాధించాలి అన్న పట్టుదలతో ఉన్న అభ్యర్థులు ప్రచారాలు చేయడంతో పాటు ఓటర్లకు తాయిలాలు అందించేందుకు అవసరమైన ఏర్పాట్లు పూర్తి చేసుకున్నట్లు సమాచారం. పెద్ద ఎత్తున మద్యం దిగుమతి చేసుకొని ఇప్పటికే గ్రామాలలో డంపింగ్ చేసి పంపిణీ చేస్తున్నట్లు తెలుస్తోంది.

గెలుపు కోసం చెమటోడుస్తున్నారు...



హుస్నాబాద్ నియోజవర్గంలో పోటీలో ఉన్న ప్రధాన రాజకీయ పార్టీల అభ్యర్థులతో పాటు స్వతంత్ర అభ్యర్థులు సైతం తమ ప్రచార కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. ఎలాగైనా విజయం సాధించాలి అన్న కసితో ఉన్న అధికార పార్టీ అభ్యర్థి,కాంగ్రెస్, బీజేపీ, బీఎస్పీ,స్వతంత్ర అభ్యర్థులు ఎవరి ప్రచారాలను వారు నిర్వహిస్తున్నారు. ప్రచారాలకు సంబంధించి తెల్లవారింది మొదలుకొని అర్ధరాత్రి, పొద్దుపోయే వరకు ముఖ్యమైన నాయకులను, కార్యకర్తలను కలుస్తూ మద్దతు కూడగట్టుకునే ప్రయత్నాలు చేసుకుంటున్నారు.

మద్యం,నగదు పంపిణీకి అడ్డుకట్టపడేనా..?

ఎన్నికలలో ఎలాగైనా విజయం సాధించాలి అన్న పట్టుదలతో ఉన్న అభ్యర్థులు ప్రచారాలు చేయడంతో పాటు ఓటర్లకు తాయిలాలు అందించేందుకు అవసరమైన ఏర్పాట్లు పూర్తి చేసుకున్నట్లు సమాచారం. పెద్ద ఎత్తున మద్యం దిగుమతి చేసుకొని ఇప్పటికే గ్రామాలలో డంపింగ్ చేసి పంపిణీ చేస్తున్నట్లు తెలుస్తోంది. కాగా ఎన్నికలలో గెలుపు కోసం చివరి రెండు రోజులు పెద్ద ఎత్తున డబ్బులు పంపిణీ జరిగే అవకాశాలు ఉన్నాయి. ఒకటి, రెండు పార్టీలు ఇప్పటికే వారి వారి అనుచరులకు డబ్బులను చేరవేసి పంపిణీకి సిద్ధంగా ఉంచినట్లు సమాచారం. మిగతా అభ్యర్థులు కూడా డబ్బులు పంపిణీ చేసేందుకు అవసరమైన ఏర్పాట్లు చేసుకుంటున్నట్లు తెలుస్తోంది. డబ్బులు, మద్యం పంపిణీ ఎక్కువగా ఉంటే అవి అభ్యర్థుల గెలుపోవటములపై ప్రభావం చూపుతాయి, అన్న అభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి. వీటిని అరికట్టేందుకు అధికారులు ఏవైనా చర్యలు తీసుకుంటారా లేదా అన్న అంశాలు తెలియవలసి ఉంది.

## పాలేరు నియోజకవర్గం బహుజన అడ్డగా మారుస్తా. అల్లిక...



**ఖమ్మం జిల్లా /ఖమ్మం రూరల్ / నవంబర్ 27 అక్షరం న్యూస్ :/**

బహుజన సమాజ్ పార్టీ పాలేరు అసెంబ్లీ అభ్యర్థి డాక్టర్ అల్లిక వెంకటేశ్వరరావు యాదవ్ పాలేరు విముఖ యాత్రలో భాగంగా సోమవారం తిరుమలాయపాలెం మండలం మంగలి బండ తండ చింతల తండా రేకుల తండా కాకరవాయి గ్రామాల్లో పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాలేరు నియోజకవర్గం బహుజన అడ్డగా మారుస్తానని అన్నారు. పాలేరులో బహుజన పాలన సాధించే దిశగా ప్రజలందరూ ఏనుగు గుర్తుపై ఓటు వేయాలని అన్నారు. బహుజన సమాజ్ పార్టీ ద్వారానే పాలేరు నియోజకవర్గ అభివృద్ధి చెందుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం జిల్లా నాయకులు బుర్ర ఉపేందర్ ఉప్పల మంజుల బచ్చల కూర బాలరాజు నియోజకవర్గ నాయకులు ఎన్నబోయిన రమేష్ పాలేరు అసెంబ్లీ ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్ స్వేరో బచ్చలకూరి గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఇంటింటికి సిపిఎం



**ఖమ్మం జిల్లా /ఖమ్మం రూరల్ / నవంబర్ 27 అక్షరం న్యూస్ :/**

ఖమ్మం రూరల్ మండలం కామంచికల్ ముత్యాల గూడెం పాటి వారి గూడెం గ్రామాలలో సోమవారం సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో పాలేరు నియోజకవర్గ సిపిఎం అభ్యర్థి తమ్మినేని వీరభద్రం విజయాన్ని కాంక్షిస్తూ ఇంటింటికి ప్రచారం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం మండల కమిటీ సభ్యులు ప్రతాపనేని వెంకటేశ్వరరావు మాట్లాడుతూ శాసనసభలో కమ్యూనిస్టులు లేని లోటు స్పష్టంగా కనబడుతుంది అన్నారు. సమస్యలు పరిష్కారానికి సిపిఎం పార్టీ రాజీలేని పోరాటం నిర్వహిస్తుంది అని తెలిపారు. తమ్మినేని వీరభద్రం సైకిల్ యాత్ర ద్వారానే ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ ద్వారా గ్రామాల అభివృద్ధి చెందాయి అన్నారు. ఈనెల 30న జరిగే ఎన్నికల్లో సుత్తి కొడవలి నక్షత్రం గుర్తుపైన ఓటు వేసి తమ్మినేని వీరభద్రాన్ని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ దాసరి పుష్ప వ్యవసాయ కార్మిక సంఘం మండల కమిటీ సభ్యులు కుమ్మరి నాగమణి కొప్పుల వీరమ్మ ఉండేటి లక్ష్మి మండల కమిటీ సభ్యులు చెరుకూరి మురళి అనంతనేని వీరయ్య చిరంజీవి శ్రీలత శిరీష పుష్పలత తదితరులు పాల్గొన్నారు.

## పాలేరు ప్రగతి బిఆర్ఎస్ తోనే సాధ్యం..

**-అనతి కాలంలోనే అనేక సంక్షేమ పథకాలు అందించాం..**
**- ఎంవిపాలెంని మండల కేంద్రంగా చేసే బాధ్యత నాది...**
**-కారు గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజార్టీ అందించండి.**
**-ఎన్నికల ప్రచారంలో కందాల**



**ఖమ్మం జిల్లా /ఖమ్మం రూరల్ / నవంబర్ 27 అక్షరం న్యూస్ :/**

దశాబ్దాలుగా అభివృద్ధికి దూరమైన పాలేరు ప్రగతి బిఆర్ఎస్ తోనే సాధ్యపడిందని పాలేరు నియోజకవర్గం బిఆర్ఎస్ అభ్యర్థి కందాల ఉపేందర్ రెడ్డి అన్నారు. ఖమ్మంలో రూరల్ మండలం రేగుల తండా వాలియా తండా ఆరెకోడు తండా కాచిరాజుగూడెం వెంకటాయపాలెం గ్రామాల్లో సోమవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు.గ్రామాలకు వచ్చిన కందాలకు స్థానిక ప్రజలు బ్రహ్మరథం పట్టారు. మంగళ హారతులు ఇచ్చి పూల వర్షం కురిపించారు. ఆయా గ్రామాల్లో జరిగిన కార్నర్ మీటింగులో ఉపేందర్ రెడ్డి మాట్లాడుతూ గతంలో తాగునీటికి అల్లాడిన ఈ ప్రాంత ప్రజలకు తాగునీటితో పాటు సాగునీటిని అందించిన ఘనత కెసిఆర్ కు దక్కిందన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత సమాజంలో ప్రతి కుటుంబానికి వారి అర్హతలను బట్టి సంక్షేమ పథకాలు అందజేశామని గుర్తు చేశారు. ఎన్నికల రాగానే ఎనలేని ప్రేమను కురిపిస్తున్న వలస నాయకులమాటలకు ప్రజలు మోసపోవద్దని మీ ప్రాంత బిడ్డను ఇన్నాళ్లు మీ కష్ట సుఖాలలో పాలుపంచుకున్న వ్యక్తిని గెలిపించాలన్నారు. పరాయి వాడి చేతిలో పాలేరుని పెట్టవద్దని ప్రజల మధ్య ఉండే నాయకుడికి అవకాశం కల్పిస్తే పాలేరు మరింత అభివృద్ధి చేసుకుందామని తెలిపారు. ఈ నెల30న తేదీన జరిగే ఎన్నికల్లో కారు గుర్తుపైన ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలన్నారు.

## పలువురు కాంగ్రెస్ లో చేరిక.



**ఖమ్మం జిల్లా /ఖమ్మం రూరల్ / నవంబర్ 27 అక్షరం న్యూస్ :/**

వెంకటగిరి ఇందిరమ్మ కాలనీ చెందిన పలువురు బీఆర్ ఎస్ ను వీడారు. ఖమ్మం రూరల్ సాయి గణేష్ నగర్ లోని కాంగ్రెస్ క్యాంప్ కార్యాలయంలో ఆ పార్టీ జిల్లా నాయకులు పొంగులేటి ప్రసాద్ రెడ్డి కండువాలు కప్పి ఆహ్వానించారు. పార్టీ లో చేరిన వారిలోబీఆర్ ఎస్ ప్రధాన కార్యదర్శి ఎస్ కే. బాబు సాహెబ్, వత్తిని సాయి కుమార్, వడిగే రవీందర్ బాబు తదితరులు ఉన్నారు. తనగం పాడు సర్పంచ్ కేతినేని వేణు, బట్టు చలమయ్య ఆధ్వర్యంలో సీపీఎం, బీ ఆర్ ఎస్ నుంచి పలువు కాంగ్రెస్ లో చేరారు. వీరిలో బండి సురేష్, ములకలపల్లి వెంకన్న, ప్రసంగి, చెక్కల వెంకటేశం, చల్లా వీరబాబు తదితరులు వున్నారు.

## సిరిసిల్ల పట్టణం 9వ వార్డులో కాంగ్రెస్ పార్టీ ప్రచారం "జోర్"



రాజన్న సిరిసిల్ల/ సిరిసిల్ల అర్బన్/ నవంబర్ 27 (అక్షరం న్యూస్): సిరిసిల్ల పట్టణం 9వ వార్డు సర్దాపూర్, జగ్గారావుపల్లి, ఓడ్డెర కాలనీ, తుర్కషి కాలనీ లో సిరిసిల్ల నియోజకవర్గం ఎమ్మెల్యేగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కేకే మహేందర్ రెడ్డిని ఓట్లు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఇంటింటికి గడపగడపకు తిరుగుతూ ఆరు గ్యారంటీల పథకాలను ఓటర్లకు వివరిస్తూ ముమ్మరంగా ప్రచారం చేశారు. ఈ ప్రచార కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ టిపిసిసి మెంబర్ నాగుల సత్యనారాయణ గౌడ్, సిరిసిల్ల పట్టణ అధ్యక్షులు చొప్పదండి ప్రకాష్, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు ఆకునూరి బాలరాజు, గంభీరావుపేట ప్రశాంత్ గౌడ్, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# తోకల శ్రీనివాస్ రెడ్డిని గెలిపిస్తే నన్ను గెలిపించినట్టే : ఈటల రాజేందర్

**- అన్యాయాలను సరిదిద్దాలంటే బీఆర్ఎస్ ను ఓడించాల్సిందే**
**- కోకాపేట్ సమావేశంలో ఈటల రాజేందర్**



రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / నవంబర్ 27/ అక్షరం న్యూస్ : రాజేంద్రనగర్ నియోజకవర్గంలో బీజేపీ అభ్యర్థి తోకల శ్రీనివాస్ రెడ్డిని గెలిపిస్తే తనను గెలిపించినట్లేనని బీజేపీ సీనియర్ నాయకుడు, ప్రచార కమిటీ అధ్యక్షుడు ఈటల రాజేందర్ అన్నారు. అన్ని వర్గాలకు తీరని అన్యాయం చేసిన కేసీఆర్ సర్కారుకు వ్యతిరేకంగా ఓటు వేసి గట్టి గుణపాఠం చెప్పాలని పిలుపునిచ్చారు. అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా రాజేంద్రనగర్ నియోజకవర్గంలోని కోకాపేట ప్రాంతంలో నిర్వహించిన ర్యాలీకి ఈటల రాజేందర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. భారీగా తరలి వచ్చిన కాషాయ దళాన్ని ఉద్దేశించి మాట్లాడిన ఈటల, బీఆర్ఎస్ ప్రభుత్వంపై నిప్పులు చెరిగారు. కేసీఆర్ సర్కారు చేతిలో ప్రతి ఒక్క వర్గం మోసపోయిందని ధ్వజమెత్తారు. తెలంగాణ రాష్ట్రం కోసం కొట్లాడిన వాళ్లకు క్షాకుండా తెలంగాణావాదులపై దాడులు చేసిన వాళ్లకు మంత్రి పదవులు ఇచ్చారని దుయ్యబట్టారు. కేసీఆర్ ఫ్యామిలీకి నాలుగైదు ఉద్యోగాలు ఇచ్చుకొని నిరుద్యోగ యువతకు మాత్రం మొండి చేయి చూపించారని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ మోసపూరిత హామీలకు బలి కావొద్దన్న ఈటల, కర్ణాటకలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీతో అక్కడి ప్రజలు నరకం చూస్తున్నారని వివరించారు. ఈనెల 30 న జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ గెలిపించాలన్న ఈటల, తాము అధికారంలోకి వస్తే బీసీ నాయకుడు ముఖ్యమంత్రి అవుతారన్నారు. బీసీలకు రాజ్యాధికారం వచ్చే సువర్ణావకాశాన్ని వదిలి పెట్టుకోవద్దన్నారు. ఎస్సీ వర్గీకరణపై కూడా కేంద్రంలోని మోదీ సర్కారు సానుకూలంగా చర్యలు చేపట్టిందన్న ఈటల, దళితుల దశాబ్దాల కల అతి త్వరలోనే నెరవేరబోతోందన్నారు. అనంతరం మాట్లాడిన తోకల శ్రీనివాస్ రెడ్డి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ పై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. కేసీఆర్ కుటుంబానికి కట్టుబానిసగా మారి గులాంగిరీ చేస్తుండడం వల్లే రాజేంద్రనగర్ నియోజకవర్గం అభివృద్ధికి ఆమడదూరంలో నిలిచిపోయిందని ఘాటుగా విమర్శించారు. కోకాపేట భూములను కేసీఆర్ సర్కారు వేల కోట్లకు అమ్ముకుంటే అందులో 10 శాతం నిధులను కూడా మంచిరేవుల, నార్సింగి, కోకాపేట ప్రజలకు అందివ్వలేని చవట సన్నాసి ప్రకాష్ గౌడ్ అని దుయ్యబట్టారు. ప్రభుత్వాన్ని గట్టిగా ఒక్క మాట కూడా అనలేని ప్రకా ష్ గౌడ్ ప్రజలందరూ బై బై చెప్పాల్సిన సమయం వచ్చిందన్నారు. అంతకుముందు, వట్టినాగులపల్లి, ఖానాపూర్, నార్సింగి, మంచిరేవుల, కోకా పేట ఏరియాల్లో భారీ రోడ్ షో నిర్వహించారు. బీజేపీ, జనసేన, ఎమ్మార్పీఎస్ కార్యకర్తలు ఉమ్మడిగా ర్యాలీలో పాల్గొని తోకల శ్రీనివాస్ రెడ్డికి మద్ధతుగా నినాదాలతో హోరెత్తించారు. ప్రతి గ్రామంలోనూ మహిళలు తోకల శ్రీనివాస్ రెడ్డికి మంగళహారతులతో నీరాజనం పట్టి ఘన స్వాగతం పలికారు.

## సిద్ధప్ప వరకవి ...శిరసానమామి..

**ఘనంగా సిద్ధప్ప వరకవి గురుపూజోత్సవం..**





**కోహెడ/సిద్దిపేట, నవంబర్ 27(అక్షరం న్యూస్)**

కోహెడ మండలం గుండారెడ్డిపల్లిలో తెలంగాణ వేమనగా ప్రసిద్ధిగాంచిన సిద్ధప్ప వరకవి ఆశ్రమంలో ఆయన కుమారులు అనంతవరం వీరేశలింగం,మాణిక్యలింగం గురుపూజోత్సవం ఘనంగా నిర్వహించారు. సోమవారం కార్తీక పౌర్ణమి సందర్భంగా సిద్ధప్ప చిత్రపటంతో భక్తులు, అభిమానులు, ఆయన శిష్యులు ఊరేగింపుగా వెళ్లారు. ఓం నమశ్శివాయ నామస్మరణతో గ్రామంలోని వీధులన్నీ మారుమ్రోగాయి. అనంతరం ఆశ్రమంలో గల సరస్వతీ అమ్మవారి వద్ద వేదమంత్రాలతో గాయత్రీ యజ్ఞం నిర్వహించారు. సిద్ధప్ప సమాధి వద్ద ప్రత్యేకంగా పూజలు నిర్వహించారు. విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఆయన శిష్యులు, కుటుంబ సభ్యులు సిద్ధప్పను స్మరించుకున్నారు. సిద్ధప్ప రాసిన గ్రంథంలోని పద్యాలు పాడుతూ భక్తులు భజనలు చేశారు. ఉమ్మడి మెదక్ జిల్లా, ఉమ్మడి నిజామాబాద్ జిల్లాతో పాటు తెలంగాణలోని పలు జిల్లాల నుంచి భక్తులు గురుపూజోత్సవ కార్యక్రమానికి హాజరయ్యారు. పూజల అనంతరం ఆశ్రమంలో గ్రామస్తులతోపాటు వివిధ ప్రాంతాల నుంచి విచ్చేసిన ఆయన శిష్యులందరికీ అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. భారాసా నాయకులు కొక్కుల సురేష్, పాము శ్రీకాంత్, పోలవేని కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.

**ఆశ్రమ అభివృద్ధి పట్ల ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు:**

సిద్ధప్ప వరకవి ఆశ్రమ అభివృద్ధికి సహకరించిన హుస్నాబాద్ ఎమ్మెల్యే సతీష్ కుమార్ కు ఆయన శిష్యులు కృతజ్ఞతలు తెలిపారు. ఇదేవిధంగా రానున్న రోజుల్లో మరిన్ని నిధులు కేటాయించి ఆశ్రమం అభివృద్ధికి మరింత సహకరించాలని కోరారు.

## ప్రజలు బీఆర్ ఎస్‌ను స్వచ్ఛందంగా కోరుకుంటున్నారు



రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / నవంబర్ 27/ అక్షరం న్యూస్ : ప్రజలు బీఆర్ ఎస్ పార్టీకే జై కొడుతున్నారని బీఆర్ ఎస్ పార్టీ మాజీ వార్డ్ మెంబర్ విష్ణువర్ధన్ అన్నారు. సోమవారం వట్టినాగులపల్లిలో బీఆర్ ఎస్ పార్టీ నాయకులతో కలిసి ప్రచారం చేశారు. ఈ సందర్భంగా విష్ణువర్ధన్ మాట్లాడుతూ ప్రజలు బీఆర్ ఎస్‌ను కోరుకుంటున్నారని తెలిపారు. ఈఎన్నికల ప్రచారంలో ఎక్కడకు వెళ్లినా ప్రజలు బీఆర్ ఎస్‌కు స్వచ్ఛందంగా మద్దతు తెలుపుతున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ అధ్యక్షుడు పర్వేద రాజు, ఉపాధ్యక్షుడు బక్కని సాయికుమార్, ఈ రాజు, రఘు, బెంజిమెన్, దార రాజు తదితరులు పాల్గొన్నారు.

## సమస్య మీది... పరిష్కారం మీ శీనన్నది..


**రామన్న పేట గ్రామ ప్రజలకు పొంగులేటి ప్రసాద రెడ్డి హామీ.**



**ఖమ్మం జిల్లా /ఖమ్మం రూరల్ / నవంబర్ 27/ అక్షరం న్యూస్ :/**

సమస్య ఏదైనా దానిని పరిష్కరించే బాధ్యత కాంగ్రెస్ పార్టీ పక్షాన మీ పొంగులేటి శీనన్న తీసుకుంటాడని కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి సోదరుడు పొంగులేటి ప్రసాద రెడ్డి రామన్న పేట గ్రామ ప్రజలకు హామీ ఇచ్చారు. రామన్న పేటలో జరిగిన ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ ఇక్కడి ప్రజల ముఖ్యమైన సమస్యలన్నీ గుర్తించామని వాటిలో ప్రధానంగా సొంత ఇల్లు లేక పోవడం వృద్ధులు వికలాంగులకు పెన్షన్ లేకపోవడం డ్రైనేజీ సమస్య ఇలా అనేక రకాలు ఉన్నాయన్నారు. వీటన్నిటికీ పరిష్కారం లభించాలంటే హస్తం గుర్తుకు ఓటు వేసి పొంగులేటి శీనన్న ను గెలిపించాలని కోరారు. డిసెంబర్ 9వ తేదీన ఏర్పడబోయే కాంగ్రెస్ ప్రభుత్వం ఇక్కడి ప్రజలు ఎదుర్కొంటున్న అన్ని సమస్యలకు అధికారంలోకి వచ్చిన అనతి కాలంలోనే పరిష్కారం చూపిస్తుందని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల్లో బీజేపీ గెలుపు ఖాయం : తోకల శ్రీనివాస్‌రెడ్డి



రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / నవంబర్ 27/ అక్షరం న్యూస్ : మణికొండలో కదం తొక్కిన కమలదళం.. ఫిల్మ్ నగర్ లో బీజేపీ భారీ రోడ్ షో.. చిత్రపురి కాలనీలో దాదాపు గంటన్నర పాటు సాగిన ర్యాలీ.. సోమవారం ఎన్నికల ప్రచారంలో భాగంగా తోకల శ్రీనివాస్‌రెడ్డిని భారీ గజమాలతో అభిమానులు సత్కరించారు. బై బై ప్రకాష్ గౌడ్ నినాదాలతో రోడ్ షో మార్మోగింది. ఈ సందర్భంగా తోకల శ్రీనివాస్‌రెడ్డి బీఆర్ఎస్ పార్టీ, ప్రకాష్ గౌడ్ పై నిప్పులు చెరిగారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. నియోజకవర్గ అభివృద్ధికి పట్టుమని రూ.10 కోట్లు తీసుకురాలేని ప్రకాష్ గౌడ్ కు ప్రజలను ఓట్లడగానికి సిగ్గనిపించడం లేదా అని ప్రశ్నించారు. ప్రభుత్వ భూములు అన్యాక్రాంతం కావడం వెనక ఎమ్మెల్యే అనుచరుల హస్తముందని ఆరోపణలున్నాయని, అయినా ఎమ్మెల్యే ఎందుకు నోరు మెదపడం లేదన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ కౌన్సిలర్లు, స్థానిక బీజేపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు. అనంతరం ల్యాంకో హిల్స్ పరిసరాల్లో భారీగా చేరారు.




# ప్రజాసేవే నాకు అలవాటు ,మీ ప్రేమ నా బాధ్యతను మరింత పెంచింది

-నా గమ్యం గూడెం నా గమనం గూడెం ప్రజలు గూడెం ప్రజల సంక్షేమం,అభివృద్ధి నా ఏకైక లక్ష్యం
-వలస వాదులను మోసపూరితపు మాటలతో వస్తున్న వారిని తరిమికొట్టేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారు
- పేద ప్రజలకు బిఆర్ఎస్ పార్టీ ఇస్తున్న గౌరవం ఎన్నికల ప్రచారంలో వనమా వెంకటేశ్వరరావు

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ కొత్తగూడెం/ నవంబర్.27/ అక్షరం న్యూస్**

ప్రజలకు సేవ చేయడమే తనకు అలవాటని పదవి ఉన్నా లేకున్నా ప్రజల మధ్యనే ఉండి వారి బాగోగులు చూడడం నా బాధ్యత అని కొత్తగూడెం బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి వనమా వెంకటేశ్వరరావు అన్నారు.ఎన్నికల ప్రచారంలో భాగంగా సోమవారం కొత్తగూడెం పరిధిలోని నంద తండా, కొత్తగూడెం మార్కెట్,ఎదురుగడ్డ, శ్రీనగర్,అశోక్ నగర్, గడియ కట్ట ఏరియా, బొడ్డు రాయి సెంటర్, ముదిరాజు బజార్ సెంటర్,చాకలి బజార్ సెంటర్,గౌండ్ల బజార్ సెంటర్, హరిజన కాలనీ తదితర ప్రాంతాల్లో విస్తృతంగా పర్యటించి ప్రజలను కలుసుకొని ఓటును అభ్యర్థించారు. ప్రచారంలో భాగంగా వివిధ ప్రాంతాల్లో జరిగిన సభల్లో ఆయన మాట్లాడారు. నా గమ్యం గూడెం అని నా గమనం కూడా గూడెం ప్రజలేనని అభివృద్ధి నా ఏకైక లక్ష్యమన్నారు. నియోజకవర్గ అభివృద్ధికి, ప్రజల సంక్షేమానికి తాను చేసిన కృషిని చూసి నాలుగు సార్లు ఎమ్మెల్యేగా గెలిపించారని మంత్రిగా కూడా పని చేశానని అన్నారు. ఈసారి కూడా ప్రజలు తన వైపే ఉన్నారని వలస వాదులను మోసపూరితపు మాటలతో వస్తున్న వారిని తరిమికొట్టేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు. నియోజకవర్గ ప్రజల తనకు దేవుళ్ళని సంక్షేమం ఆర్థిక స్వాలంబన కోసం అనునిత్యం కృషి చేస్తూనే ఉంటానన్నారు. నియోజకవర్గాన్ని సుందరంగా తీర్చిదిద్దడమే తన ఏకైక ధ్యేయమన్నారు. కొత్తగూడెం తో పాటు పాల్వంచ పట్టణాలు మండలాల అభివృద్ధికి ఎంతగానో కృషి చేశానని అభివృద్ధి, ప్రభుత్వ సంక్షేమ పథకాలు తనను గెలిపిస్తుందన్నారు. సంక్షేమం అనేది పేద ప్రజలకు బిఆర్ఎస్ పార్టీ ఇస్తున్న గౌరవం అని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు చేస్తే ఇప్పుడు వస్తున్న సంక్షేమ పథకాలు అన్ని నిలిచిపోతాయని ప్రతి ఒక్కరు ఆ విషయాన్ని గమనించాలన్నారు. ఆచరణకు సాధ్యం కానీ గ్యారెంటీ ల పేరుతో రాష్ట్రాన్ని సర్వనాశనం చేసేందుకు ఇప్పుడు వాగ్దానాలతో ఓటు కోసం వస్తున్న వారి మాటలు నమ్మొద్దని ఈ సందర్భంగా వనమా పిలుపునిచ్చారు. రాష్ట్ర అభివృద్ధి సంక్షేమ పథకాల అమలు ఒక్క బి.ఆర్.ఎస్ తోనే సాధ్యమన్నారు. ఎన్నికల్లో కారు గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని పిలుపునిచ్చారు. వివిధ





ప్రాంతాల్లో జరిగిన ఎన్నికల ప్రచారానికి వచ్చిన వనమాకు ప్రజలు ఘన స్వాగతం పలకగా ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ ప్రజా ప్రతినిధులు నాయకులు కార్యకర్తలు ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# మహిళలకు ఆర్టీసీ బస్సులో ఉచిత ప్రయాణం

- ఎన్నికల ప్రచారంలో కవ్వంపల్లి సత్యనారాయణ




**కరీంనగర్, తిమ్మాపూర్ నవంబర్ 27 (అక్షరం న్యూస్)**

శాసనసభ ఎన్నికల ప్రచారంలో భాగంగా మానకొండూరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కవ్వంపల్లి సత్యనారాయణ అల్గునూర్ డివిజన్ లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా గ్రామంలోని ప్రజలు మంగళ హారతులతో, డప్పు వాయిద్యాలతో, పూలమాలతో ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా డా.కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ....తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడుతుందని..మానకొండూరులో కాంగ్రెస్ జెండా ఎగరవేయడం ఖాయమన్నారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారెంటీలలో మహాలక్ష్మి పథకం కింద ప్రతి మహిళకు నెలకు 2500 రూపాయలు, 500 కి గ్యాస్ సిలిండర్, ప్రతి మహిళ కు ఆర్టీసీ బస్సులో ఉచిత ప్రయాణం కల్పిస్తామని అన్నారు.ప్రభుత్వం అధికారంలోకి రాగానే 60 రోజుల్లోనే అమలు చేస్తుందని అన్నారు. ఈ ప్రచార కార్యక్రమంలో కవ్వంపల్లి తో పాటు వారి సతీమణి డా.అనురాధ, కూతురు డా.శ్రేయ కాంగ్రెస్ పార్టీ జిల్లా మండల, డివిజన్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఆదరించి ఓటేస్తే అండగా ఉంటా

**ఎన్నికల ప్రచారంలో విజయ రమణారావు**



**ఓదెల/ పెద్దపల్లి నవంబర్ 27(అక్షరం న్యూస్)**

ఎన్నికల ప్రచారంలో భాగంగా సోమవారం ఓదెల గ్రామంలో ప్రచారం నిర్వహించిన కాంగ్రెస్ అభ్యర్థి చింతకుంట విజయ రమణారావు ఈ సందర్భంగా గ్రామానికి వచ్చిన విజయరామనకు భారీ ఎత్తున మహిళలు కార్యకర్తలు స్వాగతం పలికి శాలలతో సన్మానం చేశారు అనంతరం భారీ ఎత్తున ఊరేగింపు నిర్వహించారు ఈ సందర్భంగా విచారణలో మాట్లాడుతూ మరో మూడు రోజుల్లో వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమే మీ ఆశీర్వాదం తోటి కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడబోతుందని తప్పకుండా ఎమ్మెల్యేగా గెలిచిన తర్వాత మీ అందరికీ అండగా ఉంటానని మీ సమస్యలు మా సమస్యలుగా స్వీకరించి ప్రతి ఒకరికి అండగా ఉంటారని అన్నారు అదేవిధంగా కాంగ్రెస్ పార్టీ పెట్టిన ఆరు గ్యారెంటీ పథకాలను తూచా తప్పకుండా అమలు చేస్తామని రాబోయే కాంగ్రెస్ ప్రభుత్వంలో రైతులకు వరి ధాన్యం ఎలాంటి కటింగ్ లేకుండా ధాన్యం కొనుగోలు చేసే విధంగా చూసుకుంటానని ఈ 10 సంవత్సరాల కాలంలో ఓదెల గ్రామానికి ఏం అభివృద్ధి చేసిందో చెప్పాలని అదేవిధంగా రైతుల దగ్గర నుండి వరి ధాన్యం కొనుగోలు పేరుతో బస్తాకు 10 కిలోల చొప్పున కటింగ్ చేసి రైతుల జీవితాలతో ఆటాడుకొని అనేక ఆస్తులు సంపాదించుకున్నాడని రైతుల ఉసురు ఊరికనే పోదని తప్పకుండా వారికి ఆ ఉసురు తాకుతుందని అన్నారు మీరంతా ఒకటే ఆశీర్వదించి ఓటేస్తే ఎమ్మెల్యేగా గెలిచి మీకు అండగా ఉంటారని మాటిస్తున్నానని అన్నారు ఎలాగో నా గెలుపు ఖాయం అయింది కాబట్టి ఫేక్ డాక్యుమెంట్లు సృష్టించి దొంగ దారిన మళ్లీ గెలవాలని చూస్తున్నాడని అన్నారు తప్పకుండా మీ ఆశీర్వాదం తోటి మీ అమూల్యమైన ఓటు చేతి గుర్తుపై వేసి అత్యధిక మెజార్టీ గెలిపించాలని అన్నారు ఈ సందర్భంగా విజయ రమణ సమక్షంలో 200 మంది పార్టీలో చేరారు వారికి ఆహ్వానించిన విజయ రమణ ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు మూల ప్రేమ్ సాగర్ రెడ్డి ఎంపీటీసీ బోడకుంటి లక్ష్మి చిన్నస్వామి మాజీ ఎంపీటీసీ బోడకుంట శంకర్ ఉద్యమకారుల ఫోరం అధ్యక్షులు గుండేటి ఐలయ్య నాయకులు చీకట్ల మొండయ్య తో పాటు కాంగ్రెస్ కార్యకర్తలు ప్రజలు మహిళలు భారీ ఎత్తున పాల్గొన్నారు

# సకలజనుల విజయసంకల్ప సభకు తరలిన భాజపా నాయకులు




**సిద్దిపేట/నవంబర్ 27(అక్షరం న్యూస్)**

బండి సంజయన్ పిలుపుమేరకు బొమ్మ శ్రీరాంచక్రవర్తి తరుపున కోహెడ మండల కేంద్రం నుండి 1 బస్ 3 వాహనాల్లో బిజెపి మండల అధ్యక్షుడు కోహెడ ఎంపీటీసీ ఖమ్మం వేంకటేశం-స్వరూప నేతృత్వంలో కరీంనగర్లో నిర్వహించిన బిజెపి సకల జనుల విజయసంకల్ప సభకు కోహెడ మండలం నుండి భారతీయ జనతా పార్టీ నాయకులు తరలి వెళ్లారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ మ్యాకాల చంద్రశేఖర్ రెడ్డి, గుగ్గిళ్ల శ్రీనివాస్, చేను తిరుపతి, పిల్లి నర్సయ్య, బొమ్మగాని శివకుమార్, చేపురి తిరుపతి,ఖమ్మం సతీష్, రామంచ రాంచంద్రరెడ్డి, చిట్యాల లింగయ్య, వేముల రమేష్,సానది చంద్రం, ఎడ్ల రాజు, మౌటం లక్ష్మణ్, పొన్నాల సురేష్, నెల్లి ధర్మేందర్, ఖమ్మం శ్రీనివాస్, చేను దుర్గేశం, తలారి సుధాకర్,జాలిగం సతీష్, ఎదులపురం రాజు చారి, రేవోజు రమేష్, పిడిశెట్టి తిరుపతి, ముంజ సాగర్, బోయిని యాదయ్య, పిల్లి ప్రకాష్, బుర్ర రమేష్, పిడిశెట్టి సంపతి, బత్తుల శ్రీనివాస్, రేవోజు రమణాచారి, శ్రీమంతుల శ్రీనివాస్, మూల రాజిరెడ్డి, ఇట్టిరెడ్డి అమర్ రెడ్డి, నాగవెల్లి వెంకటేష్, శ్రీరాముల రాములు, పందిపల్లి రవీందర్, శ్రావనపల్లి అరుణ్, కందుకూరి రాములు, పొన్నాల సాగర్, పొన్నాల సతీష్, అన్నాడి మధుసూదన్ రెడ్డి, విశ్వనాథం రాజయ్య, అన్నాడి సంతోష్ రెడ్డి, పరకాల శ్రీనివాస్, జాలిగం రాకేష్, జాలిగం సతీష్, జాలిగం ప్రశాంత్, చామంతుల మహేష్, కొమిరె పవన్, ఖమ్మం అబిలాష్, చామంతుల బబ్బులు, దొంతుల సాయి, రేవోజు సాయి, ఎడ్ల వేంకటేష్, మంతెన శివక్రిష్ణ, నిమ్మనగట్టు సాయి, ఉల్లేంగుల సాయికిశోర్, దానబోయిన రమేష్,తదితరులున్నారుబిలి

# భద్రాచలం పట్టణంలో సిపిఐఎం ప్రచార హెూరు

**గెలుపే లక్ష్యంగా వీధి వీధిలో ప్రచారం నిర్వహిస్తున్న శ్రేణులు**



**భద్రాద్రి కొత్తగూడెం/ భద్రాచలం/ నవంబర్ 27/ అక్షరం న్యూస్ :**

ఎన్నికల ప్రచారానికి గడువు చివరి దశకు చేరుకోవడంతో సిపిఐఎం పార్టీ శ్రేణులు పట్టణ వ్యాప్తంగా 20 వార్డుల పరిధిలో విస్తృతంగా ఎన్నికల ప్రచారాన్ని నిర్వహిస్తూ జోరుని పెంచారు. 20 వార్డు కమిటీల ఆధ్వర్యంలో పార్టీ సభ్యులు పెద్ద సంఖ్యలో ఇంటింటికి వెళ్తూ ఓట్లన్నీ అభ్యర్థిస్తున్నారు. ప్రచార కార్యక్రమంలో పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం. బి నర్సారెడ్డి జిల్లా కమిటీ సభ్యులు మర్లపాటి రేణుకా సున్నం గంగా పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు భీమవరపు వెంకటరెడ్డి బండారు శరత్ బాబు ఎర్రం శెట్టి వెంకట రామారావు లీలావతిల ఆధ్వర్యంలో పార్టీ పట్టణ కమిటీ సభ్యులు జోన్ కన్వీనర్లు శాఖ కార్యదర్శులు శాఖ సభ్యుల సమూహంతో ఐక్యంగా పట్టణంలోని ప్రతి వీధిలో ప్రతి ఇంటికి వెళ్లి గతంలో సిపిఐఎం ప్రజాప్రతినిధులు చేసిన అభివృద్ధిని గుర్తు చేస్తున్నారు. కరోనా కష్టకాలంలో ఐసోలేషన్ సెంటర్లు నిర్వహించడం పనులు కోల్పోయిన పేదలకు నిత్యవసర వస్తువులను అందించడం వంటి సేవా కార్యక్రమాలను ప్రజలకు గుర్తు చేస్తూ ఈ ఎన్నికలలో పోరాడే సిపిఎం పార్టీకి ఓటు వేసి కారం పుల్లైన అసెంబ్లీకి పంపించాలని కోరుతున్నారు. సిపిఐఎం కార్యకర్తలు నిస్వార్థంగా నిర్వహిస్తున్న ప్రచార క్యాంపియన్ కి ప్రజల నుండి కూడా అదే స్థాయిలో మద్దతు లభిస్తుంది. డబ్బుల కోసం జెండాలు మోసే బూర్జువ కార్యకర్తలను తిరస్కరిస్తూ నిస్వార్ధంగా అంకితభావంతో ఎర్రజెండాను మోసే కార్యకర్తలను ఆరాధిస్తున్నారు. గత ఎన్నికలతో పోల్చుకుంటే ఈసారి ఎన్నికలలో భద్రాచలం పట్టణంలో సిపిఐఎం కి భారీ స్థాయిలో ఓట్లు పెరిగా అవకాశం ఉందని ఇప్పటికే రాజకీయ విశ్లేషకులు అంచనా వేస్తున్నారు.

# పదవి ఉన్నా లేకున్నా కష్ట సుఖాలలో ప్రజలతో నడిచే నాయకుడే వనమా

**వనమా హయాంలోనే కొత్తగూడెం అభివృద్ధి జరిగింది : కుసన సంధ్య, వాసు**



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా /కొత్తగూడెం/ నవంబర్.27/ అక్షరం న్యూస్:**

పదవి ఉన్నా లేకున్నా కష్ట సుఖాలలో ప్రజలతో నడిచే నాయకుడే వనమా వెంకటేశ్వరరావు మాత్రమే నని 30వ వార్డు బీఆర్ఎస్ నేత పోస్టాఫీస్ వాసు, కుసన సంధ్య అన్నారు.ఎన్నికల ప్రచారంలో భాగంగా కొత్తగూడెం నియోజకవర్గ బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి వనమా గెలుపుకై 30 వ వార్డులో విస్తృతంగా పర్యటించి ప్రచారంలో వేగం పెంచారు. ప్రచారంలో ఎమ్మెల్యే అభివృద్ధి కార్యక్రమాలు వివరిస్తూ ఓటు అభ్యర్థించారు. మళ్ళీ బీఆర్ ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కేసీఆర్ బీమా- ప్రతి ఇంటికి దీమా పేరుతో కొత్త పథకాన్ని ప్రభుత్వం తీసుకొస్తుందని , తెలంగాణ అన్నపూర్ణ పథకం కింద రాష్ట్రంలో ప్రతి ఇంటికి సన్న బియ్యం,అర్హులైన పేద మహిళలకు గౌరవ భృతి%ూ% సౌభాగ్య లక్ష్మి పథకం కింద మహిళలకు 3000 ,గ్యాస్ సిలిండర్ 400,ఆరోగ్య శ్రీ 15 లక్షలకు పెంపు తదితర అనేక పథకాలు అమలు చేస్తోందని ,గడప గడపకు పథకాలు అందాలంటే ఎమ్మెల్యే గా వనమా గెలవాలని అందరూ కలిసికట్టుగా కారు గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజార్టీతో వనమా ను గెలిపించి అభివృద్ధి ఫలాలు అన్ని వర్గాలకు అందేలా చూడాలని ఓటర్లను పిలుపునిచ్చారు.

# మండల విశ్వకర్మల మద్దతు బీ.ఆర్.యస్ కే.



**కోహెడ /సిద్దిపేట,/నవంబర్ 27 (అక్షరం న్యూస్)**

సాధించుకున్న తెలంగాణాను దొంగలపాలు కాకుండా చూసుకోవాలని, అందరం ఐక్యతగా ఉండి బీ.ఆర్.యస్ పార్టీకి మద్దతుగా నిలిచి ఒడితెల సతీష్ కుమార్ ని గెలిపించుకోవాలని విశ్వకర్మ మండల సమావేశానికి ముఖ్య అతిధిగా విచ్చేసిన కోహెడ మార్కెట్ కమిటి చైర్మెన్ తిప్పారపు జ్యోతి శ్రీకాంత్ పిలుపునిచ్చారు.తెలంగాణా రాష్ట్ర ఏర్పాటులో విశ్వకర్మ కులస్తుల పాత్ర చాలా గొప్పదని ప్రొఫెసర్ జయశంకర్, కాసోజు శ్రీకాంతా చారి ల త్యాగాన్ని తెలంగాణా జాతి మరిచిపోదని వారి కులస్తుల యొక్క అభ్యున్నతికి తెలంగాణా రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని,రాబోయే కాలంలో విశ్వకర్మ జాతికి తగిన గుర్తింపు ఇచ్చే విధంగా కోరుతామని అందుకు సతీష్ కుమార్ గారిని గెలిపించాలని కోరారు.ఈ సందర్భంగా విశ్వకర్మ నాయకులు మరియు సభ్యులు బీ.ఆర్.యస్ కే ఓటు వేస్తామని మాట ఇచ్చారు.ఈ కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ పేర్యాల దేవేందర్ రావు హుస్నాబాద్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ శ్రీమతి రజిత కృష్ణమాచారి రామకృష్ణ కోహెడ మాజీ ఎంపీటీసీ తిప్పారపు నాగరాజు బి ఆర్ ఎస్ మండల అధ్యక్షులు ఆవుల మహేందర్ మాజీ జెడ్పిటిసి పొన్నాల లక్ష్మణ్ తెలంగాణ ఉద్యమకారులు డాక్టర్ జగదీశ్వర చారి కోటేశ్వర చారి శ్రీరామోజు భూమయ్య రేవోజు శంకర్ లింగాచారి తిప్పారపు స్వామి లక్ష్మీనారాయణ మల్లేశం రాజయ్య రవి కనకయ్య నరేష్ కిరణ్ శరత్ భరత్ అన్ని గ్రామాల విశ్వబ్రాహ్మణుల గ్రామ శాఖ అధ్యక్షులు విశ్వబ్రాహ్మణ నాయకులు మరియు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ అభ్యర్థి మదన్ మోహన్ వినూత్న ప్రచారం

**బాండ్ పేపర్ అఫిడవిట్ లతో ప్రజల ముందుకు**

**కామారెడ్డి జిల్లా/ఎల్లారెడ్డి/నవంబర్ 27/అక్షరం న్యూస్:**




ఎల్లారెడ్డి నియోజకవర్గ కాం గ్రెస్ పార్టీ అభ్యర్థి మదన్ మోహన్ నియోజ కవర్గ ప్రజలను ఆకర్షించడానికి వినూత్న ప ద్ధతులతో ముందుకు సాగుతున్నారు సో మవారం పట్టణ కేంద్రంలోని సాయిబాబా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం విలేకరుల ముందు అఫీడవిట్ ను విడుదల చేశారు ఇప్పటికే సొంత మేని ఫెస్టో, కేవలంరూపాయి జీతంతో నియోజక వర్గ ప్రజలకు సేవలు అందిస్తానని ప్రభుత్వ ప్రైవేటు పనులలో ఎటువంటి కమిషన్ తీ సుకోనంటూ బాండ్ పేపర్ విడుదల చేసిన ఆయన తాజాగా మరో అఫిడవిట్ ను వి డుదల చేశారు తాను కాంగ్రెస్ పార్టీ అభ్య ర్థిగా విజయం సాధించిన అనంతరం ఆరు గ్యారెంటీలను కచ్చితంగా అమలు చేస్తాన ని తాజాగా విడుదల చేసిన అఫీడవిట్ లో పేర్కొన్నారు.ఎల్లారెడ్డి నియోజకవర్గ అభి వృద్ధికి పూర్తిగా అంకితమవుతానని, ప్రజ లకు ఎల్లవేళలా అందుబాటులో ఉండి స మస్యలను పరిష్కరిస్తానని ఆయన అం దులో తెలిపారు. రాష్ట్ర ప్రయోజనాలే పర మావధిగా పనిచేస్తూ తెలంగాణ ఆత్మగౌ రవాన్ని కాపాడుతానన్నారు.ఎలాంటి అవి నీతికి పాల్పడకుండా నిజాయితీగా పారద ర్శకంగాపనిచేస్తాననిఎల్లారెడ్డి నియోజకవ ర్గంతో పాటు రాష్ట్ర ప్రగతి కోసంకృషి చేస్తా నన్నారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తది తరులు ఉన్నారు

# సిరిసిల్లలో కేకే మహేందర్ రెడ్డి గెలుపు “పక్కా”

**రాజన్న సిరిసిల్ల/ సిరిసిల్ల అర్బన్/ నవంబర్ 27 (అక్షరం న్యూస్)**

సిరిసిల్ల అసెంబ్లీ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కేకే మహేందర్ రెడ్డి ఎమ్మెల్యే గా గెలవడం పక్క అని సిరిసిల్ల విలీన గ్రామ ప్రజలు అభిప్రాయం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ప్రజలు మాట్లాడుతూ బిఆర్ఎస్ ప్రభుత్వం సిరిసిల్ల పట్టణం మున్సిపాలిటీలో ఏడు గ్రామాలను బలవంతంగా విలీనం చేశారని ఆరోపించారు. విలీనం వలన రైతులకు, కార్మికులకు ఉపాధి హామీ పథకం లేకుండా పోయిందని మండిపడ్డారు. ఇంటి పన్ను గ్రామాలుగా ఉన్నప్పుడు 500 రూపాయలు కట్టే వాళ్ళమని ఇప్పుడు 2000 నుండి 3000 వరకు వసూలు చేస్తున్నారని, ఇంటి నిర్మాణ పర్మిషన్ కొరకు గతంలో పదివేల నుండి 12,000 వరకు ఖర్చు అయితే ఇప్పుడు 1,50,000 నుండి రెండు లక్షల వరకు ఖర్చు అవుతుందని మండిపడ్డారు. రాబోయే అసెంబ్లీ ఎన్నికలలో సిరిసిల్ల నియోజకవర్గం ప్రజలు మార్పు కోరుకుంటున్నారని కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కేకే మహేందర్ రెడ్డి అత్యధిక మెజార్టీతో గెలుపొందుతున్నారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే విలీన గ్రామాలను గ్రామపంచాయతీలుగా మారుస్తానని హామీ ఇచ్చారని అన్నారు. సిరిసిల్ల, తంగళ్ళపల్లి, ఎల్లారెడ్డిపేట్, ముస్తాబాద్, వీర్నపెల్లి, గంభీరావుపేట్ మండలాలలో కాంగ్రెస్ పార్టీ గాలి వీస్తుందని కేటీఆర్ ఓడిపోవడం పక్క అని అన్నారు.



# పోస్టల్ బ్యాలెట్ ప్రక్రియను పరిశీలించిన అదనపు కలెక్టర్ కుమార్ దీపక్.

**నాగర్ కర్నూల్ నవంబర్ 27(అక్షరం న్యూస్)**

నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టరేట్లో జరుగుతున్న పోస్టల్ బ్యాలెట్ ప్రక్రియను సోమవారం అదనపు కలెక్టర్, కొల్లాపూర్ రిటర్నింగ్ అధికారి కుమార్ దీపక్ పరిశీలించారు.నాగర్ కర్నూల్ కొల్లాపూర్ నియోజకవర్గాల పోస్టల్ బ్యాలెట్ పోలింగ్ సరళిని ఆయన పరిశీలించి, వివరాలు అడిగి తెలుసుకున్నారు.నియోజకవర్గాల వారీగా నమోదు చేసుకున్న వారికి ఫోన్ ద్వారా సమాచారం అందించి పోస్టల్ బ్యాలెట్ వినియోగించుకునేలా చూడాలని ఆదేశించారు.ఈనెల 28వ తేదీ వరకు పోస్టల్ బ్యాలెట్ ప్రక్రియను పూర్తి చేయాలని సూచించారు.29వ తేదీ నుండి డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలకు ఎన్నికల సిబ్బంది హాజరవుతారు కాబట్టి 28వ తేదీ వరకే పూర్తి చేయాలని సూచించారు



# కార్మికుల "బాగును" మరిచిన బీఆర్ఎస్"

**సిఎస్ఆర్ నిధుల లెక్కలు కక్కిస్తా...**
**ఒక్క అవకాశం ఇవ్వండి లెక్కలు సరి చేస్తా...**
**బీఎస్పీ కొత్తగూడెం నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి కామేష్...**





**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా /కొత్తగూడెం/ నవంబర్ 27/అక్షరం న్యూస్**
తెలంగాణ ఉద్యమ సమయంలో అక్కరకు వచ్చిన కార్మికులు తెలంగాణ రాష్ట్రం సాకారమయ్యాక అక్కరకు రావడంలేదా అని బిఎస్పీ కొత్తగూడెం నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి యెర్రా కామేష్ ప్రశ్నించారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా సోమవారం కొత్తగూడెం ఏరియా పరిధిలోని కార్మిక ప్రాంతాలైన జీకే ఓసి,ఆర్ సి హెచ్ పి,ఏరియా వర్క్ షాపులలో కార్మికులను కలిసి ఏనుగు గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. తెలంగాణ రాష్ట్ర సాధనలో సింగరేణి కార్మికులు సైతం మొక్కవోని ఆత్మవిశ్వాసంతో పోరాటాలు చేశారని గుర్తు చేశారు.ఉద్యమ పార్టీగా చెప్పుకుంటున్న బీఆర్ఎస్ ప్రభుత్వంపై కార్మికులే యుద్ధం చేసే పరిస్థితి వచ్చిందని అన్నారు. సింగరేణి కార్మికులు రక్తాన్ని చెమట చేసుకొని సంపాదనతో వచ్చిన లాభాల్లో (కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ) సీఎస్ఆర్ నిధులను ముఖ్యమంత్రి కేసీఆర్, ఆయన కుమారుడు కేటీఆర్, కెసిఆర్ అల్లుడు హరీష్ రావులు వారి వారి సొంత నియోజకవర్గాలకు గద్దల్లా తరలించుకొనిపోయి ఖర్చు చేస్తున్నారని ఆరోపించారు. ఇక్కడ ప్రాతినిధ్యం వహించే నాయకులు చేతగానితనం వల్లే ఈ నిధులు సిద్దిపేట, సిరిసిల్ల, హైదరాబాద్, గజ్వేల్ ప్రాంతాలకు తరలివెళ్లాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. చీకటి సూర్యులుగా చెప్పుకునే సింగరేణి కార్మికుల పరిస్థితి,కార్మికుల వాడలు అస్తవ్యస్తంగా మారడానికి పదేళ్ల బీఆర్ఎస్ పాలనే కారణమని ఆగ్రహం వ్యక్తం చేశారు.కార్మిక వర్గం చైతన్యంతో ఒక్కసారి అధికార మార్పుడికి నిర్ణయం తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.బీఆర్ఎస్ పాలనకు చరమగీతం పాడే రోజు దగ్గర పడిందని అన్నారు.ప్రజల మధ్యలో ఉంటూ అన్ని వర్గాల ప్రజల సమస్యలను గొంతెత్తి చాటుతున్న బీఎస్పీకి ఒక్కసారి అవకాశం ఇవ్వాలని కోరారు.ఈ నెల 30న జరగనున్న ఎన్నికల్లో ఏనుగు గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని సింగరేణి అధికారులు,కార్మికులకు,వారి వారి కుటుంబ సభ్యులకు విజ్ఞప్తి చేశారు.
ఈకార్యక్రమంలో కార్మిక విభాగం జల్లా కన్వీనర్ సాయి, జిల్లా సహాయ కార్యదర్శి చేనిగరపు నిరంజన్ కుమార్,జిల్లా సలహాదారు గంధం మల్లికార్జున్ రావు,చుంచుపల్లి మండల అధ్యక్షుడు నాని,సందేల సందీప్ తదితరులు పాల్గొన్నారు.

# కారుగుర్తుకు ఓటు వేయకపోతే కళ్ళు పోతాయి- మంత్రి కేటీఆర్






**వెల్గటూర్/జగిత్యాల/అక్షరం న్యూస్:-**
వెల్గటూర్ ఓటర్లు కారు గుర్తుకు ఓటు వేయకపోతే కళ్ళు పోతాయని ఓ పంతులు చెప్పాడని కారు గుర్తుకు ఓటు వేయకుంటే కంటి వెలుగు శిబిరానికి పోవాల్సి వస్తాదనిమంత్రి కేటీఆర్ అన్నారు. ధర్మపురి బి ఆర్ ఏస్ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి కొప్పుల ఈశ్వర్ కు మద్దతుగా వెల్గటూర్ మండల కేంద్రంలో రోడ్ షో లో మంత్రి కేటీఆర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నేను వస్తుండగా నాకు పంతులు చెప్పాడని వెలగటూరు వాళ్ల మీదడౌట్ ఉందని మీరందరూ కారు గుర్తుకు ఓటు వేయకపోతే కళ్ళు పోతాయని ఓ పంతులు చెప్పాడని కారు గుర్తుకు వేయకపోతే కంటి శిబిరానికి పోవాల్సి వస్తుందని, ఈశ్వర్ మించిన నాయకుడు మీకు దొరకడని వారెవరో వచ్చి నేను మూడుసార్లు ఓడిపోయానని ఈసారి గెలవకుంటే చచ్చిపోతానని అంటే నమ్మి ఒకవేళ వారికి ఓటేస్తే వాడి సచ్చిపోవుడు కాదు మనం చచ్చిపోతామని,పది రోజుల్లో మళ్లీ బి ఆర్ ఎస్ ప్రభుత్వం రాష్ట్రంలో అధికారంలోకి రానుందని అధికారంలోకి రాగానే అర్హులైన వారందరికీ కొత్త రేషన్ కార్డులు పెన్షన్లు అందజేస్తామని ధర్మపురి నియోజకవర్గంలో గల దళితులందరికీ దళిత బంధు అందజేస్తామని స్థలం పెల్లి గ్రామ శివారులో వ్యవసాయ కళాశాల ఏర్పాటు చేస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో పెద్దపెల్లి ఎంపీ వెంకటేష్ నేత,జడ్పీ చైర్మన్ వసంత ఎంపిటిసి హారిక ఎంపీపీ లక్ష్మి జెడ్పిటిసి సుధారాణి ఎంపీపీ రాజేందర్ మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు రామచందర్ గౌడ్, జూపాక కుమార్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ వెంకటేష్ నాయకులు విష్ణువర్ధన్ రావు రామ్మోహన్ రావు నర్సింగరావు భరత్ సురేష్ సత్యం తిరుపతి గౌడ్,కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల పోలింగ్ పకడ్బందీగా ఏర్పాట్లు.

### జిల్లా కలెక్టర్ పి ఉదయ్ కుమార్

**నాగర్ కర్నూల్ నవంబర్ 27(అక్షరం న్యూస్)**
నాగర్ కర్నూల్ జిల్లా లోనవంబర్ 30న జరిగే అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ కు సంబంధించి పకడ్బందీగా ఏర్పాట్లు పూర్తి చేసినట్లు జిల్లా కలెక్టర్ పి.ఉదయ్ కుమార్ తెలిపారు. పోలింగ్ రోజు సన్నద్ధత, ఈవియం డిస్ట్రిబ్యూషన్, రిసీవింగ్ సెంటర్ల ఏర్పాటు పై సోమవారం ఉదయం రాష్ట్ర ప్రధాన ఎలక్టరోల్ అధికారి వికాస్ రాజ్ జిల్లా ఎన్నికల అధికారులు, రిటర్నింగ్ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. పోలింగ్ రోజున తీసుకోవాల్సిన చర్యల పై పలు సూచనలు చేశారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న జిల్లా ఎన్నికల అధికారి పి. ఉదయ్ కుమార్ వివరిస్తూ పోలింగ్ రోజున ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా సెక్టరియల్ అధికారులకు పూర్తి శిక్షణ ఇచ్చి అన్ని వసతులతో సిద్ధం చేయడం జరిగిందన్నారు. జిల్లా కేంద్రంలో ఒక కంట్రోల్ రూం ఏర్పాటు చేయడంతో పాటు రిటర్నింగ్ అధికారి ఆధ్వర్యంలో సైతం ఒక్కో కంట్రోల్ రూం ఏర్పాటు చేయటం జరుగుతుందన్నారు. ఈవియం డిస్ట్రిబ్యూషన్ , రిసెప్షన్ సెంటర్ లో నిబంధనలకు అనుగుణంగా అన్ని ఏర్పాట్లు సిద్ధం చేస్తున్నట్లు తెలియజేశారు. కొల్లాపూర్ రిటర్నింగ్ అధికారి కుమార్ దీపక్, అదనపు కలెక్టర్ కే. సీతారామ రావ్, నాగర్ కర్నూల్ రిటర్నింగ్ అధికారి వెంకటరామ రెడ్డి, అచ్చంపేట రిటర్నింగ్ అధికారి గోపి రామ్, నోడల్ అధికారులు తదితరులు వి.సి.లో పాల్గొన్నారు.

# ప్రజా ఆశీర్వాద యాత్ర భారీ సక్సెస్

- 365 రోజులు పని కల్పిస్తాను
- బిసి నినాదంతో మీ ముందుకు వస్తున్నాను
- నన్ను గెలిపించండి అన్ని విధాలుగా ఆదుకుంటాను





**రాజన్న సిరిసిల్ల బ్యూరో/నవంబర్-27 (అక్షరం న్యూస్):**
రాజన్న సిరిసిల్ల జిల్లా సిరిసిల్ల పట్టణంలో స్వతంత్ర ఎమ్మెల్యే అభ్యర్థి లగిశెట్టి శ్రీనివాస్ ప్రజా ఆశీర్వాద యాత్రలో భాగం గా భారీ ర్యాలీతో రోడ్ షో నిర్వహించడం జరిగింది. ఈ ప్రజా ఆశీర్వాద యాత్ర కొత్త బస్టాండ్ నుండి ప్రారంభమై సుందరయ్య నగర్, బి వై నగర్, వెంకంపేట, నేతన్న చౌక్(పాత బస్టాండ్) అంబేద్కర్ చౌరస్తా, గాంధీ చౌక్ వరకు నిర్వహించడం జరిగింది. ఇట్టి ఆశీర్వాద యాత్రలో భారీ మొత్తంలో ప్రజలు పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా లగిశెట్టి శ్రీనివాస్ మాట్లా డుతూ సిరిసిల్ల నియోజకవర్గ స్వతంత్ర ఎమ్మెల్యే అభ్యర్థిగా నేను పోటీ చేస్తున్నా నని అత్యధిక మెజారిటీతో గెలిపించి అసెంబ్లీకి పంపాలని కోరారు. సిరిసిల్ల ఎమ్మెల్యే అభ్యర్థిగా నన్ను గెలిపిస్తే సిరిసిల్ల నియోజకవర్గంలో ఉండే ప్రజల ను అన్నివిధాలుగా ఆదుకుంటానని హామీ ఇవ్వడం జరిగింది. బి వై నగర్ కార్మిక క్షేత్రంగా ఉందని ఎక్కువ మొత్తం లో నా సామాజిక వర్గమైనటువంటి పద్మశాలి వర్గీయులు ఉన్నారని వీళ్లకు 365 రోజులు పని కల్పిస్తానని తెలిపారు. ఇప్పుడు ఉన్నటువంటి బతుకమ్మ చీరల పథకం ఏదైతే ఉందో సంవత్సరంలో నాలుగు నెలలు మాత్రమే పని ఉంటుం దని అన్నారు. నేను చిన్నప్పటి నుండే క్లాత్ వ్యాపారం చేసుకుంటూ ఎదిగిన వ్యక్తినని అన్నారు. సామాజిక సేవా దృక్పథంతో రాజకీయంలోకి వచ్చానని అందువలన ప్రజలకు సేవ చేయాలని భావనతోటి నాకు తోచిన విధంగా సహాయ సహకారాలు అందిస్తున్నానని అన్నారు. పేదింటి ఆడబిడ్డలకు పెళ్ళికి కావలసినటువంటి పుస్తేమట్టలను అందిస్తున్నానన్నారు. చనిపోయిన వ్యక్తులు ఆర్థికంగా వెనుకబడి ఉంటే దహన సంస్కారాలకు ఆర్థికంగా సహకా రం అందించానని అన్నారు. మొండి ధైర్యంతో బి. సి వర్గం నుండి దృఢ సంకల్పంతో రాజకీయాలలోకి మీ ముందుకు వచ్చానని అన్నారు. నన్ను గెలిపిస్తే ఒక్క రూపాయికే దహన సంస్కారాలు చేస్తామని హామీ ఇచ్చారు. సిరిసిల్ల నియోజకవర్గంలో ఉండేటువంటి సామాన్య ప్రజలకు ఏదైనా ఆపద వస్తే ఎమ్మెల్యేను కలుద్దాం అంటే అందుబాటు లో ఉండకపోయేదని అన్నారు. అంతే కాకుండా ఈ దొరలకు ఇంకా ఎన్ని రోజులు భయపడాలన్నారు. నేను మీ గుండెలో ఉన్నానని నాకు అర్థం అయిపోయిందని మీరు బయటకు చెప్పలేకపోతున్నారని అన్నారు. ఓటింగ్ అనేది రహస్యంగా ఉంటుందని కావున మీ ఓటు నాకు వేయాలని అన్నారు. సిరిసిల్ల నియోజకవర్గంలో ఉండేటువంటి ప్రజలకు ఎలాంటి ఆపద వచ్చిన నేనున్నానని మీకు భరోసా ఇస్తున్నానని అన్నారు. కాబట్టి మీ ఓటు సీరియల్ నెంబర్ 12 బ్యాట్ గుర్తుపై వేసి నన్ను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు.

## అందరికీ సమాన నిబంధనలు వర్తించవా..?

- సభకు ఆటంకం కలిగించడం సబబేనా..?
- రాత్రికి రాత్రి ఫ్లెక్సీలు ఎట్లా వచ్చాయి..
- ఎమ్మెల్యే అభ్యర్థి పత్తిపాక సురేష్



**రాజన్న సిరిసిల్ల బ్యూరో/నవంబర్-27 (అక్షరం న్యూస్):**
ఎన్నికల కమిషన్ పక్షపాత ధోరణితో వ్యవహరిస్తుందని,సిరిసిల్ల నియోజకవర్గ ఏ ఐ ఎఫ్ బీ పార్టీ అభ్యర్థి పత్తిపాక సురేష్ అన్నారు. సోమవారం సిరిసిల్ల పట్టణ కేంద్రంలో పత్రిక సమావేశం నిర్వహించా రు. ఆల్ ఇండియా ఫార్వడ్ బ్లాక్ పార్టీ అభ్యర్థనైన నాకు నాలుగు ఫ్లెక్సీలకు పర్మిషన్ ఇస్తే, అధికార బీ. ఆర్.ఏస్ అభ్యర్థి కల్వకుంట్ల తారక రామారావుకు 400 ఫ్లెక్సీ లకు పర్మిషన్ ఎలా ఇచ్చిందని ప్రశ్నించారు? ఫ్లెక్సీల విషయమై మున్సిప ల్ కమిషనర్ నీ అడిగితే ఆర్. ఓ దగ్గరికి వెళ్ళమని, ఆర్. ఓ దగ్గరకు వెళ్ళితే మున్సిపల్ కమిషనర్ దగ్గరకు వెళ్ళమని నిర్లక్ష్యపు సమాధానం చెప్తున్నారని అన్నారు. సిరిసిల్లాలో దోపిడీ పాలన కొనసాగుతుందని అన్నారు. స్థానికేతారు లకు సిరిసిల్లలో స్థానం లేకుండా చేయా లని పిలుపునిచ్చారు. తమకు సంబంధిం చిన ఎన్నికల ఫ్లెక్సీలను ధ్వంసం చేశారని అడగడానికి వెళ్తే పోలీసుల ద్వారా ఉక్కు పాదం మోపారని వాపోయారు. ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ ద్వారా సిరిసిల్లలో జరిగే శాసన సభ ఎన్నికల బరిలో ఉన్నానని అన్నారు. అతిపెద్ద సామాజిక వర్గమైన పద్మశాలి సమాజానికి చెందిన వాడినని, పద్మశాలిలు తనను గుర్తించారని, మిగతా అన్ని కులాల, మతాలవారు తనను ప్రోత్సహిస్తున్నారని తెలిపారు. సిరిసిల్ల నియోజకవర్గం ఏర్పడినప్పటి నుండి నియోజకవర్గం దొరల చేతుల్లో బందీ అయిందని అన్నారు. సిరిసిల్లాలో రాష్ట్ర చేనేత సంఘం అధ్యక్షులు రాపోలు వీరమోహన్ టీమ్ తనకు అండగా నిలిచి ఎన్నికల ప్రచారం చేస్తుందని అన్నారు. సిరిసిల్లలో స్థానిక అంబేద్కర్ విగ్రహం వద్ద తన సభ ఉంటే దాన్ని ఆటంకం చేయాలనే ధోరణితో బీ.ఆర్.ఏస్ ఇదంతాచేయించిం దని అన్నారు. ఎన్నికల్లో సామాన్యుడు పోటీ చేసే విధంగా ఎన్నికల కమిషన్ నిర్ణయాలు లేవని, 300 మంది ఉంటేనే ఈ ఎలక్షన్లలో పోటీ చేసే అవకాశముం టుందన్నా రీతిలో వ్యవహరిస్తోంది అన్నారు. నాపై దాడికి కూడా పాల్పడ్డా రని అన్నారు. ఎన్నికల కమిషన్ అందరికీ సమానమేన అని ప్రశ్నించారు. ఎలక్షన్ల సమయంలో అందరూ సమానమేనని అందరికీ సమానమైనటువంటి నియమ నిబంధనలు వర్తిస్తాయని అన్నారు. అలా కాకుండా బీ.ఆర్.ఎస్ కు ఒక రూల్ మిగతా పార్టీలకు ఒక రూలా అని ప్రశ్నించారు.

# దళారులను దాటి ఓటర్లకు నోటు చేరేనా....?

**నోటు తీసుకోకుండా ఓటు వేయాలని ప్రజలను చైతన్య పరుస్తున్న సిపిఐఎం**

**భద్రాద్రి కొత్తగూడెం/ భద్రాచలం/ నవంబర్ 27 /అక్షరం న్యూస్ :**
ఎన్నికల ప్రచారం చివర అంకానికి చేరుకుంది. ఈరోజు సాయంత్రం ఐదు గంటలకి ప్రచార గొంతులు మూగపోనున్నాయి. ఇక మిగిలి ఉన్నది డబ్బుల పంపకం మాత్రమే. ఐదు సంవత్సరాలు అధికారం వస్తే వేల కోట్లు సంపాదించుకోవచ్చు అన్న ఆశతో వందల కోట్ల పెట్టుబడి పెట్టేందుకు ప్రధాన పార్టీల అభ్యర్థులు సిద్ధమయ్యారు. ఇంతవరకు బాగానే ఉన్నప్పటికీ ఐదు సంవత్సరాల పాటు రాజకీయ నిరుద్యోగులాగా బూర్జువ జండాలు మోస్తున్న ఆ పార్టీ స్థానిక కార్యకర్తలను దాటి ప్రజలకి వద్దకు డబ్బులు చేరేనా అన్నది 1,000 డాలర్ల ప్రశ్నగా మిగిలింది. ఇప్పటికే ప్రచార సందర్భంగా కార్యకర్తలకు ఇచ్చే రోజువారి కూలీల విషయంలోనే స్థానిక నాయకులకు ఎన్నికలు ఇన్చార్జిలకు మధ్య తీవ్ర స్థాయిలో వివాదాలు జరుగుతున్న నేపథ్యంలో డబ్బు పంపిణీ విషయంలో మరింత వివాదాలు చెలరేగుతాయోనన్నా ప్రశ్నలు తలెత్తుతున్నాయి. బూతు ఇన్చార్జిల ద్వారానే ఆర్థిక లావాదేవులు జరగాలని స్థానిక నాయకులు డిమాండ్ చేస్తుంటే ఇన్చార్జి యొక్క వ్యక్తిగత మనుషుల ద్వారానే ఈసారి డబ్బులు పంపిణీ జరగాలని అభ్యర్థులు భావిస్తున్నట్టుగా తెలుస్తుంది. గత అనుభవాలను దృష్టిలో పెట్టుకొని స్థానిక నాయకులు చేతికి డబ్బు వెళ్ళకుండా ఇన్చార్జిగా వచ్చిన వారి వ్యక్తిగత కార్యకర్తల ద్వారా ఈ పంపిణీ వ్యవహారాలు చూడాలని ప్రధాన పార్టీ అభ్యర్థులు సిద్ధమయ్యారని తెలుస్తుంది. ఏదేమైనప్పటికీ రెండు నెలల నుండి జరిగిన ఎన్నికల ప్రచారం ఒక ఎత్తు అయితే రెండు రోజులపాటు జరిగే డబ్బుల పంపిణీ ఒక ఎత్తుగా నిలుస్తుందని రాజకీయ విశ్లేషకులు అంచనా వేస్తున్నారు.

**ప్రజలు చైతన్యవంతంగా ఆలోచించి నోటు తీసుకోకుండా ఓటు వేయాలి**

ఓటుకి 500 రూపాయలు ఇచ్చి మన ఐదు సంవత్సరాల భవిష్యత్తుని రాజకీయ నాయకులు కొనాలని చూస్తున్నారని అటువంటి వారి ప్రభావం లో పడకుండా భద్రాచల నియోజకవర్గ ఓటర్లు చైతన్యవంతంగా ఆలోచించి నోటు తీసుకోకుండా ఓటు వేసి పోరాడే వారికి పట్టం కట్టాలని సిపిఐఎం పార్టీ శ్రేణులు విస్తృతంగా ప్రచారాన్ని నిర్వహిస్తున్నారు. గతంలో భద్రాచల నియోజవర్గంలో ఎప్పుడూ కూడా ఈ స్థాయిలో డబ్బుల ప్రభావం ఉండేది కాదని ఎంతో చైతన్యవంతమైన భద్రాద్రి ప్రజలను బిఆర్ఎస్ కాంగ్రెస్ పార్టీలు కలుషితం చేస్తున్నాయని సిపిఐఎం పార్టీ నాయకులు విమర్శిస్తున్నారు. గతంలో సిపిఐఎం ప్రజాప్రతినిధులు డబ్బులు పంచకుండా గెలిచి తమ పదవీకాలంలో డబ్బులు సంపాదించకుండా ప్రజాసేవకే అంకితం అయ్యారని గుర్తు చేశారు. ఓటుకి నోటు తీసుకుంటే ప్రశ్నించే అర్హత కోల్పోతామని భద్రాచలం ప్రజలు చైతన్యవంతం ఆలోచించి నిజాయితీ నిస్వార్థపరులకు ఓటు వేసి గెలిపించాలని సిపిఐఎం పార్టీ కార్యకర్తలు ఇంటింటికి తిరిగి అభ్యర్థిస్తున్నారు. ప్రజా సంక్షేమం కోసం పోరాడి నిస్వార్థంగా ప్రజలకు సేవ చేయాలన్న లక్ష్యంతో ఎన్నికల బరిలో దిగుతున్న సిపిఐఎం ధన బలంతో ఓట్లను కొనుగోలు చేసి గెలవాలని చూస్తున్న బూర్జువ రాజకీయ పార్టీల మధ్య నెలకొన్న పోటీలో ఈ ప్రాంత ప్రజలు ఎవరికి పట్టం కడతారో తెలియాలంటే డిసెంబర్ మూడు దాకా ఆగాల్సిందే



## తెలంగాణ ఉద్యమకారుడు పొన్నం ను గెలిపించాలి.

**హనుమకొండ/భీమదేవరపల్లి/నవంబర్ 27 (అక్షరం న్యూస్):**



హుస్నాబాద్ నియోజకవర్గం లోని భీమదేవరపల్లి మండలం కొత్తకొండ లో తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చెప్యాల ప్రకాష్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ హుస్నాబాద్ అభ్యర్థి పొన్నం ప్రభాకర్ గెలిపించాలని ప్రచారం నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు రైతుల కోసం అనేక ప్రాజెక్టులు కట్టి రైతులకు సబ్సిడీ విత్తనాలు, ఉచిత కరెంటు, ఫీజు రియంబర్స్మెంట్,ఆరోగ్యశ్రీ ఇందిరమ్మ ఇల్లు తదితర పథకాలు కాంగ్రెస్ పార్టీ ఇవ్వడం జరిగిందని పేర్కొన్నారు. తెలంగాణలో కెసిఆర్ ప్రభుత్వం వచ్చిన తర్వాత ఉద్యమ సమయంలో ఉద్యమ కేంద్రాలుగా ఉన్న యూనివర్సిటీలను విద్యార్థులను నిరుద్యోగులను పట్టించుకోకుండా,ప్రభుత్వం ఇచ్చిన ఉద్యోగ నోటిఫికేషన్లకు హైదరాబాదులో కోచింగ్ సెంటర్లలో చదువుకున్న విద్యార్థులకు ప్రశ్న పత్రాలు లీకేజీలతో విద్యార్థులు, నిరుద్యోగులపై ఏ రకమైన చిత్తశుద్ధితో ఉన్నారనేది నేడు తెలంగాణ ప్రజలు అర్థం చేసుకోవాలన్నారు. తొమ్మిదిన్నర సంవత్సరాలు పరిపాలించిన ప్రభుత్వం మరొక్కసారి అవకాశం ఇస్తే అభివృద్ధి చేస్తామనడం విడ్డూరంగా ఉందని, బిఆర్ఎస్ ప్రభుత్వాన్ని గద్దె దించేందుకు, ప్రభుత్వం యొక్క విధివిధానాలు ఎండ కడుతూ ప్రజలను చైతన్యం చేస్తూ, కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి బి అర్ ఎస్ ప్రభుత్వాన్ని గద్దె దించాలని,హుస్నాబాద్ కాంగ్రెస్ అభ్యర్థి పొన్నం ప్రభాకర్ ని భారీ మెజారిటీతో గెలిపించాలని,ఇంటింటా ప్రచారం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పిడిశెట్టి కనకయ్య,ఉప్పుల కుమారస్వామి, కంకల సమ్మయ్య, సిద్ధమల్ల వెంకటేష్, సిద్ధమల్ల కొండయ్య, పిడిశెట్టి శ్రీనివాస్, ముహమ్మద్ పాషా, జోడుముందుల వెంకటస్వామి సిద్ధమల్ల కృష్ణ,పెద్ద మల్ల రాజమౌళి, చింతరాజు, కోతి రవి, సమ్మయ్య, గూటం బాబు,కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# దళితులను మోసం చేసిన బిఆర్ఎస్

**హుస్నాబాద్ అసెంబ్లీ యూత్ కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ గజ్జెల సురేష్**

**హనుమకొండ/భీమదేవరపల్లి/నవంబర్ 27(అక్షరం న్యూస్):**
దళిత వ్యతిరేక పార్టీ అయినా బి ఆర్ ఎస్ గత పది సంవత్సరాలుగా దళితులను మోసం చేస్తూ దళిత ఓట్లతో అధికారంలోకి వచ్చి హామీలు నెరవేర్చకుండా మళ్ళీ దళితుల కాలనీలకు వచ్చి ఓట్లు అడుగుతున్న బి ఆర్ ఎస్ పార్టీ కి దళితులు బుద్ధి చెప్పాలని హుస్నాబాద్ అసెంబ్లీ యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు గజ్జల సురేష్ స్పష్టం చేశారు. సోమవారం మండలంలోని ముల్కనూర్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ దళిత ముఖ్యమంత్రి చేస్తానని మాట ఇచ్చి కేసీఆర్ మోసం చేశాడని, పదవిలో ఉన్న దళిత ఉపముఖ్యమంత్రిని తొలగించి ఆఖరికి ఆయనకు ఎమ్మెల్యే టికెట్ కూడా వేయకుండా అవమానించాడని పేర్కొన్నారు. దళితులకు మూడెకరాల భూమి ఇస్తానని చెప్పి సెంట్ భూమి కూడా ఇవ్వకుండా దళిత ప్రజలను మోసం చేసిన బిఆర్ఎస్ ప్రభుత్వం, దళిత బంధు పథకాన్ని హుస్నాబాద్ నియోజకవర్గంలో ఏ ఒక్క దళితుడికి ఇంతవరకు ఇవ్వలేదన్నారు. దళితులకు డబుల్ బెడ్ రూమ్ ఇల్లు,ఎస్సీ, ఎస్టీ బ్యాక్లాగ్ పోస్టుల భర్తీ,ఎస్సీ కార్పొరేషన్ లోన్లను నిర్వీర్యం చేశారన్నారు. ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ నిధులు దారి మళ్లించి, అసైన్డ్ భూములను పార్ట్ బి లో పెట్టి ఇంతవరకు పాస్ బుక్కులు ఇవ్వలేదన్నారు. డంపింగ్ యార్డు, స్మశాన వాటికలు, క్రీడ ప్రాంగణాలు, పల్లె ప్రకృతి వనాలు, దళితుల భూములు తీసుకొని ఏర్పాటు చేశారని స్పష్టం చేశారు. వంగరలో గ్రామంలో ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ కింద సేకరించిన భూములలో గుడి భూమి నాలుగు ఎకరాల గూర్చి బి ఆర్ ఎస్ నాయకులు వివరణ ఇవ్వాలన్నారు. హుస్నాబాద్ నియోజకవర్గంలో ఉన్న దళితులందరూ ఆలోచించి గత 10 సంవత్సరాలుగా దళితులకు జరిగిన లబ్ధి గూర్చి, బిఆర్ఎస్ కు ఓటు వేసి మన జీవితాలను నాశనం చేసుకోవద్దని బి ఆర్ ఎస్ దళిత వ్యతిరేక పార్టీ అని, దళితులందరూ కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి పొన్నం ప్రభాకర్ ను భారీ మెజారిటీతో గెలిపించాలని, పొన్నం గెలుపుతో మన హుస్నాబాద్ దళిత ప్రజలకు న్యాయం జరుగుతుందని తెలిపారు.
ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ నాయకులు తాళ్లపల్లి పవన్ కుమార్,బొల్లంపల్లి కాంతారావు,అంబాల రాజ్ కుమార్, బొల్లంపల్లి షద్రక్, మాట్ల రాహుల్, మంద మహేందర్, వడ్డేపల్లి కిరణ్, తాళ్లపల్లి స్వామి, తదితరులు పాల్గొన్నారు.



# పోచారం శ్రీనివాస్ రెడ్డి సహకారం తోనే మైనారిటీల అభివృద్ధి - ఏజాస్

- నియోజక వర్గంలో ముస్లిం లకు పెద్ద పీటా
- ఉర్దూ డిగ్రీ కళాశాలతో ఉన్నత విద్య.
- ఇమామ్ మౌజన్ లకు ప్రతి నెల ఆర్థిక సహాకారం.
- మైనారిటీ గురుకులాలతో నాణ్యమైనా విద్య.
- డబుల్ బెడఉరూమ్ లలో అర్హులైన వారికీ ప్రాధాన్యత.
- పోచారం వైపు ముస్లిం ఓటర్ల మద్దతు.
- బి. ఆర్. ఎస్. ప్రభుత్వం తోనే గంగా జమున తైజిబ్.
- అభివృద్ధి పర్చే పోచారం ను ప్రజలు కోరుకుంటున్నారు.
- భారీ మెజారిటీతో పోచారం గెలుపు ఖాయం.

**మద్నూర్ /నవంబర్ 27(అక్షరం న్యూస్ -కామారెడ్డి )**

బాన్సువాడ నియోజక వర్గం ముస్లిం మైనారిటీ ఓటర్లు అభివృద్ధి ప్రదాత పోచారం శ్రీనివాస్ రెడ్డికి మద్దతు పలుకడం జరుగుతుందని సీనియర్ నాయకుడు ఏజాస్ తెలిపారు . నియోజక వర్గంలో మైనారిటీలకు పోచారం శ్రీనివాస్ రెడ్డి అన్ని రకాలుగా సహకారాలు అందిస్తూ పార్టీ ద్వారా అర్హులైన వారికీ సంక్షేమ పథకాలు అమలు చేసి ఇవ్వడం జరిగిందని తెలిపారు. తెలంగాణా రాష్ట్రం ఏర్పడ్డాక ముఖ్యమంత్రి కెసిఆర్ రాష్ట్ర వ్యాప్తంగా గంగా జమున తైజిబ్ అన్ని వర్గాల వారు సోదరా భావం తో కలిసి మెలిసి ఉండే వాతావరాన్ని ఏర్పార్చడం జరిగిందని తెలిపారు. పేద ముస్లిం ఆడ బిడ్డ పెళ్లి కోసం షాదీ ముబారక్ అనే సంక్షేమ పథకం ద్వారా 1,00116(ఒక లక్ష నూట పదహారు ) రూపాయలు చెక్కు రూపంలో ఆడ బిడ్డ కుటుంబ సభ్యులకు అందించడం జరిగిందని తెలిపారు. ఇప్పటి వరకు ఏ ప్రభుత్వం కూడా ఇవ్వని ఇమామ్, మౌజన్ లకు కెసిఆర్ యొక్క పెద్ద మనస్సుతో రాష్ట్ర వ్యాప్తంగా వారికీ నెల నెల జీతా బత్యాలు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. ముస్లిం విద్యార్థులు చదువులో వెనక బడి ఉండటం వారికీ కుటుంబ సభ్యులకు ప్రవేటు పాఠశాలలో చదువుపించే ఆర్థిక సోమత లేకపోవడం వలన వారు గత్యంత్రం లేక చిన్న చిన్న పనులు చేస్కుంటూ చదువుకు దూరం అవుతున్న విషయాన్నీ గ్రహించి బి. ఆర్. ఎస్. ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా 205 మైనారిటీ గురుకుల పాఠశాలలు ప్రారంభించి ముస్లిం విద్యార్థులకు ఆంగ్ల మధ్యమంలో ఉచిత విద్యను అందించడం జరుగుతుందని తెలిపారు. ప్రతి ఒక్క నియోజక వర్గంలో మైనారిటీ గురుకుల ద్వారా ఆడ పిల్లలకు, మగ పిల్లలకు నాణ్యమైన విద్యను అందిస్తూ వారి ఉజ్వల భవిష్యత్తకు పునాది వేయడం జరుగుతుందని తెలిపారు. అదే విధంగా పోచారం శ్రీనివాస్ రెడ్డి సహాకారం తో బాన్సువాడ కేంద్రంలో ప్రభుత్వ ఉర్దూ డిగ్రీ కళాశాల మంజూరు చేసి ముస్లిం విద్యార్థులకు ఉన్నత చదువులు నియోజక వర్గంలో చదువుకునే విధంగా సహాకారం అందించడం జరిగిందని తెలిపారు. బాన్సువాడ లో ఉర్దూ డిగ్రీ కళాశాల ప్రారంభించడం తో బాన్సువాడ నియోజక వర్గం తో పాటు జుక్కల్, ఎల్లారెడ్డి, నియోజక వర్గాల నుండి ముస్లిం విద్యార్థులు, విద్యార్థిన్నిలు వచ్చి ఇక్కడ ఈ కాలేజీ ద్వారా ఉన్నత చదువు కోవడం జరుగుతుందని తెలిపారు. డబుల్ బెడఉరూమ్ లలో కూడా ముస్లిం లకు అర్హులైన వారికీ డబుల్ బెడఉరూమ్ ఇండ్లను మంజూరు చేసిన ఘనత పోచారం శ్రీనివాస్ రెడ్డి యొక్క కార్యాచరణకు నిదర్శనం అని తెలిపారు.



నియోజక వర్గం కు ఒక జిల్లా స్థాయిలాగా అభివృద్ధి పర్చి అన్ని వర్గాల వారికి రాజకీయంగా సమూచిత స్థానం కల్పించిన పోచారం శ్రీనివాస్ రెడ్డి, పోచారం భాస్కర్ రెడ్డి, పోచారం సురేందర్ రెడ్డికి నియోజక వర్గ ప్రజలు వారి యొక్క సేవాలకు అనుగుణంగా నవంబర్ 30వ తేదీన కారు గుర్తుకు ఓటు వేసి భారీ మెజారిటీ తో పోచారం శ్రీనివాస్ రెడ్డి కు గెల్పించడం జరుగుతుందని తెలిపారు. బాన్సువాడ నియోజక వర్గంలో ముస్లిం ఓటర్ల శాతం అధికంగా ఉండటం వారి యొక్క ఓట్లు పోచారం శ్రీనివాస్ రెడ్డి వైపు మొగ్గు చూపడటం తో ఈ ఎన్నికల్లో బి. ఆర్. ఎస్. పార్టీ మరో సారి భారీ మెజారిటీతో గెలపొందటం ఖాయం అని తెలిపారు. ప్రచారా భాగంగా మైనారిటీ యువకులు ఇంటింటికి కి తిరుగుతూ కారు గుర్తుకు ఓటు వేసి బాన్సువాడ అభివృద్ధి లో మనం అందరం భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. రాష్ట్రంలో మళ్ళీ బి. ఆర్. ఎస్. ప్రభుత్వం ఏర్పడటం ఖాయం అని తెలిపారు. మూడవ సారి కెసిఆర్ ముఖ్యమంత్రి గా బాధ్యతలు చేపట్టి రాష్ట్ర ప్రజలకు ప్రజలు కొరకునే పాలన అందించడం జరుగుతుందని తెలిపారు. కాంగ్రెస్ మరియు బీజేపీ పార్టీకి ఈ నియోజక వర్గం ప్రజలు ఎవరు కూడా నమ్మరని తెలిపారు. అభివృద్ధి ప్రదాత పోచారం శ్రీనివాస్ రెడ్డి వైపు ప్రజలు, ఓటర్లు మొగ్గు చూపడం జరుగుతుంది. బాన్సువాడ పట్టణానికి చెందిన బి. ఆర్ ఎస్. పార్టీ సీనియర్ నాయకులు ఏజాస్, బాబా, హాకీమ్, ఆరిఫ్, మున్సిపల్ వైస్ చైర్మన్ జుబేర్, మున్సిపల్ ముస్లిం కౌన్సాలార్లు తదితరులు పోచారం శ్రీనివాస్ రెడ్డి గెలుపు కొరకు వారి యొక్క అనుచరులతో ఓటర్లను అవగాహన కల్పిస్తూ విజయం కోసం 24 గంటల పాటు కృషి చేయడం జరుగుతుంది.

# భారతీయ జనతా పార్టీ అధికారంలోకి రాగానే రెండు లక్షల ఉద్యోగాలు.

-కుటుంబ పాలనకు ఓటు వేయకండి
-అస్సాం ముఖ్యమంత్రి హేమంత్ భీశ్వ శర్మ
-సంవత్సరానికి నాలుగు గ్యాస్ సిలిండర్లు ఉచితం

**వరంగల్ జిల్లా/సంగెం /నవంబర్ 27/అక్షరం న్యూస్,**

సంగెం మండల కేంద్రంలో పరకాల నియోజకవర్గం బిజెపి పార్టీ ఎమ్మెల్యే డాక్టర్ పగడాల కాళీ ప్రసాద్ రావు రోడ్ షో మరియు స్ట్రీట్ కార్నర్ మీటింగ్ కి సంగెం మండల కేంద్రానికి ముఖ్యఅతిథిగా వచ్చిన అస్సాం ముఖ్యమంత్రి హేమంత్ విశ్వ శర్మ ధర్మారంలోని భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా ఆహ్వానం ఘన స్వాగతం పలికిన రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ పెసరు విజయ్ చందర్ రెడ్డి మరియు డాక్టర్ సిరంగి సంతోష్ కుమార్ ఘనంగస్వాగతం పలికారు. అనంతరం కాన్వయలో రోడ్ షోలో పాల్గొని సంగెం కేంద్రంలో అస్సాం ముఖ్యమంత్రి కి బోనాలతో బతుకమ్మలతో పూలతో మహిళలు స్వాగతం పలికారు.ప్రజలను ఉద్దేశించి ఈ కార్యక్రమంలో అస్సాం ముఖ్యమంత్రి మాట్లాడుతూ...అవినీతి రహిత పారదర్శక జవాబు దారి తనంతో కూడిన ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ పాలనలో ప్రగతి పథంలో భారతదేశం పరిగెడుతుంది. రాజకీయ అధికారంలో కీలకపాత్ర పోషిస్తున్నది రాజ్యాంగ విరుద్ధమైన మత రిజర్వేషన్లు రద్దుచేసి ఎస్సీ ఎస్టీ రిజర్వేషన్లు పెంచుతామని చెప్పారు.తెలంగాణలోనూ బిజెపి ప్రభుత్వం రావాలి 9 ఏండ్ల బిఆర్ఎస్ పార్టీ కుటుంబ పాలనలో ఏ నీళ్లు నిధులు నియామకాలు కోసం తెలంగాణ సాధించుకున్నాము అవన్నీ నిర్వర్యం అయ్యాయి.రూపాయలు 30 వేల కోట్ల కాళేశ్వరం ప్రాజెక్టు 1. 20 లక్షల కోట్లకు పెంచి లోపాలతో అసంపూర్ణంగా నిర్మించడం వల్ల కుంగిన మేడిగడ్డ బ్యారేజ్ సుందిళ్ల లీకేజీ గోదాట్లో కొట్టుకపోయినా 1.20 లక్షల కోట్ల ప్రజాధనం వృథం చేశారు కాంగ్రెస్ గ్యారంటీలను నమ్మొద్దు కర్ణాటకలో కూడా హిమాచల్ ప్రదేశ్ ఇట్లనే చెప్పి ఒక్క గ్యారెంటీ కూడా అమలు చేయలేదు ఈ దేశంలో గ్యారెంటీ అంటే ప్రధానమంత్రి నరేంద్ర మోడీ అని అన్నారు ఆడపిల్ల పుట్టగానే రెండు లక్షలు మీ పేరు మీద డిపాజిట్ చెయ్యాలంటే భారతీయ జనతా పార్టీకి ఓటు వేయాలని మహిళా సంఘాలకు వడ్డీ లేకుండా రుణాలు ఇస్తామని నిరుద్యోగం పోవాలంటే అలాగే పెట్రోల్ రేటు లీటరు మీద 15 రూపాయలు తగ్గిస్తామని



మరియు మనకు ఇష్టమైన అటువంటి రామచంద్ర ఆలయాన్ని ప్రధానమంత్రి నరేంద్ర మోడీ కడుతున్నారని ఒక్కసారి ఆలోచించాలని చెప్పారు బీసీ ముఖ్యమంత్రి చేస్తామని అలాగే గత తొమ్మిది ఏళ్లలో తొమ్మిది లక్షల కోట్లు తెలంగాణకు అందించిన మోదీ ప్రభుత్వం బిజెపి గెలిచాక తెలంగాణకు బీసీ ముఖ్యమంత్రిని చేస్తానని నరేంద్ర మోడీ హామీ ఇచ్చారు పదే పదేళ్ల పాలనలో 11వ స్థానంలో ఉన్న భారత ఆర్థిక వ్యవస్థ ప్రపంచంలోనే ఐదవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఎదిగి మూడవ స్థానం దిశగా పయనిస్తుంది కాబట్టి ప్రజలంతా ఆలోచించాలని పరకాల నియోజకవర్గం అభివృద్ధి చెందాలంటే భారతీయ జనతా పార్టీకి ఓటు వేసి డాక్టర్ పగడాల కాళీ ప్రసాద్ రావు ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని చెప్పారు ,ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా కర్ణాటక ఎమ్మెల్యే ధీరజ్ ముని రాజ్ , గోవా ఎమ్మెల్యే సంకల్ప, జీ విజయ చందర్ రెడ్డి ,మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు ,చేతల రమేష్ సంతోష్ బాబు బిజెపి జిల్లా సెక్రెటరీ ములుగురి శ్రీను, జిల్లా ఎమ్మార్పీఎస్ నాయకులు కట్ల రాజేష్, బిజెపి మండల అధ్యక్షుడు బుట్టి కుమారస్వామి ప్రధాన కార్యదర్శి వెంకన్న మైనార్టీ ముఖ్య అధ్యక్షులు ఎండి రహమతుల్లా ,అలాగే ముఖ్య కార్యకర్తలు నాయకులు వివిధ గ్రామాల నుండి వచ్చిన ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రధాని మోదీ నీ కలిసిన అనూష్ యాదవ్

**రాజన్న సిరిసిల్ల జిల్లా /ఎల్లారెడ్డిపేట్ /అక్షరం న్యూస్ /నవంబర్ :27**



భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తూప్రాన్ లో నిర్వహించిన విజయ సంకల్ప సభకు విచ్చేసిన సందర్భంగా మండలంలోని దుమాల గ్రామానికి చెందిన బిజెపి గజ్వేల్ నియోజకవర్గ విస్తారక్ చేకూటి అనూష్ యాదవ్ మోదీ నీ మర్యాద పూర్వకంగా కలిశారు. మారుమూల గ్రామానికి చెందిన అనూష్ దేశ ప్రధానిని కలిసే అవకాశం రావడం అదృష్టంగా భావిస్తున్నానని సంతోషం వెలిబుచ్చారు. ఇలా సాధారణ కార్యకర్తలు సైతం ప్రధానిని కలవటం కేవలం బిజెపి లోనే సాధ్యం అని చేకూటి అనూష్ యాదవ్ స్పష్టం చేశారు.


## మతసామరస్యానికి చిహ్నంగా నిలుస్తున్న ముస్లిం యువకుడు



**మహబూబాబాద్ /కొత్తగూడ /నవంబర్ 27/అక్షరం న్యూస్:-**

మత ధర్మం వేరైనా, మనుషు లందరూ ఒకటేనని నమ్మిన ముస్లిం యువకుడు ఆ ముస్లిం యువకుడు, ప్రతి ఏటా కార్తిక పౌర్ణమి రోజున అయ్యప్పమాల వేసిన స్వాములకు గత గత నాలుగేళ్ల నుండి నాలుగేళ్లుగా , తన సొంత ఖర్చులతో అన్న దాన కార్యక్రమాన్ని నిర్వహిస్తూ పలువురికి ఆదర్శంగా నిలుస్తు న్నాడు. వివరాలు ఇలా ఉన్నా యి కొత్తగూడ మండల కేంద్రాని కి చెందిన షేక్ సల్మాన్ పాషా, అనే యువకుడు గత నాలుగు సంవత్సరాలుగా,కార్తీక పౌర్ణమి రోజున అయ్యప్ప స్వాములకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేస్తూ వస్తున్నాడు. మత చాం దస భావనలు పెరిగిపో యి, కులాలు మతాలుగా విడిపోయి న నేటి సమాజంలో, తాను ఆచరించే ఇస్లాం ధర్మాన్ని పాటిస్తూనే అయ్యప్ప స్వాము లకు అన్నదాన కార్యక్రమం చేపట్టడం పలువురిని విశేషం గా ఆకర్షిస్తుంది. దీనిపై సల్మాన్ పాషాను వివరణ కోరగా, కులా లు మతాలుగా విడిపోయిన మనుషుల తీరును చూసి తనకెంతో బాధ కలిగిందని ఆచరించే ధర్మాలు వేరైనా, దైవ స్వరూపం ఒకటేనని ,ఈ విషయాన్ని అందరూ సర్వ మానవ సౌభ్రాతృత్వం తో మెలగానని చిరు ఆశతో తాను ఈ చిన్న ప్రయత్నాన్ని మొదలు పెట్టానని, కుల ,మత రహిత సమాజ ఏర్పాటుకు తన వంతుగా తాను ఈ ప్రయత్నం చేస్తున్నట్లు సల్మాన్ పాషా తెలి పారు,ఈ కార్యక్రమంలో గురు స్వామి యాదగిరి గోవర్ధన్, రాజన్ బాబు, యాదగిరి కిరణ్, నరేష్, వాసం వీరస్వామి, వట్టం సుదర్శన్, అశోకు తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సీ కమిషన్ సభ్యున్ని సన్మానించిన దళిత సంఘాల నాయకులు



వెల్గటూర్/జగిత్యాల/అక్షరం న్యూస్:-ఎండపల్లి మండలం రాజారాంపల్లి గ్రామంలో సోమవారం రోజున ఎస్సీ కమిషన్ సభ్యుడు కొంకటి లక్ష్మీనారాయణ తన బంధువుల ఇంటికి రాగా సమాచారం తెలుసుకున్న దళిత సంఘాల నాయకులు ఓ ప్రైవేటు ఫంక్షన్ హాల్ లో శాలువాతో సన్మానించి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా లక్ష్మీనారాయణ మాట్లాడుతూ దళితుల భూ సమస్యలను తమ దృష్టికి తీసుకువస్తే పరిష్కరిస్తారని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో దళిత సంఘాల నాయకులు రామగిరి మల్లేశం, కుషన పెల్లి రవి,సుంచు మల్లేశం, పేరుక బానేష్ , చొప్పదండి మల్లేశం, రామిల్ల బాబు, జేరిపోతుల నరసయ్య, కుశనపెల్లి సన్నయ్య, గాజుల లచ్చయ్య, కుషనపెల్లితిరుపతి, తదితరులు పాల్గొన్నారు.

## తండ్రి గెలుపు కోసం కూతుర్ల ప్రచారం

- కునూర్ లో కడియం శ్రీహరి కుమార్తెలు ఇంటింటి ప్రచారం
- పాల్గొన్న బీఆర్ఎస్ పార్టీ నాయకులు..



**జఫర్ గడ్, నవంబర్26, అక్షరంన్యూస్**

: అసంబ్లీ ఎన్నికల్లో ఆయా నియోజకవర్గాల్లో పోటీల్లో ఉన్న అభ్యర్థుల గెలుపు కోసం వారి కుటుంబ సభ్యులు ప్రచారం నిర్వహిస్తూ ప్రజలందరిని ఆకర్షస్తున్నారు. స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కడియం శ్రీహరి గెలుపును కోరుతూ కుమార్తెలు గడపగడపన ప్రచారం నిర్వహిస్తున్నారు. జఫర్గడ్ మండలంలోని కునూరు గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రకటించిన స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే అభ్యర్థి వారి తండ్రి కడియం శ్రీహరిని గెలుపును కోరుతూ వారి కూతుర్లు డాక్టర్ కడియం కావ్య ,దివ్య, రమ్యలతో పాటు గ్రామంలోని పార్టీ శ్రేణులు అధిక సంఖ్యలో పాల్గొని ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా ప్రచారం అనంతరం డాక్టర్ కడియం కావ్య మాట్లాడుతూ కడియం శ్రీహరి నియోజకవర్గ ప్రజలందరికీ అందుబాటులో ఉంటూ ఎమ్మెల్యేగా, మంత్రిగా ఈ ప్రాంత ప్రజలకు 30 ఏళ్లుగా సేవలు అందిస్తున్నారని ఏనాడు ఎలాంటి అవినీతికి పాల్పడని,మచ్చలేని, నిరంతరం తనకు రాజకీయ జన్మనిచ్చిన ఘనపూర్ ప్రజలకు సేవ చేయాలని పరితపించే మా నాన్నను గెలిపించి గ్రామలను అభివృద్ధి చేసుకోవాలని కోరారు.గత పదేళు ్లగా ప్రత్యక్ష రాజకీయాలలో లేనప్పటికీని తనకున్న రాజకీయ పలుకుబడితో ప్రజలకు ఎంతగానో సేవలు అందించిన వ్యక్తిని దీవించాలని కోరారు.ఈ కార్యక్రమంలో కడియం పౌండేషన్ సభ్యులు, జనగామ జిల్లా నాయకులు బానోత్ రాజేష్ నాయక్, సర్పంచ్ కుమార్, ధనుంజయ, బీఆర్ఎస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## హామీ ఇస్తున్నా అమలు చేస్తా

-ఆరు గ్యారెంటిలను నమ్మి ఓటేయండి, అభివృద్ధి చేసి చూపిస్తా
-కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పురుమల్ల శ్రీనివాస్

కరీంనగర్ జిల్లా బ్యూరో,27 నవంబర్ (అక్షరం న్యూస్):

ఆరు గ్యారెంటిలను ప్రకటించిన కాంగ్రెస్ పార్టీని, నన్ను నమ్మి గెలిపిస్తే అభివృద్ధికి చేసి చూపిస్తానని కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పురుమల్ల శ్రీనివాస్ అన్నారు. సోమవారం గాంధీనగర్, అపార్ట్మెంట్స్, చింతకుంట తదితర ప్రాంతాలలో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్నికల ప్రచారంలో మాట్లాడుతూ, టిఆర్ఎస్, బిజెపి నాయకులు కాంగ్రెస్ పార్టీ హామీలను అమలు చేయదని అసత్యపు ప్రచారాలు చేస్తున్నారన్నారు. పక్కా రాష్ట్రాల్లో అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ హామీలను తూచ తప్పకుండా అమలు చేస్తుందని తెలిపారు కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోను కాపీ చేసి పింఛన్లు పెంచేస్తామని టిఆర్ఎస్ ప్రభుత్వం చెప్పటం హస్యాస్పదంగా ఉందన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారం లోకి రాగానే ఖాళీగా ఉన్న రెండు లక్షల ఉద్యోగాలను భర్తీ చేస్తామని హామీ ఇచ్చారు తెలంగాణ రాష్ట్ర ప్రదాత, నాలుగున్నర కోట్ల తెలంగాణ ప్రజల ఆకాంక్షను నెరవేర్చిన సోనియమ్మ రుణం తీర్చుకునే సమయం ఆసన్నమైందని, ఇచ్చిన మాట ప్రకారం ప్రత్యేక రాష్ట్రాన్ని ఏర్పాటు ఇచ్చిన మాట తప్పని పార్టీ కాంగ్రెస్ పార్టీ అని అన్నారు మార్పు రావాలి కాంగ్రెస్ కావాలి అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారంటీలను ప్రజలకు వివరించి ముఖ్యంగా మహిళల కోసం మహాలక్ష్మి పథకం ద్వారా మహిళలకు ప్రతీ నెల రెండువేల ఐదు వందలు. ఐదువందలకే వంట గ్యాస్ సిలిండర్,ఆర్టీసీ బస్సులో మహిళలు ఉచిత ప్రయాణం సౌకర్యలు కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే అమలు చేయడం జరుగుతుంది అన్నారు. ఈ నెల 30వ తేదీన జరగ బోయే ఎన్నికల్లో హస్తం గుర్తుకు ఓటు వేసి కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని కోరారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులు నాయకులు కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు.



## కాళేశ్వరం పేరుతో ప్రజలను మోసం చేస్తున్న బీఆర్ఎస్

- ఎన్ కౌంటర్ల సృష్టికర్త కడియం శ్రీహరి
- కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి ఇందిర



**జఫర్ గడ్, నవంబర్27, అక్షరంన్యూస్ :**

ఎన్ కౌంటర్ల సృష్టికర్త కడియం శ్రీహరి అని స్టేషన్ ఘనపూర్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి సింగాపురం ఇందిర అన్నారు.సోమవారం జఫర్ గడ్, తమ్మడపల్లి జి, శాపల్లి గ్రామాల్లో ఎన్నికల ప్రచారం కార్యక్రమంలో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి సింగపురం ఇందిరతో గ్రామ ప్రజలు మాట్లాడుతూ.. నాయకులు ఇప్పటి వరకు ఏమి పట్టించుకోలేదని మాకు సరైన రోడ్డు సౌకర్యం లేదని ఇండ్లు కట్టేయలేదని, విద్యార్థులకు సరైన పాఠశాల కూడా లేదని ప్రభుత్వా హాస్పిటల్ కూడా లేదు, డ్రైనేజీ వ్యవస్థను పునరుద్ధరించాలని ఆనాడు కాంగ్రెస్ హయాంలో కేటాయించిన ఇండ్ల స్థలాలను మళ్లీ అక్కడ నివసిస్తున్న ప్రజలకే కేటాయించాలని కోరడం జరిగినది. ఆనాడు కాంగ్రెస్ సమయంలో కట్టించిన ఇందిరమ్మ ఇండ్ల లోని ఉన్నాము కేసిఆర్ ప్రతి రంగాన్ని దోచుకోవడం దాచుకోవడమే తప్ప సామాన్య ప్రజలకు ఈ ప్రభుత్వం వల్ల ఎలాంటి ఉపయోగం లేదని తెలియ జేయడం జరిగింది.అనంతరం కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి శ్రీమతి సింగపురం ఇందిరా మాట్లాడుతూ ఆనాడు కాంగ్రెస్ పార్టీ ఏకకాలంలో రైతులకు రుణమాఫీ చేసింది కానీ నేటి కేసీఆర్ ప్రభుత్వం 9సంవత్సరాలు గడిచిన ఒక రైతులుకు పూర్తిగా రుణమాఫీ చేసిన దాఖలు లేవు కొత్తగా రుణాలు ఇచ్చిన సందర్భం లేదు ఆనాడు రైతులకు సబ్సిడీ కింద ఎరువులు వ్యవసాయ పనిముట్లు డ్రిప్ పైపులు అందించిన ఘనత కాంగ్రెస్ పార్టీకే దక్కుతుంది.గత సంవత్సరం ఎన్నికల సమయంలో రాజైన గెలిపియండి జఫర్గడ్ మండలాన్ని వరంగల్లో కలుపుతానని మాట ఇచ్చిన ఈ ఐదు సంవత్సరాలలో కలపడానికి ఏ అడ్డంకులు ఉన్నాయో తెలిపిన తర్వాతనే ఈ మండలంలో అడుగు పెట్టాలి ఇన్ని రోజులు గన్పూర్ నియోజకవర్గంలోని సమస్యల పట్ల అంటే ఆలోచన లేకుండా ఇప్పుడు నాకు ఓటేయండి అభివృద్ధి చేస్తానని చాలా విడ్డూరంగా ఉంది.కావున కాంగ్రెస్ పార్టీ చేయి గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని పిలుపు నివ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మంచాల ఎల్లయ్య, మాజీ మార్కెట్ చైర్మన్ బిక్షపతి,మాజీ జడ్పీటీసీ సదయ్య గౌడ్,మండల అధ్యక్షులు ఐలయ్య,మైనారిటీ నాయకులు ఎండీ ముక్తర్ ఆలీ,కృష్ణ మూర్తి,నాయకులు ఇల్లందుల బాబు, డానియాలు మహారాజ్, అనిల్, జిల్లా నాయకులు, మండల అధ్యక్షులు,మండల నాయకులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ఓటు అనే ఆయుధంతో కల్వకుంట్ల కుటుంబాన్ని తరమాలి.

**ఖమ్మం/ తల్లాడ నవంబర్ 27 (అక్షరంన్యూస్)**

ఇల్లందు: తెలంగాణ రాష్ట్ర ప్రజలు ఓటు అనే ఆయుధంతో కల్వకుంట్ల కుటుంబాన్ని తరిమి రాష్ట్రంలో ఇందిరమ్మ రాజ్యం తీసుకురావాలని మాజీ ఎంపీ, టీపీసీసీ ప్రచార కమిటీ కొ చైర్మన్ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కోరారు. సోమవారం ఇల్లందు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కోరం కనకయ్య విజయాన్ని కాంక్షిస్తూ స్థానిక జగదాంబ సెంటర్ లో జరిగిన కార్నర్ మీటింగ్ లో ఆయన మాట్లాడుతూ బిఆర్ఎస్ దొంగల పార్టీ అని ఆరోపించారు. పోరాడి సాధించుకున్న తెలంగాణలో మూడోసారి ముఖ్యమంత్రి కావాలని కెసిఆర్ కలలు కంటున్నారని, అవి కలలుగానే మిగిలిపోతాయన్నారు. కాంగ్రెస్ పార్టీ సెక్యులర్ పార్టీ అని తెలిపారు. ఇందిరమ్మ రాజ్యంలో అన్ని వర్గాలకు సముచిత స్థానం కల్పించడం జరుగుతుందని స్పష్టం చేశారు. తెలంగాణ రాష్ట్రం దొరల చేతిలో బందీగా మిగిలిపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. సిరుల తల్లి సింగరేణిని కేంద్ర ప్రభుత్వం ప్రైవేటికరణ చేసేందుకు కుట్రలు పన్నుతుందని తెలిపారు. కార్మిక పక్షపాతి కాంగ్రెస్ పార్టీ అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో పోడు భూములకు పట్టాలు ఇవ్వడంలో సైతం ప్రభుత్వం పూర్తిగా వివక్షత చూపిందని విమర్శించారు. తెలంగాణ రాష్ట్ర విభజన చట్టంలో పొందుపరిచిన బయ్యారం ఉక్కు పరిశ్రమ బాధ్యత కాంగ్రెస్ పార్టీ తీసుకుంటుందని పేర్కొన్నారు. సీతారామ ప్రాజెక్టు నీటితో ఇల్లందు నియోజకవర్గాన్ని సస్యశ్యామలం చేస్తామన్నారు. సోనియా గాంధీ ప్రకటించిన ఆరు గ్యారెంటీలను తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు అయ్యాక అమలు చేయడం జరుగుతుందన్నారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ కు 68-72 సీట్లు రావడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. తెల్ల కార్డు కలిగిన ప్రతి ఒక్కరికి సన్న బియ్యంతో పాటు, కొత్త రేషన్ కార్డులు, పింఛన్లు ఇస్తామన్నారు. ఇందిరమ్మ ఇల్లు కట్టించిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదేనని స్పష్టం చేశారు. బోడు, కొమరారం మండలాల్లో ఏర్పాటు బాధ్యత కాంగ్రెస్ ప్రభుత్వనీదేనని తెలిపారు. రాష్ట్రంలో మూడోసారి అధికారంలోకి రావాలని విచ్చలవిడిగా డబ్బులను పంపిణీ చేయడం జరుగుతుందని, ఆ డబ్బులు మనవేనని గుర్తు చేశారు. రు. డిసెంబర్ 3న రాష్ట్రంలో అద్భుత ఫలితాలు రావడం ఖాయమని, 9న కాంగ్రెస్ పార్టీ ముఖ్యమంత్రి ఎల్బీ స్టేడియంలో ప్రమాణస్వీకారం చేస్తారన్నారు. రాష్ట్రం ఏర్పాటు అయ్యాక మొదటి క్యాబినెట్ సమావేశంలోనే 6 గ్యారెంటీలను అమలు చేసి వంద రోజుల్లో ప్రతి లబ్ధిదారులు ఇంటికి చేర్చడం జరుగుతుందన్నారు. రాష్ట్రంలోని ప్రతి ఆడబిడ్డకు ఒకటో తేదీన రూ. 2500 జమ చేయడం జరుగుతుందని, రూ. 500లకే గ్యాస్ సిలిండర్ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. రాష్ట్రంలో రైతన్నలకు ఒకేసారి రూ. 2 లక్షల రుణమాఫీ చేస్తామన్నారు. రైతులు, కౌలు రైతులకు ప్రతి ఎకరానికి రూ. 15వేలు ఇస్తూ రైతు భరోసా కల్పించడం జరుగుతుందని పేర్కొన్నారు. భూమిలేని నిరుపేదలకు రూ. 12వేలు ఇస్తామని తెలిపారు. చదువుకున్న నిరుద్యోగులకు ప్రభుత్వంలో ఖాళీగా ఉన్న 2 లక్షల ఉద్యోగాలను భర్తీ చేస్తామని పేర్కొన్నారు. ఉన్నత చదువులు, కోచింగ్ ల కొరకు రూ. 1 లక్ష నుంచి రూ. 5 లక్షల వరకు క్రెడిట్ కార్డు ఇవ్వడం జరుగుతుందన్నారు. ఆసరా పింఛన్ రూ. 2వేలకు బదులు రూ. 4వేలు ఇస్తామని స్పష్టం చేశారు. పేదలకు జబ్బు చేస్తే ఆరోగ్యశ్రీ ద్వారా రూ. 10 లక్షలు కేటాయించడం జరుగుతుందని పేర్కొన్నారు. రాష్ట్రంలో ప్రతి పేద ఇంటికి 200 యూనిట్ల ఉచిత విద్యుత్, కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ రూ. లక్షతోపాటు తులం బంగారం ఉచితంగా ఇవ్వడం ఉన్నట్లు తెలిపారు. రాష్ట్రంలో ఇల్లు స్థలాలు లేని పేదలకు ఉన్న స్థలాలతో పాటు ఎస్టిలకు రూ. 6 లక్షలు, ఇతర కులాల వారికి రూ. 5 లక్షల రూపాయలను ఇస్తామన్నారు. ఇల్లందు నియోజకవర్గ ప్రజలు ఆలోచించి చేతి గుర్తుపై ఓటు వేసి కాంగ్రెస్ అభ్యర్థి కోరం కనకయ్యను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ సమావేశంలో ఇల్లందు నియోజకవర్గ అభ్యర్థి కోరం కనకయ్య, కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు మువ్వా విజయ్ బాబు, రామ్ రెడ్డి గోపాల్ రెడ్డి, రామ్ రెడ్డి చరణ్ రెడ్డి, ఇల్లందు మున్సిపల్ చైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వరరావు, కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# అభివృద్ధిని చూసి ఆశీర్వదించండి

- అప్పర్ మానేరు పర్యటక కేంద్రంగా తీర్చిదిద్దా
- కేజీ టు పీజీ లాగా ప్రతి గ్రామంలో స్కూలు కట్టిస్తా

రాజన్నసిరిసిల్లజిల్లా/గంభీరావుపేట/నవంబర్27 (అక్షరం న్యూస్)

గంభీరావుపేట మండల కేంద్రంలో రోడ్ షోలో మంత్రి కేటీఆర్ మాట్లాడుతూ.సిరిసిల్ల నియోజక వర్గ ప్రజాల దయతో మంత్రిని చేశారు.మళ్లీ గెలిచాక వారానికి రెండు రోజులు సిరిసిల్లలోనే ఉంటా.2014లో సిరిసిల్ల నియోజకవర్గం ఆరోజు ఎట్లుండె ఇప్పుడు ఎట్లా తయారయింది దానిని చూసి ఓటు వేయండి.సిరిసిల్లకు ఒక ఎమ్మెల్యేగా నేను న్యాయం చేసిన లేదా అనేది నేను గత తొమ్మిదిన్నర సంవత్సరాలుగా తల ఎత్తుకొని పనిచేసిన తలదించుకొని పనిచేయలేను. కాంగ్రెస్ ప్రభుత్వంలో అప్పుడు కరెంటు లేదు.నీళ్లు లేవు వ్యవసం ఎట్లుండే ఇప్పుడు ఎట్లుంది ఆలోచన చేయండి.ఆనాడు ఇన్వర్టర్ జనరేటర్ లేకుండా ఏ పనులు కాలేదుఇప్పుడు జనరేటర్లు ఇన్వర్టర్లు లేకుండా పోయాయి కెసిఆర్ వచ్చాక కరెంటు సమస్య పూర్తిగా పోయిందని వెల్లడించారు.ఇంటింటికి నల్లనీరిచ్చింది కేసీఆర్ ప్రభుత్వమే.కోడలు పిల్లలు కొంత నారాజుగా ఉన్నారు కోడలు పిల్లలకు శుభవార్త డిసెంబర్ 3 తర్వాత మూడోసారి ముచ్చటగా ముఖ్యమంత్రిగా అయ్యాక సిఎం ప్రకటిస్తున్నారు.2014 కు ముందు నరేంద్ర మోడీ ఎట్ల పడితే అట్ల వాగ్దానాలు చేసిండు జన్ ధన్ ఖాతాలో 15 లక్షల పడతాయని అన్నారు పడ్డాయా అని ప్రజలను అడిగారు.మీ అత్తలకు 2000 పెన్షన్ వస్తుంది.నెలకు 3000 పెన్షన్ అందరి ఆడపిల్లలకు డిసెంబరు మూడు తర్వాత అందిస్తామని తెలిపారు.ప్రధానమంత్రి అయ్యాక సిలిండర్ తగ్గిస్తానని అన్నాడు ఇప్పటివరకు తగ్గలేదు 400 సిలిండర్ 1200 కు చేరుకుందని ఘాటుగా విమర్శించారు.మోడీ పెంచిన సిలిండర్ ధర 1200 ను మన ప్రభుత్వంలో కేవలం 400కే ఇస్తామని అన్నారు.70 లక్షల కుటుంబాలకు 73000 కోట్ల రైతుబంధు రైతు ఖాతాలలో పడ్డాయి.దేశంలో ఎవ్వరు కూడా రైతుబంధు పెట్టలే. కాంగ్రెస్ వాళ్లు దానిని వ్యతిరేకిస్తున్నారని విమర్శించారు. రేవంత్ రెడ్డి కరెంటు గురించి మాట్లాడుతున్నాడు కరెంటు కండ్లకు కనబడుతుందా నీకు బస్సు నేను స్వయంగా



పెడతా గంభీరావుపేట మండలానికి రా ఏ ఊరికి పోతావ్ పో ఏ టైం పోతావో ఆ టైం కుపో కరెంటు వైర్లు గట్టిగా పట్టుకొని చూడు కరెంటు ఉన్నది లేనిది నీకే తెలుస్తుందని ఎద్దేవా చేశారు. రేషన్ కార్డులు లేని వారికి జనవరిలో రేషన్ కార్డు ఇప్పిస్తాం. బీడీ కార్మికులకు పెన్షన్స్ అందరికీ ఇస్తాం.బీడి కటాఫ్ కూడా పెంచుతాం మిస్ అయినవారికి అందరికీ కూడా బీడీ పెన్షన్స్ అందిస్తాం.

తెల్ల రేషన్ కార్డు ఉన్నవారికి ఇప్పుడు దొడ్డు బియ్యం వస్తున్నాయి డిసెంబర్ 3 తర్వాత అందరికీ కూడా సన్నబియ్యం అందిస్తామని స్పష్టం చేశారు.రైతు బీమా వ్యవసాయ కుటుంబాలకే ఉన్నది.తెల్ల కార్డు కలిగి ఉన్న ప్రతి ఒక్కరికి గుంట జాగా లేకుండా పర్వాలేదు కెసిఆర్ ధీమా ప్రతి ఇంటికి బీమా ఐదు లక్షలు కల్పిస్తామని తెలిపారు. సిరిసిల్లను జిల్లాగా మార్చాను, ప్రతి గ్రామంలో గల్ఫ్ బాధితులకు ఐదు లక్షల బీమా వర్తింపజేసే విధంగా అమలు చేస్తున్నం,గల్ఫ్ లో చనిపోయిన కుటుంబాలకు 5 లక్షల రూపాయలు అందిస్తాం.ప్రతి ఒక్కరికి కూడా ఇండ్లు లేని వారికి ఇల్లు ఇప్పించే.జిమ్మదారి నాది అని భరోసా ఇచ్చారు.వారానికి రెండు రోజులు నేను ఇక్కడే ఉంటా మీ సమస్యలను పరిష్కరిస్తా అని పేర్కొన్నారు.మీరు ఆశీర్వదిస్తే ఇంకా అభివృద్ధి చేస్తానని ధీమా వ్యక్తం చేశారు.గతంలో ఏమైనా ఇబ్బందులు ఉంటే వాటిని తప్పకుండా పరిశీలిస్తా వాటిని చక్కదిద్దుకుంటా అని తెలిపారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్నప్పుడు 200 పెన్షన్ ఉండే ఈరోజు అదే కాంగ్రెస్ పార్టీ నాలుగు వేలు ఇస్తామంటే నమ్ముదామా అధికారంలో ఉన్నప్పుడు 200 ఇచ్చినప్పుడు ఇప్పుడు నాలుగు వేలు ఇస్తామంటే నమ్ముదామా అని అన్నారు.

కరెంటు ఇవ్వనోడు ఇవాళ కరెంటు ఇస్తానంటే నమ్ముదామా అని సందేహం వ్యక్తం చేశారు.ఈసారి కూడా మీరు మీ ప్రేమతో నన్ను ఆశీర్వదిస్తారు అని నాకు తెలుసు గులాబీ జెండా సిరిసిల్లలో ఎగురుతది రాష్ట్రంలో గులాబీ జెండా ఎగురుతది ఆలోచన చేయండి ఆగం కాకండి కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించండి అంటూ పిలుపునిచ్చారు.కామారెడ్డిలో కేసీఆర్ భూములు గుంజుకుంటారని కాంగ్రెస్ వాళ్లు అంటున్నారు.ఆ ఆరోపణలు నమ్మద్దుపట్టా భూములకు సంపూర్ణమైన హక్కులు ఇస్తాం ప్రతి గ్రామంలో మహిళ సంఘాలకు భవనాలు ఇస్తాం అని మంత్రి కేటీఆర్ గంభీరావుపేట రోడ్డు షోలో ప్రజలను ఉద్దేశించి ప్రసంగించారు.కారు గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించిఆశీర్వదించాలని ప్రజలను కోరారు

## ఎఫ్.ఎస్.టి బృందల తనిఖీలలో 50 లక్షలు పట్టివేత



**సి విజిల్ పోర్టల్ కంప్లైంట్ ద్వారా 2,18,90,000 రూపాయల నగదు జప్తు చేయడం జరిగింది....రామగుండం రిటర్నింగ్ అధికారి అరుణ శ్రీ**

జ్యోతి నగర్ నవంబర్ 27 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

23 రామగుండం నియోజకవర్గం వర్గ పరిధిలోని ఎన్.టి.పి.సి లో నిన్న రాత్రి సమయంలో బి పవర్ హౌస్ వద్ద ఎఫ్.ఎస్.టి. 8టీం తనిఖీలలో ఒక వ్యక్తి వద్ద 50 లక్షల రూపాయల నగదు పట్టుకున్నారు. నవంబర్ 26 ఆదివారం రాత్రి సి విజిల్ పోర్టల్ ద్వారా వచ్చిన కంప్లైంట్ ప్రకారం ఫ్లయింగ్ స్క్వాడ్ - 9 ఎన్.టి.పి.సి. కృష్ణానగర్ లోని ఒక ఇంటిలో నిర్వహించిన తనిఖీలలో 2,18,90,000 రూపాయల నగదు లభించిందని, ఎన్నికల నియమాల ఉల్లంఘన ప్రకారం ఎలాంటి ఆధారాలు లేనందున జప్తు చేయడం జరిగినది అని రిటర్నింగ్ అధికారి అరుణశ్రీ తెలిపారు. ఒక జాతీయ రాజకీయ పార్టీకి చెందిన కరపత్రాలు కూడా లభించినట్లు తెలిపారు. లభించిన మొత్తం నగదు జప్తి చేసి ఎన్.టి.పి.సి. స్టేషన్ హౌస్ నందు తరలించడం జరిగినది. నియోజకవర్గ పరిధిలోని పర్యవేక్షణ బృందాలు అనుక్షణం తనిఖీలు నిర్వహిస్తున్నాయని,అదేవిధంగా సి-విజిల్ పోర్టల్ ద్వారా వచ్చిన కంప్లైంట్స్ ను నిరంతరం పర్యవేక్షిస్తూ తక్షణమే చర్యలు తీసుకుంటున్నామని లిరామగుండం రిటర్నింగ్ అధికారి అరుణశ్రీలితెలిపారు

## రామగుండం నియోజకవర్గంలో డబ్బులతో ఓటర్లనుప్రలోభాలకు గురిచేస్తున్న కాంగ్రెస్



జ్యోతి నగర్ నవంబర్ 27 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

అధికార దాహం కోసం కాంగ్రెస్ పార్టీ డబ్బులతో ఓటర్లను ప్రలోభాలు గురి చేస్తుందని రామగుండం నగరపాలక డిప్యూటీ మేయర్ అభిషేక రావు అన్నారు సోమవారం ఎన్టిపిసి లో జరిగే విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ నిన్న రాత్రి నాలుగో డివిజన్లో పట్టుబడిన రెండు కోట్ల 18 లక్షల భారీ మొత్తం కాంగ్రెస్ పార్టీకి చెందినవిగా ఆరోపించారు. నగదు తో పాటు వాటర్ బాటిల్స్ బాక్సులు ఎన్నికల సామాగ్రి ప్రచార కరపత్రాలు రామగుండం కాంగ్రెస్ అభ్యర్థి మక్కాన్సింగ్ రాజు ఠాగూర్ చెందిన ఉన్నట్టు తెలిపారు నాలుగో డివిజన్లో ఓటును డబ్బుతో కొనుగోలు చేయుటకు పెద్ద మొత్తంలో ఇక్కడ నిల్వచేసినట్టు పేర్కొన్నారు. రామగుండం బి ఆర్ ఎస్ అభ్యర్థి కోరుకంటి చందర్ అక్రమంగా ఓడించేందుకు కాంగ్రెస్ అభ్యర్థి రాజు ఠాగూర్ ఆంధ్రకు చెందిన కొందరు వ్యక్తులను ను పిలిపించి ఇక్కడ ప్రచారం చేస్తున్నారని తెలిపారు. ఈ విషయంలో అనర్హత వేటు వేయాలని ఎన్నికల కమిషన్కు ఫిర్యాదు చేస్తామని అన్నారు. ఈ విలేకరుల సమావేశంలో కార్పొరేటర్లు ఎన్వి రమణారెడ్డి కృష్ణవేణి కుమ్మరి శ్రీనివాస్ సాదుల రాంబాబు రాంపల్లి శ్రీనివాస్ ఈదునూరి శంకర్ పర్వతాలు వీర లాల్ తదితరులు పాల్గొన్నారు

## కారు కోసం జోరుగా ప్రచారం...



కరీంనగర్/సైదాపూర్, నవంబర్ 27(అక్షరంన్యూస్): మండలంలోని వెన్కేపల్లి,తదితర గ్రామల్లో బి ఆర్ ఎస్ ప్రజాప్రతినిధులు, నాయ కులు, కార్యకర్తలు కారు కోసం జోరు గా ప్రచారం నిర్వహించారు. వెన్కేపల్లి గ్రామంలో బిఆర్ఎస్ హుస్నాబాద్ నియోజకవర్గ అభ్యర్థిగా వొడితల సతీష్ కుమార్ కారు గుర్తుకు ఓటు వేయాలని మండల సర్పంచుల ఫోరం అధ్యక్షుడు కొండగణేష్ ఆధ్వర్యం లో ఇంటింటికి తిరుగుతూ బిఆర్ఎస్ ప్రభుత్వం సిఎం కేసిఆర్ చేస్తున్న సంక్షేమ పథకాలు,అభివృద్ధి పనులను వివరిస్తూ అభ్యర్థిస్తూ ప్రచారం చేసారు.ఈ కార్యక్రమంలో యంపిపి సారబుడ్లప్రభాకర్ రెడ్డి,బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు సోమారపురాజయ్య,ఉప సర్పంచ్ కొత్తమధుసూదన్ రెడ్డి,వార్డ్ సభ్యుల దుంపేటిఆంజనేయులు,గడ్డంశేఖర్,తూటిస్వరూప,కనుకుంట్లరమరాజు,ఫ్యాక్స్ డైరెక్టర్ మునిపాలరవి,బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు మునిపాలశ్రీనివాస్, రైతు బంధు సమితి అధ్యక్షుడు దుంపేటిరమణాచారి,నాయకులు కొత్తరాజిరెడ్డి, గుర్రంరామస్వామి, గొడిశాల వెంకటేశం,కచ్చురవి,నాగండ్లబిక్షపతి,దొంతకిరణ్, కల్వలశ్రీకాంత్,కచ్చుశ్రీకాంత్, వంగరంజినికాంత్,గడ్డంశ్రీధర్, కుమార్, కార్యకర్తలు, మహిళలు పాల్గొన్నారు

## కొండ శ్రీనివాస్ ఆధ్వర్యంలో బీ ఆర్ ఎస్ ఎన్నికల విస్తృత ప్రచారం



రాజన్న సిరిసిల్ల/ముస్తాబాద్ /నవంబర్-27(అక్షరం న్యూస్)

ముస్తా బాద్ మండల కేంద్రం లో టి ఆర్ ఎస్ సీనియర్ నాయకులు కొండ శ్రీనివాస్ ఆధ్వర్యంలో వారికి కేటాయించిన బూత్ లెవల్ లో గడప గడప కు బీ ఆర్ ఎస్పార్టీ శ్రేణులతో కలసి గడప గడప కు ఎన్నికల విస్తృత ప్రచారం నిర్వహించారు. ప్రతి ఇంటిని కి తిరుగుతూ సీఎం కేసీఆర్ ప్రవేశ పెట్టిన మ్యానిఫెస్టోని వివరించి వాల్ పోస్టర్స్ ఇంటి ఇంటికి డోర్ స్టిక్కర్లు అంటించారు.కారు గుర్తుకు ఓటువేసి కేటీఆర్ ను గెలిపించాల ని ఓటర్ల ను కోరారు.అనంతరం మాక్ ఏవిఎం లో ఓటు వేసే విధానము వివరించారు.ఈ కార్యక్రమంలో బీ ఆర్ ఎస్ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.



## జర్నలిస్టులపై దాడులు చేస్తే కఠిన చర్యలే...

- నిజాలను నిర్భయంగా రాయండి.....
- వృత్తి పరంగా ఎలాంటి భయాందోళనకు గురికావాల్సిన పనిలేదు..
- సత్యమేవజయతే ప్రెస్ క్లబ్ అధ్యక్షులు కొంపెల్లి సంతోష్ గౌడ్..

భద్రాద్రి కొత్తగూడెం,పినపాక,నవంబర్ 27(అక్షరంన్యూస్ ):

వర్కింగ్ జర్నలిస్టులకు, పాత్రికేయులను తిట్టిన, బెదిరించిన లేదా కొట్టిన 5 ఏళ్ల కఠిన కారాగార శిక్ష లేదా 50 వేల రూపాయల జరిమానకు శిక్షార్హులు అవుతారని భారతదేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు సంచల తీర్పు ఇచ్చిన నేపథ్యంలో బయ్యారం క్రాస్ రోడ్ నందు ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సత్యమేవ జయతే ప్రెస్ క్లబ్ అధ్యక్షులు కొంపెల్లి సంతోష్ గౌడ్ మాట్లాడుతూ నిజాలు నిర్భయంగా రాయాలని, వృత్తిపరంగా ఎలాంటి భయాందోళనలకు గురి కావద్దని జర్నలిస్టులపై దాడులకు దిగితే చట్టపరంగా ఎదుర్కొంటామని అన్నారు.ప్రజలకు వాస్తవ సమాచారం అందించే అవకాశం ఉంటుందని, దీనివల్ల రాజకీయ నాయకులు నుంచి , అక్రమ వ్యాపారస్తుల నుంచి కొంచెం రక్షణ ఉంటుందని సంతృప్తిని వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో సత్యమేవ జయతే ప్రెస్ క్లబ్ ఉపాధ్యక్షులు గొడిశాల చంద్రం, ప్రధాన కార్యదర్శి నిట్టా వెంకటేశ్వర్లు, కోశాధికారి కన్నె రమేష్,గొడిశాల యోగి,తోకల శంకర్, సభ్యులు అండెం.యాకన్న , కొంపెల్లి మల్లేష్ , నగేష్ , గుమస్ వెంకటేశ్వర్లు, దొడ్డ శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.



## సాయి బాబా ఆలయంలో అంగరంగ వైభవంగా కార్తీక శోభ....!

రాజన్న సిరిసిల్ల /వేములవాడ, నవంబర్ - 27 (అక్షరం న్యూస్):

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పట్టణం మార్కండేయ నగర్ వీధి శ్రీ శిరిడి సాయి బాబాసేవా సంస్థాన్ ట్రస్ట్ ఆధ్వర్యంలో కార్తీక పూర్ణిమ సందర్భంగా శ్రీ సాయి సత్య వ్రతాలు సాయిబాబా ఆలయంలో అంగరంగ వైభవంగా సోమవారం రోజున జరిగినవి ఇందులో 50 మంది జంటలు పాల్గొని సాయి సత్య వ్రతం చేసుకున్నారు. ఇట్టి కార్యక్రమంలో ఉదయం సాయి సత్య వ్రతంతో మొదలై హారతి కార్యక్రమం ముగియగా తదుపరి 500 మంది భక్తులకు అన్నదానం జరిగినది ఇట్టి కార్యక్రమంలో శ్రీ సాయిబాబా సేవా సంస్థ అధ్యక్షులు వారాల దేవయ్య, ఉపాధ్యక్షులు కోనమ్మ గారి నాగరాజు, కార్యదర్శి గంప రాజేందర్, కోశాధికారులుకూర రమేష్, బండారి కుమారులు, తొగరి వెంకటేశం, టీచర్ రవీందర్రావు, లు మరియు స్థానిక పుర ప్రముఖులు భక్తులు పాల్గొన్నారు ఇట్టి కార్తీక పూర్ణిమ సాయి సత్యవ్రతలు విజయవంతం చేసినందుకు శ్రీ సాయి సంస్థాన్ అధ్యక్షులు వారాల దేవయ్య భక్తులకు కృతజ్ఞతలు తెలియజేశారు.


## వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన రైతు సంఘం అధ్యక్షులు గులాంనభి



వరంగల్ జిల్లా/ ఖానాపురం మండలం/ నవంబర్ 27 అక్షరం న్యూస్/ మండలంలోని పాకాల రైతు మిత్ర సంఘం ఆధ్వర్యంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన పాకాల రైతుమిత్ర సంఘం అధ్యక్షులు డాక్టర్ గులాం నబి, ఈ సందర్భంగా రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ రైతులు వరి ధాన్యాన్ని తేమశాతం తక్కువ ఉండే విధంగా తాలు లేకుండా కొనుగోలు కేంద్రానికి తీసుకురావాలని అట్టి ధాన్యానికి సరైన మద్దతు ధర పలుకుతుందని తెలిపారు .ఈ కార్యక్రమం లో పాకాల రైతు మిత్ర సంఘ ఉపాధ్యక్షులు బిక్షం రెడ్డి, డైరెక్టర్లు మల్యాల పోశెట్టి, దేవులపల్లి నర్సింహారావు,మండలపు శ్రీనివాసరావు, వాసుదేవారెడ్డి, వల్లెపు శ్రీను, దేవినేని శ్రీను, వీరస్వామి, సభ్యులు కుంచారాపు వెంకటరెడ్డి, తక్కలపల్లి రమేష్,చూడి లింగారెడ్డి, ఎడ్ల మోహనరెడ్డి, త్రిపురనేని కోటి,వీరమల్ల రాములు,రైతులు, హమాలీలు పాల్గొన్నారు.

## రామగుండం పోలీసు కమీషనరేట్‌లో 144 సెక్షన్ అమలు...

- డిసెంబరు 1తేదీ వరకు 144 సెక్షన్ ఉంటుంది
- పోలీసు కమిషనర్ రెమా.రాజేశ్వరి



మంచిర్యాల బ్యూరో, నవంబరు27, (అక్షరం న్యూస్) : తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలు నవంబర్ 30న ఎన్నికలు చేపడుతున్న దృష్ట్యా పోలింగ్ కేంద్రాల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా ప్రశాంతమైన వాతావరణంలో సజావుగా ఎన్నికలు నిర్వహించేందుకు నవంబర్ 28వ సాయంత్రం 5 గంటల నుంచి డిసెంబర్ 1వ తేదీ ఉదయం 7 గంటల వరకు 144 సెక్షన్ అమలు చేస్తున్నట్లు రామగుండం పోలీస్ కమిషనర్ రెమా రాజేశ్వరి ఐపిఎస్ (డిఐజి)ఉత్తర్వులు జారీ చేశారు.ఆ క్రమంలో చూస్తే..రామగుండం పోలీస్ కమీషనరరేట్ పరిధిలొని పెద్దపల్లి,మంచిర్యాల జోన్ పరిధిలో ఐదుగురు లేదా అంతకంటే ఎక్కువమంది గుంపులు గుంపులుగా తిరగొద్దని సోమవారం విడుదల చేసిన ఒక ప్రకటనలో తెలిపారు.అలాగే రాజకీయ పార్టీలకు చెందిన జెండాలు,గుర్తులు,ప్లకార్డులు ధరించొద్దని,ప్రదర్శించొద్దని తెలిపారు. అదేవిధంగా మైకులు,లౌడ్ స్పీకర్లు వాడరాదని,రాజకీయ పార్టీలకు సంబందించిన పాటలు,ఉపన్యాసాలు ఇవ్వకూడదని పేర్కొన్నారు.అంతేకాకుండా విజయోత్సవ ర్యాలీలు,సభలు,సమావేశాలు నిర్వహించవద్దన్నారు.ఆ నేపథ్యంలోనే ధర్నాలు,రాస్తారోకోలు,ఊరేగింపులు, టపాకాయలు కాల్చడం లాంటి కార్యక్రమాలను నేరంగా పరిగణించడంతో పాటు సదరు వ్యక్తులపై,ఎన్నికల సంఘం యొక్క నియమ నిబంధనలు ఉల్లంఘించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని సిపీ తెలిపారు.

# యువతకు ఉపాధి లేదు..నిరుద్యోగ భృతి లేదు...

- పేదలకు సంక్షేమం రాదు
- బీజేపీ-బీఆర్ఎస్ రెండూ ఒక్కటే...
- బీఆర్ఎస్ కు ఓటు వేసిన బీజేపీకి వేసినట్టే...
- పార్లమెంట్ లో కీలక సమయాల్లో
- బీజేపీకి మద్దతు ప్రమతించిన కేసీఆర్..
- ప్రధాని మోడీ తనకు అత్యంత సన్నిహిత మిత్రుడుగా పేర్కొన్న కేసీఆర్...
- కేసీఆర్ అవినీతికి అండగా ఉన్న మోదీ ప్రభుత్వం..
- కాళేశ్వరం, లిక్కర్ స్కాం సహా అన్ని కుంభకోణాల్లో కేసీఆర్ కు బీజేపీ అండదండలు..
- బీజేపీతో పోరాట డ్రామా రక్తికట్టిస్తున్న కేసీఆర్..
- కేసీఆర్ మాటలను నమ్మని ముస్లిం సమాజం..
- కాంగ్రెస్ పార్టీకి 18 మత సంఘాల బాధ్యులు సంఘీబావం..
- ఖమ్మంలో విలేకరుల సమావేశంలో నగర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మహమ్మద్ జావేద్ ప్రకటన ..

ఖమ్మం /తల్లాడ నవంబర్ 27 (అక్షరంన్యూస్)

బిజెపి బిఆర్ఎస్ రెండు ఒక్కటేనని ఖమ్మం నగర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మహమ్మద్ జావేద్ నిప్పులు జరిగారు. ఖమ్మం నగరంలో సోమవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ తనకు అత్యంత ఆత్మీయ మిత్రుడని కేసీఆర్ గతంలో చాలా సార్లు చెప్పారని ఆయన గుర్తు చేశారు. అంతేకాక పార్లమెంట్లో అనేక కీలక చట్టాలు సభలు సమావేశాల్లో బిజెపి పార్టీకి మోడీ ప్రభుత్వానికి కెసిఆర్ బహిరంగంగా మద్దతు ప్రకటించిన విషయం మనకందరికీ తెలుసు అన్నారు. కాలేశ్వరం ప్రాజెక్టు కెసిఆర్ కుటుంబానికి ఏటీఎంలో మారిందని ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, హెూం మంత్రి అమిత్ షా సహా ఇతర కీలక నేతలంతా వ్యాఖ్యానించారు. కానీ ఈ అవినీతిపై ఎక్కడా ఎటువంటి చర్యలు ఇప్పటివరకు తీసుకోలేదు. లిక్కర్ స్కామ్ లో కల్వకుంట్ల కవిత అడ్డంగా దొరికిన ఆమెపై ఎటువంటి చర్యలు ఇప్పటివరకు తీసుకోలేదు. బిజెపి–బీఆర్ఎస్ పార్టీలు బయట ప్రపంచానికి బద్ధ విరోధులుగా, ఆగర్భ శత్రువులాగా కనిపిస్తూ ఆంతరంగికంగా అత్యంత సన్నిహితంగా మెలుగుతున్నాయి. నిరుపేద వర్గాలకు, దళితులకు,



బడుగు బలహీన వర్గాలకు, ముస్లిం మైనారిటీలకు ఈ రెండు పార్టీలు చేసింది ఏమీ లేదని మహమ్మద్ జావేద్ ఉద్ఘాటించారు. ముస్లిం మైనారిటీలకు నాలుగు శాతం రిజర్వేషన్ కల్పించింది కాంగ్రెస్ పార్టీనేనని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. నీళ్లు, నిధులు, నియామకాలే తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు ప్రామాణిక నినాదంగా ఉన్నప్పటికీ.. రాష్ట్రం ఏర్పాటు తర్వాత ఈ మూడు అంశాల్లో ఎటువంటి పురోగతి లేదని ఆయన చెప్పారు. యువతకు ఉద్యోగాలు లేవు. నోటిఫికేషన్లు రావు పొరపాటున ఒకటి అరా వచ్చిన పేపర్ లీకేజీలతో అవి వాయిదా పడడమో లేదా రద్దు కావడం జరుగుతున్నాయి. ముస్లింలకు 11 శాతం రిజర్వేషన్ కల్పిస్తామని చెప్పి కేసిఆర్ మైనారిటీలకు అత్యంత తీవ్రస్థాయిలో ద్రోహం చేశారు. ఈ రెండు పార్టీలకు గుణపాఠం చెప్పేందుకు ముస్లిం మైనారిటీలు, నిరుపేదలు, దళితులు కాంగ్రెస్ పార్టీకి ఓటేయాలని మహమ్మద్ జావేద్ పిలిపించారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు జరిగితే ఆర్థికంగా, సామాజికంగా, రాజకీయంగా ముస్లిం మైనార్టీలు అభివృద్ధి చెందుతారని మేము భావించాము. ఆ నాటి తెలంగాణ ఉద్యమంలో ముస్లీం మైనార్టీ యువతీ, యువకులు బలిదానాలు చేశారని అన్నారు. ఈ నేపథ్యంలోనే ముస్లిం వర్గాలు తమ వృత్తి, వ్యాపారాలు, ఉద్యోగాలను వదులుకొని ఉద్యమంలో పాల్గొన్నారని అన్నారు. ఈ నేపథ్యంలో శ్రీమతి సోనియా గాంధీ తెలంగాణ రాష్ట్రాన్ని ఏర్పాటు చేసారని చెప్పారు.

2014 ఎన్నికల తరువాత అధికారంలో రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన బీఆర్ఎస్ ప్రభుత్వం పదేళ్లుగా అన్నిరంగాల్లో ముస్లీం మైనార్టీలపై వివక్ష చూపిందని అన్నారు. ముస్లిం యువతపై ఆక్రమంగా కేసులు పెట్టి

కేసీఆర్ ప్రభుత్వం వేదించిందని, 18 ముస్లీం మైనార్టీ సంస్థలు, సంఘాల బాధ్యులు విమర్శించారు. సోమవారం జిల్లా కాంగ్రెస్ కార్యాలయం సంజీవరెడ్డి భవన్ లో ఖమ్మం నగర కాంగ్రెస్ అధ్యక్షుడు మహమ్మద్ జావీద్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో 18 ముస్లిం మత సంఘాల బాధ్యులు కాంగ్రెస్ పార్టీకి తమ మద్దతు ఇస్తున్నామని ప్రకటించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పదేళ్ల బీఆర్ఎస్ ప్రభుత్వంలో ముస్లిం మైనార్టీల వర్గాలపై దాడులు పెరిగాయన్నారు. జరిగిన దాడులపై కనీసం విచారణ నిర్వహించి చర్యలు తీసుకోలేదని ఆరోపించారు. 12శాతం రిజర్వేషన్ అమలు చేయకపోగా గతంలో కాంగ్రెస్ అమలు చేసిన రిజర్వేషన్ తగ్గించారని ఆరోపించారు. విద్యా, ఉద్యోగ, ఉపాధిలో వివక్ష చూపారని, ఆర్థికంగా రాజకీయంగా బీఆర్ఎస్ అణిచివేసిందన్నారు. వక్ఫ్ భూములను బీఆర్ఎస్ ప్రభుత్వం కాపాడలేక పోయిందని, రెండు సార్లు బీఆర్ఎస్ ను ముస్లీం, మైనార్టీలు నమ్మి మోసపోయారని ఆరోపించారు. బిజేపీ ఎంపీ ధర్మపురి ఆర్వింద్ చేసిన వ్యాఖ్యలతో బీజేపీ, బీఆర్ఎస్ ఒప్పందం బయటపడిందన్నారు. సీపీఎం అభ్యర్థులు పోటీ చేయని నియోజకవర్గాల్లో కాంగ్రెస్ ను బలపరుస్తున్నామని సీపీఎం జాతీయ ప్రధాన కార్యదర్శి సీతరాం ఏచూరి ప్రకటనను తాము స్వాగతిస్తున్నామన్నారు. ఖమ్మంలో కాంగ్రెస్ అభ్యర్థి తుమ్మల నాగేశ్వరరావుతో పాటుగా రాష్ట్ర వ్యాప్తంగా కాంగ్రెస్ అభ్యర్థులకు 18 ముస్లిం సాంఘిక సంస్థల సంఘీబావం ఇస్తామని ప్రకటించారు. లౌకక విదానాలను కాపాడే రాజకీయ పార్టీలుకూడా తమతో కలిసి రావాలని వారు పిలుపునిచ్చారు. విలేకర్ల సమావేశంలో ముస్లిం మత సంఘాలైనా జమియితే ఉలేమా ఏ హింద్, జమియతే ఏ ఇస్లామి హింద్, జమియత్ ఏ ఆహేలే హదీస్, జమియిత్ ఏ అహ్లే సున్నతుల్ జమాత్, తబ్లిగి జమాత్, ఎం డబ్ల్యూఎస్ టీ మైనారిటీ వెల్ఫేర్ సొసైటీ ఆఫ్ తెలంగాణ, తెలంగాణా ముస్లీం ఆర్గనైజేషన్, ముహిబనే ఉర్దూ, భరోస పౌండేషన్, ముస్లీం హక్కుల పోరాట సమితి, ముస్లీం జాయింట్ యాక్షన్ కమిటీ, యస్ ఐ ఓ స్టుడెంట్ ఇస్లామిక్ ఆర్గనైజేషన్, జీఐవో గర్ల్స్ ఇస్లామిక్ ఆర్గనైజేషన్. ఎంపీజే, మూవ్మెంట్ ఫర్ పీస్ అండ్ జస్టిస్, ఇదారా ఆధాబ్ ఇస్లామి, ఉర్దూ జర్నలిస్టు ఫోరమ్, ఐయూఆర్సీ, ఇస్లామిక్ యూనివర్సల్ రీసెర్చ్ సెంటర్, వాహీదా బేగం చారిటబుల్ ట్రస్టు మద్దుతు ఇస్తున్నట్లు బహిరంగ ప్రకటన చేశారు. ఈ సమావేశంలో డిప్యూటీ మేయర్ ఫాతిమా జోహ్రా, కార్పొరేటర్లు రఫీదాబేగు.. జాన్ బి, సుడా డైరెక్టర్ ఎండీ ఖాదర్బాబా, గ్రంథాలయ చైర్మన్ ఆశ్రిప్, ముస్లీం మైనార్థీ మత సంస్థల బాధ్యులు , అజీమ్, ఆరీఫ్, రషీద్, జావేద్, అబ్దుల్ రెహేమాన్, డాక్టర్ ఖీజర్ , ఆశ్రీప్, జబ్బార్, ముస్తాఫా, నాగుల్మేరా, ముఖతార్, సేవాదళ్ గౌస్, మైనారిటీ నగర అధ్యక్షలు అబ్బాస్ తదితరులు పాల్గొన్నారు.



## గడపగడపకు బిఆర్ఎస్ ప్రచారం..

- అభివృద్ధిని చూసి మళ్ళీ ఆశీర్వదించండి..
- బొట్టు పెట్టి ఓటును అభ్యర్థిస్తున్న సర్పంచ్,వైస్ ఎంపీపీ దంపతులు..

ఖమ్మం/ తల్లాడ నవంబర్ 27 (అక్షరంన్యూస్)

తల్లాడ మండలం రామానుజరం గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో గడపగడపకు బిఆర్ఎస్ పార్టీ అభివృద్ధి సంక్షేమ పథకాలను తెలియజేస్తూ కారు గుర్తుకు ఓటు వేయాలని తల్లాడ మండల వైస్ ఎంపీపీ శీలం శివపార్వతి రామంచవరం సర్పంచ్ శీలం కోటారెడ్డి దంపతుల ఆధ్వర్యంలో గడపగడపకు తిరుగుతూ బొట్టు పెడుతూ ప్రచారం నిర్వహించారు...ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బిఆర్ఎస్ ప్రభుత్వం బడుగు బలహీన వర్గాల సంక్షేమమే ధ్యేయంగా చేసిన అభివృద్ధి మీ ముందే ఉందని అభివృద్ధిని చూసి ఆశీర్వదించి మళ్ళీ ఒక్కసారి అఖండ మెజారిటీతో గెలిపించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ కిన్నెర జమలమ్మ,మాజీ ఎంపిటిసి పిల్లి కృష్ణయ్య, మాజీ ఉప సర్పంచ్ యన్నం శ్రీనివాస్ రెడ్డి, వార్డు సభ్యులు బొగుల రామకృష్ణారెడ్డి, కోడూరు సత్యనారాయణ, కోడూరు కృష్ణారావు,శీలం వెంకటరెడ్డి, చింతపట్ల వెంకటి, కిన్నెర కృష్ణ,బొగ్గుల గోపిరెడ్డి, కోటమ్మ,కవిత,లక్మి,సురమ్మ, మహిళలు బిఆర్ఎస్ కార్యకర్తలు, బిఆర్ఎస్ అభిమానులు పాల్గొన్నారు..

## బిజెపికి షాక్.. పార్టీకి గుడ్ బై చెప్పిన యువ నాయకుడు..

**బీపీ నాయక్ ను కాంగ్రెస్ పార్టీలో ఆహ్వానించిన కాంగ్రెస్ అగ్రనేత సచిన్ పైలెట్..**




ఖమ్మం/ వైరా నవంబర్ 27 (అక్షరంన్యూస్)భారతీయ జనతా పార్టీలో కీలక నేతగా కొనసాగుతూ జిల్లాలో పార్టీ బలోపేతానికి కృషిచేసిన యువ నాయకుడు బీపీ నాయక్, గత కొంతకాలంగా పార్టీలో ఏర్పడిన అనిశ్చితి వాతావరణం, పార్టీ కార్యకర్తలకు మరియు సిద్ధాంత వ్యతిరేకంగా తీసుకుంటున్న నిర్ణయాల పట్ల, బీఆర్ఎస్ పార్టీతో బహిరంగ దోస్తీ కారణంగా మనస్థాపంతో పార్టీకి గుడ్ బై చెప్పారు. సోమవారం, గాంధీభవన్ లో జాతీయ కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సభ్యులు, రాజస్థాన్ రాష్ట్ర డిప్యూటీ ముఖ్యమంత్రి సచిన్ పైలెట్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా సచిన్ పైలట్, బీపీ నాయక్ కు అభినందనలు తెలుపుతూ పార్టీ లో స్వాగతం పలికారు.

## ఎంపీ వద్దిరాజు రైతుబంధును ఆపింది కాంగ్రెస్సే..

- రైతుబంధును ఆపింది ముమ్మాటికీ కాంగ్రెస్సే...ఎంపీ రవిచంద్ర
- ఈ పథకాన్ని ఐక్యరాజ్యసమితి, సుప్రసిద్ధ శాస్త్రవేత్త స్వామినాథన్ వంటి ప్రముఖులు ప్రశంసించారు.. ఎంపీ రవిచంద్ర
- ఈ పథకాన్ని ఆపించిన కాంగ్రెస్ రైతుల నోరు కొట్టింది,మనందరి అన్నం గిన్నెను గుంజుకుంది...ఎంపీ రవిచంద్ర
- రైతుబంధు అందుకుంటున్న వారిలో కాంగ్రెస్ వాళ్లు కూడా ఉన్నారు కదా...ఎంపీ రవిచంద్ర
- ఇది ఆగిపోతే రైతులందరితో పాటు కాంగ్రెస్ వాళ్లు కూడా నష్టపోతారు కదా.. ఎంపీ రవిచంద్ర




ఖమ్మం /తల్లాడ నవంబర్ 27 (అక్షరంన్యూస్)

రైతు వ్యతిరేక కాంగ్రెసుకు రైతన్నలు,అన్ని వర్గాల ప్రజలు గట్టిగా బుద్ధి చెప్పాలి: ఎంపీ రవిచంద్ర ముఖ్యమంత్రి చంద్రశేఖర రావు ప్రవేశపెట్టి విజయవంతంగా అమలు చేస్తున్న రైతుబంధు పథకాన్ని ఆపించింది ముమ్మాటికీ కాంగ్రెస్సేనని రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర మండిపడ్డారు. గత పాలకులు దండుగ అనుకుని వదిలేసిన వ్యవసాయ రంగాన్ని ఆదుకునేందుకు, రైతుల ఆత్మహత్యలను నిలువరించేందుకు గాను రైతుబంధు పథకానికి కేసీఆర్ రూపకల్పన చేశారన్నారు. ఈ పథకం ద్వారా 10సీజన్లలో 65 లక్షల మంది రైతులకు రూ. 72 వేల కోట్ల మేర సాయమందిన విషయాన్ని ఎంపీ రవిచంద్ర ఒక ప్రకటనలో గుర్తుచేశారు. మహత్తరమైన ఈ పథకాన్ని ఐక్యరాజ్యసమితితో పాటు సుప్రసిద్ధ వ్యవసాయ శాస్త్రవేత్త స్వామినాథన్ ప్రశంసించడాన్ని ఆయన ప్రస్తావించారు. ఈ పథకం ద్వారా లబ్ధిపొందిన, పొందుతున్న వారిలో కాంగ్రెస్ వాళ్లు కూడా ఉన్నారు కదా అన్నారు. ఇది ఆగిపోతే యాసంగి పంటలతో పాటు కాంగ్రెస్ వాళ్లు కూడా నష్టపోవడం జరుగుతుందన్నారు. ఈ విధంగా కాంగ్రెస్ పార్టీ రైతన్నల నోరు కొట్టి,ప్రజల అన్నం గిన్నెను గుంజుకుందని ఎంపీ వద్దిరాజు ఆవేదన వ్యక్తంచేశారు. రైతులు బీఆర్ఎస్, మహానేత కేసీఆర్ పట్ల రోజురోజుకు అభిమానం పెంచుకుంటున్నారన్న అక్కసుతో ఎన్నికల సంఘానికి కాంగ్రెస్ ఫిర్యాదు చేశారన్నారు. విజయవంతంగా అమలవుతున్న, కొనసాగుతున్న పథకాన్ని ఆపించిన రైతు వ్యతిరేక కాంగ్రెసుకు అమూల్యమైన తమ ఓటు ద్వారా గట్టి బుద్ధి చెప్పాల్సిందిగా ఎంపీ రవిచంద్ర ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

## శ్రీ లక్ష్మీ నరసింహా స్వామి వారి సేవలో బిఆర్ఎస్ చల్మడ లచ్చన్న...!

- రుద్రంగి బ్రహ్మోత్సవాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే అభ్యర్థి చల్మెడ లక్ష్మీనరసింహారావు
- స్థానిక నాయకులు, ప్రజా ప్రతినిధులతో కలిసి స్వామివారి దర్శనం.
- మహా అన్నదాన కార్యక్రమంలో పాల్గొని, తీర్థ ప్రసాదాల స్వీకరణ.
- దర్శనం అనంతరం చల్మెడను ఘనంగా సన్మానించి, స్వామివారి చిత్రపటాన్ని అందించిన ఆలయ కమిటీ సభ్యులు.
- శ్రీ లక్ష్మీనరసింహ స్వామి వారి ఆశీస్సులు నియోజకవర్గ ప్రజలపై ఎల్లవేళలా ఉండాలని కోరుకున్నట్లు తెలిపిన చల్మెడ.



రాజన్న సిరిసిల్ల /వేములవాడ, నవంబర్ – 27 (అక్షరం న్యూస్):

రాజన్న సిరిసిల్ల జిల్లా రుద్రంగి మండల కేంద్రంలోని ప్రహ్లాద పర్వతంపై వెలసిన శ్రీ లక్ష్మీ నరసింహా స్వామి వారి బ్రహ్మోత్సవాల్లో సోమవారం బి.ఆర్.ఎస్ పార్టీ వేములవాడ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి చల్మెడ లక్ష్మీనరసింహారావు పాల్గొన్నారు. స్థానిక ఎంపీపీ గంగం స్వరూప–మహేష్, జడ్పీటీసీ గట్ల మీనయ్య, సెస్ డైరెక్టర్ ఆకుల గంగారాం, ఇతర నాయకులు, ప్రజాప్రతినిధులతో కలిసి ఆలయానికి వెళ్లిన స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా చల్మెడ మాట్లాడుతూ బ్రహ్మోత్సవాల్లో భాగంగా రెండవ రోజైన తిరునాళ్లు, జాతర వేడుకల్లో పాల్గొని స్వామివారిని దర్శించుకోవడం చాలా సంతోషంగా ఉందని, శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారి ఆశీస్సులు నియోజకవర్గ ప్రజలందరిపై ఎల్లవేళలా ఉంటూ, ప్రజలందరూ సుఖ సంతోషాలతో, పాడిపంటలతో విరాజిల్లాలని స్వామివారిని వేడుకున్నట్లు తెలిపారు. అనంతరం మహా అన్నదాన కార్యక్రమంలో పాల్గొని స్వామివారి తీర్థప్రసాదాలు స్వీకరించిన చల్మెడను ఆలయ కమిటీ సభ్యులు శాలువాలతో ఘనంగా సన్మానించి, స్వామివారి చిత్రపటాన్ని అందించారు. వారి వెంట ఆలయ కమిటీ చైర్మన్ కొమిరె శంకర్, రైతు సమన్వయ సమితి మండల అధ్యక్షుడు కెసిరెడ్డి నర్సారెడ్డి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కంటె రెడ్డి, బి.ఆర్.ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు దయ్యాల కమలాకర్, సీనియర్ నాయకులు తీగల వెంకటేశ్వరరావు తో పాటు స్థానిక ప్రజా ప్రతినిధులు నాయకులు, కార్యకర్తలు ఆలయ కమిటీ సభ్యులు తదితరులు ఉన్నారు.

## స్వేచ్ఛగా ఓటు హక్కును వినియోగించుకునేల పూర్తి స్థాయిలో భద్రత ఏర్పాట్లు...!

- రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో పూర్తి స్థాయిలో జిల్లాకు చేరుకున్న కేంద్ర సాయుధ పోలీసు బలగాలు..
- జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్



**రాజన్న సిరిసిల్ల /వేములవాడ, నవంబర్ – 27 (అక్షరం న్యూస్):**

అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో జిల్లలో ప్రశాంత వాతావరణంలో ఎన్నికల నిర్వహణకు జిల్లా పోలీసు సిబ్బందికి సహాయంగా 06 బి ఎస్ ఎఫ్ కంపెనీల కేంద్ర సాయుధ పోలీసు బలగాలు జిల్లాకి రావడం జరిగింది. ఈ సందర్భంగా వేములవాడ సబ్ డివిసన్ కి కేటాయించిన బి ఎస్ ఎఫ్ కంపెనీ అధికారులతొ , సిబ్బందితో ఎన్నికల సమయ%శీ%లో నిర్వహించాల్సిన విధులపై ఎస్పీ వేములవాడ పట్టణంలోని శ్రీనివాస ఫంక్షన్ హాల్ లో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ...రాబోయే అసెంబ్లీ ఎన్నికలకు సంబంధించిన అన్ని విధుల్లో కేంద్ర బలగాలు జిల్లా పోలీసులతో కలిసి ఎన్నికల ముందు, పోలింగ్ రోజు, ఎన్నికల తరువాత ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా నియంత్రించడమే లక్ష్యంగా పనిచేయడం జరుగుతుందన్నారు. కేంద్రం సాయుధ బలగాలు ను క్రిటికల్ పోలింగ్ స్టేషన్ లలో, రూట్ బందోబస్త్, స్ట్రాంగ్ రూమ్, మరియు మరియు కీలకమైన పాయింట్ల వద్ద సెంట్రల్ ఫోర్స్ సిబ్బందిని ఉంచడం జరుగుతుంది అన్నారు. అలాగే చెక్ పోస్ట్ దగ్గర పటిష్ట నిఘా ఏర్పాటు చేసి ముమ్మరంగా వాహన తనిఖీలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. జిల్లా పోలీస్ అధికారులతో సమన్వయం చేసుకుంటూ ఎలాంటి గొడవ లేకుండా ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించడానికి ప్రతి అధికారి కృషి చేసి ఎన్నికల విజయవంతం చేయాలని అన్నారు. సమస్యాత్మక గ్రామాలపై ప్రత్యేక దృష్టి సారించి ఫ్లాగ్ మార్చ్, రూట్ మార్చ్ నిర్వహిస్తూ ప్రజలకు భద్రత భావాన్ని కలిగించాలని అన్నారు. ఎన్నికల పరంగా మరియు సదుపాయాల పరంగా ఎలాంటి సమస్యలు ఉన్న అధికారులకు తెలియజేయాలని సూచించారు. ఈసందర్భంగా ఎస్పి వేములవాడ సబ్ డివిసన్ పరిధిలో ఉన్న పోలింగ్ స్టేషన్ వివరాలు, చెక్ పోస్ట్ లు, జిల్లా యొక్క భౌగోళిక పరిస్థితుల గురించి బి ఎస్ ఎఫ్అధికారులకు ఎస్పీ వివరిం చారు. ఈ సమావేశం లో వేములవాడ డిఎస్పీ నాగేంద్రచారి,సి.ఐ కరుణాకర్, ఎస్.ఐ రమేష్,బి ఎస్ ఎఫ్ కమాండెంట్, బి ఎస్ ఎఫ్ అధికారులు,సిబ్బంది పాల్గొన్నారు..

## ఎమ్మెల్యే అభ్యర్థి చల్మెడ లక్ష్మీ నరసింహా రావు సతీమణి ఇంటింటి ప్రచారం...!

- అడుగడుగునా జననీరాజనం మధ్య కొనసాగిన ప్రచార పర్వం.
- కారు గుర్తుకే ఓటు వేయాలి...చల్మెడనే గెలిపించాలి అంటూ ప్రచారం నిర్వహించిన చల్మెడ సునీల.
- వందలాదిగా తరలివచ్చిన మహిళ సోదరీమణులు.



రాజన్న సిరిసిల్ల /వేములవాడ, నవంబర్ - 27 (అక్షరం న్యూస్):

బి.ఆర్.ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి చల్మెడ లక్ష్మీ నరసింహా రావు స్వగ్రామమైన కోనరావుపేట మండలం మల్కపేటలో సోమవారం లక్ష్మీ నరసింహా రావు సతీమణి సునీల ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ప్రచారంలో భాగంగా స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు, మహిళ సోదరీమణులతో కలిసి ఇంటింటికి వెళ్లిన ఆమె మహిళలకు బొట్టు పెట్టి, బి.ఆర్.ఎస్ పార్టీ మేనిఫెస్టోను , ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను వివరిస్తూ, మళ్ళీ ఒకసారి కారు గుర్తుపై ఓటు వేయాలని, సీఎం కేసీఆర్ ను మూడోసారి ముఖ్యమంత్రిని చేసుకోవాలని సూచించారు. అట్లాగే ఈ గ్రామ బిడ్డగా సేవ చేయాలనే లక్ష్యంతో, అభివృద్ధి చేయాలనే ఆశయంతో ముందుకు వస్తున్న లక్ష్మీ నరసింహా రావును భారీ మెజారిటీతో గెలిపించుకోవాలని, ఆయన గెలుపు మన ఊరికి ఎంతో గర్వకారణంగా ఉంటుందని, అన్నారు. ఈ గ్రామ బిడ్డగా లక్ష్మీ నరసింహా రావు గ్రామంలో ఇప్పటికే ఎన్నో సేవ కార్యక్రమాలు చేశాడని, ఎంతోమందిని ఆపదలో ఆదుకున్నాడని, ఈ మధ్యకాలంలోనే సొంత ఖర్చుతో అత్యాధునిక హంగులతో పాఠశాల నిర్మించడం జరిగిందని, గుట్టపై రామాలయ నిర్మాణానికి శ్రీకారం చుట్టారని, రాబోయే రోజుల్లో మరిన్ని అభివృద్ధి పనులు చేసేందుకు సిద్ధంగా ఉన్నారని, అందుకే లక్ష్మీ నరసింహా రావుకు ఒక్కసారి అవకాశం ఇచ్చి, ఆశీర్వదిస్తే ఈ గ్రామంతో పాటు నియోజకవర్గం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుందని అన్నారు. ఇదిలా ఉండగా ప్రచారంలో భాగంగా గ్రామానికి వెళ్లిన సునీలకు అడుగడుగునా గ్రామస్తులు జననీరాజనాలు పలికారు. ప్రచారం మొదలయినప్పటి నుండి చివరి వరకు సుమారు 500మంది మహిళలు ఆమె వెంటే ఉంటూ చల్మెడ గెలుపునకు కృషి చేయాలని గ్రామస్తులను కోరారు. సునీల రాకతో మల్కపేటలో పండగ వాతావరణం, కార్తీక శోభ సంతరించుకుంది. వారి వెంట గ్రామ సర్పంచ్ ఆరె లత-మహేందర్, ఎంపీపీ చంద్రయ్య గౌడ్, బి.ఆర్.ఎస్ పార్టీ మహిళ విభాగం మండల అధ్యక్షురాలు చీటి సంధ్య, ఉప సర్పంచ్, పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు, రైతు సమన్వయ సమితి అధ్యక్షుడితో పాటు స్థానిక యువకులు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి రాందాస్ నాయక్ గెలుపు ఖాయం..

- కాంగ్రెస్ ఎన్నికల ప్రచారంలో రాందాస్ నాయక్ కు ఘన స్వాగతం..





ఖమ్మం /తల్లాడ ఏన్కూర్ నవంబర్ 27 (అక్షరంన్యూస్)

కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రచారంలో భాగంగా సోమవారం ఏన్కూర్ మండలంలోని శ్రీరాంపురం తండా , సూర్య తండా మరియు పలు గ్రామాల్లో జరిగిన కాంగ్రెస్ ఎన్నికల ప్రచారంలో వైరా నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మాలోత్ రాందాస్ నాయకులకు పార్టీ శ్రేణులు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఈ గ్రామాల్లోని మహిళలు పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున తరలి వచ్చి జై కాంగ్రెస్ నినాదాలు చేస్తూ చేతి గుర్తుకు మా ఓటు అంటూ అభ్యర్థి రాందాస్ నాయక్ కు మహిళలు తిలకం దిద్ది స్వాగతం పలుకుతున్నారు. ఈ సందర్భంగా రాందాస్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన 6 గ్యారంటీ పథకాలు ఇంకా ఇంకా అనేకమైనటువంటి పథకాలు ప్రజల కు అందాలంటే తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకురావాలని కోరారు. అదేవిధంగా వైరా నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా తాము గెలిపిస్తే తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి కాంగ్రెస్ పార్టీ అయ్యేందుకు తాము కూడా అందులో భాగమే మీ అందరి ఆశీస్సులతో నన్ను అసెంబ్లీకి పంపాలని కోరారు.

## యస్.బి.ఐ.టి.లో ప్రారంభమైన 21 రోజుల ఎ. డబ్లు. యస్. ట్రైనింగ్ ప్రోగ్రాం..

ఖమ్మం/ తల్లాడ నవంబర్ 27 (అక్షరంన్యూస్)



తమ కళాశాలలో ఇంజనీరింగ్ విద్యనభ్యసిస్తున్న ప్రతీ విద్యార్థి ప్లేస్మెంట్ సాధించటమే తమ లక్ష్యమని, దీనిలో భాగంగా పలు కంపెనీలతో వివిధ అంశాలలో శిక్షణా కార్యక్రమాలను నిర్వహిస్తునట్లు యస్.బి.ఐ.టి. ఇంజనీరింగ్ కళాశాల చైర్మన్ గుండాల తెలిపారు. తమిళనాడు ఐసీటీ అకాడమీ సౌజన్యంతో సేపాల్ కంపెనీ యస్.బి.ఐ.టి. ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థులకు నిర్వహిస్తున్న సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ఫర్ యూత్ ఎంపవర్మెంట్ లో భాగంగా 21 రోజుల ఎ.డబ్లు.యస్. ట్రైనింగ్ కార్యక్రమాన్ని ఆయన జ్యోతి ప్రజ్వలన గావించి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటువంటి శిక్షణా కార్యక్రమాల వల్లనే గత విద్యా సంవత్సరంలో రికార్డు స్థాయిలో 290 పైగా ప్లేస్మెంట్లు సాధించినట్లు తెలిపారు. తమిళనాడుకు చెందిన ఐసిటీ కంపెనీతో ఒప్పందం కుదుర్చుకుని ఇటువంటి కార్యక్రమాలు ప్రారంభించింది మొట్టమొదటి తమ కళాశాలేనని పేర్కొన్నారు. విద్యార్థులు వారి వ్యక్తిగత సబ్జెక్టులను పూర్తి చేస్తూనే ఇటువంటి కార్యక్రమాలను ఉపయోగించు కోవాలని సూచించారు. తద్వారా ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డా" జి. ధాత్రి మాట్లాడుతూ మన దేశంలో మొత్తం 3,400 మంది విద్యార్థులకు ఎ.డబ్లు.యస్., పవర్ బి.ఐ. మరియు 'సాఫ్ట్ స్కిల్స్ అంశాలలో శిక్షణ ఇవ్వడానికి పేపాల్ ముందుకు రావడం జరిగింది. దీనిలో భాగంగా తెలంగాణా రాష్ట్రంలో మొట్టమొదటి శిక్షణా కార్యక్రమాన్ని యస్.బి.ఐ.టి. ప్రారంబించారు. అని ఈ కార్యక్రమంలో తెలిపారు.అనంతరం ఐసీటీ అకాడమీ అసిస్టెంట్ జనరల్ మేనేజర్ ఎన్. అమర్నాద్ మాట్లాడుతూ ఎ.డబ్లుయస్ క్లవుడ్ ప్రాక్టీషనల్ సర్వీసెస్ అవకాశాల గురించి మాట్లాడారు. దీనిపై 21 రోజుల పాటు జరిగే ఈ శిక్షణా కార్యక్రమాం వినియోగించుకోవాలని సూచించారు. అనంతరం ఇచ్చే సర్టిఫికెట్ ప్లేస్మెంట్ సాధించేందుకు ఉపయోగంగా ఉంటుందన్నారు. విద్యార్థులు ప్రతీరోజు విధిగా హాజరై ఈ కార్యక్రమాన్ని వినియోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఐసిటీ అకాడమీ తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ స్టేట్ హెడ్ బి.గోపాల్, ఐసిటీ అకాడమీ రిలేషన్ షిప్ మేనేజర్ యస్.కె. గౌస్పషా, ప్రాజెక్ట్ కోఆర్డినేట్ బి. దినేష్, -కళాశాల ప్రిన్సిపల్ డా" జి. రాజ్ కుమార్, వైస్ ప్రిన్సిపల్ డా" అమిత్ బింధాజ్, ఎకడమిక్ డైరెక్టర్స్, గంధం శ్రీనివాసరావు, డా" ఎ.వి.వి. శివ ప్రసాద్, జి. ప్రవీణ్ కుమార్, డా" జె. రవీంద్రబాబు, డా"యస్. శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## ఇల్లందులో జరిగిన పొంగులేటి సభకు భారీగా తరలి వెళ్లిన కాంగ్రెస్ శ్రేణులు...



ఖమ్మం/తల్లాడ నవంబర్ 27 (అక్షరంన్యూస్)

ఇల్లందు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కోరం కనకయ్య విజయాన్ని కాంక్షిస్తూ మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్న సభకు కామేపల్లి మండలం నుండి డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్, జిల్లా కాంగ్రెస్ నాయకులు ఏపూరి మహేందర్, మండల కాంగ్రెస్ అధ్యక్షులు గింజల నర్సిరెడ్డి ఆధ్వర్యంలో దాదాపు 1500 మోటార్ సైకిళ్ల తో భారీ ర్యాలీగా కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఇల్లందుకు తరలి వెళ్లారు. ఈ సందర్భంగా మల్లి బాబు యాదవ్ మాట్లాడుతూ కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణ నేడు దొరల పాలు అయిందని, తెలంగాణ రాక ముందు ఎన్నో వాగ్దానాలు మాయ మాటలు చెప్పి మోసం చేసిన కెసిఆర్ గద్దె దించాలని, తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్ కు గెలుపును ఇవ్వాల్సిందిగా, కోరం కనకయ్యను గెలిపించాల్సిందిగా విజ్ఞప్తి చేశారు . కెసిఆర్ పాలనలో ఇంటికి ఒక ఉద్యోగం, దళితులకు మూడెకరాల భూమి, నిరుపేదలకు డబుల్ బెడ్ రూమ్ ఇల్లు, పోడు భూములకు హక్కు పట్టాలు ఎటు పోయినవని, మళ్లీ ఇందిరమ్మ రాజ్యం రావాలంటే, ఆరు గ్యారెంటీ ల పథకం అమలు కావాలంటే కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని పలువురు పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు

షేక్ ఫతే మహమ్మద్, ఎంపీటీసీ జగన్నాథ రెడ్డి, నల్లమోతు లక్ష్మయ్య, దమ్మాలపాటి సత్యం పిట్ట శ్రీను, మాజీ ఎంపీపీ లక్ష్మణ్ నాయక్, భానోత్ నరసింహ నాయక్, గుజ్జర్లపూడి రాంబాబు,

బండి నరసింహారావు రాయల లక్ష్మయ్య అప్పన పిచ్చయ్య మేకపోతుల మహేష్ దొడ్డ వేణు,

ఇట్ట శ్రీను, గోవింద్రాల ఎంపిటిసి లక్ష్మీనారాయణ, సరిరాం నాయక్, ఎంపీటీసీ గబ్రు నాయక్ ఎంపీటీసీలు సర్పంచులు, కాంగ్రెస్ పార్టీ సానుభూతిపరులు కార్యకర్తలు భారీ ఎత్తున పాల్గొన్నారు.

## పేద ప్రజల తరపున పోరాడే సిపిఐ (ఎం)కు ఓట్లు వేయండి..

- బోడేపుడి వారసుడు భూక్యా వీరభద్రంను గెలిపించండి ..
- సిపిఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు బొంతు రాంబాబు




ఖమ్మం/ వైరా నవంబర్ 27 (అక్షరంన్యూస్)

ఎల్లప్పుడూ రైతులు, పేద ప్రజలు, వ్యాపారులకు అండగా ఉంటున్న సిపిఐ(ఎం)కు ఓటు వేయాలని, నిరంతరం ప్రజల మధ్య ఉంటూ పేద ప్రజల కోసం పోరాడుతున్న బోడేపుడి వారసుడు భూక్యా వీరభద్రంను గెలిపించాలని సిపిఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు బొంతు రాంబాబు కోరారు. సోమవారం వైరా మున్సిపాలిటీ పరిధిలోని దిద్దుపుడి, పల్లిపాడు, ఇందిరా నగర్, పాత తండ, ఎండిఓ ఆఫీసు రోడ్, రెచర్ల బజార్, సుందరయ్య నగర్ ప్రాంతాలలో వైరా అసెంబ్లీ సిపిఐ(ఎం) అభ్యర్థి భూక్యా వీరభద్రం విస్తృతంగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన పలు సభలలో బొంతు రాంబాబు మాట్లాడుతూ ప్రజల సమస్యల గురించి మాట్లాడే వారికి, ప్రభుత్వాలను నిలదీసే వారికి, అబివృద్ధి కోసం ప్రభుత్వాలను ప్రశ్నించే వారికి ఓటు వేయాలని కోరారు. సిపిఐ(ఎం) పార్టీ ఎమ్మెల్యేలుగా పనిచేసిన రజబలీ, బోడేపుడి, తమ్మినేని, కట్టా నీతి, నిజాయితీతో ఆదర్శవంతమైన పరిపాలన అందించారని, రైతులు, కూలీలు వ్యాపారులు, పేద ప్రజల కోసం ప్రభుత్వాలతో పోరాడి సమస్యలను పరిష్కరించే వారిని గుర్తు చేశారు. వైరా నియోజకవర్గంలో మూడుసార్లు గెలిచిన ఎమ్మెల్యేలు గెలిపించిన ప్రజలను మోసం చేసి

ఒకే కారు ఎక్కి తిరుగుతున్నారని ఎద్దేవా చేశారు. ఇప్పుడు గెలిచే వాళ్ళు ఎవరైనా సరే మళ్ళీ కారు ఎక్కె ప్రమాదం ఉందని తెలిపారు. భూక్యా వీరభద్రానికి పోరాట చరిత్ర ఉందని, పోడు పోరాటంలో ఆరు నెలలు జైలు శిక్ష అనుభవించినా పోరాటం ఆపలేని, వామపక్ష అభిమానులు, లౌకిక, ప్రజాస్వామ్య వాదులు, వ్యాపారులు, ప్రజలు ఆలోచించాలని, నీతివంతమైన పరిపాలన అందించటానికి, పాలకవర్గం చేసే తప్పులను ప్రశ్నించడానికి సుత్తి కొడవలి నక్షత్రం గుర్తుకు ఓటు వేసి గెలిపించాలన్నారు. జిల్లా అభివృద్ధి కోసం పోరాడి సాగునీటి ప్రాజెక్టులు సాధించిన కమ్యూనిస్టులకు ఓట్లు వేసి గెలిపిస్తే ప్రభుత్వంతో మాట్లాడి కుదరక పోతే పోట్లాడి సమస్యలు పరిష్కరిస్తామని, స్థిరమైన అభివృద్ధి సాధిస్తామని అన్నారు. పార్టీలు పిరాయించిన వాళ్ళకు ఓటేద్దామా ? గెలిచిన, ఓడిన సిపిఐ(ఎం) పార్టీలోనే ఉన్న అభ్యర్థికి ఓటేద్దామా అని చైతన్యవంతమైన వైరా ప్రజలు ఆలోచించాలని కోరారు. ప్రజా సమస్యల గురించి ప్రభుత్వాన్ని ప్రశ్నించే ధైర్యం, దమ్ము సిపిఐ(ఎం) పార్టీకి మాత్రమే ఉందని తెలిపారు. భూక్యా వీరభద్రం పార్టీ ఫిరాయించడని, ఎమ్మెల్యే గిరిని అమ్ముకోడని, ప్రలోభాలకు లొంగడని, పైరవీలు చేయడని హామీ ఇచ్చారు. చైతన్యవంతమైన వైరా ప్రజలు, వ్యాపారస్తులు ఆలోచించాలని, సుత్తి కొడవలి నక్షత్రం గుర్తు పైన ఓట్లు వేయాలని, భూక్యా వీరభద్రం ను గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. అభ్యర్థి భూక్యా వీరభద్రం మాట్లాడుతూ ప్రజా ఉద్యమాల్లో పనిచేస్తున్న తనను గెలిపిస్తే ప్రజల సమస్యల పరిష్కారానికి అసెంబ్లీలో పేద ప్రజా గొంతుక అవుతానని, బోడేపుడి వారసుడిగా నిజాయితీగా పని చేస్తానని, ఆదర్శవంతమైన పరిపాలన అందిస్తానని, అన్నివర్గాల ప్రజల సమస్యల పరిష్కారానికి కోసం కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు బుర్రి ప్రసాద్, జిల్లా కమిటీ సభ్యులు పారుపల్లి ఝాన్సీ, వైరా పట్టణ కార్యదర్శి సుంకర సుధాకర్, చింతనిప్పు చలపతిరావు, బోడపట్ల రవీందర్, బొంతు సమత, గుడిమెట్ల రజిత, భూక్యా విజయ, బాజోజు రమణ, రాచబంటి బత్తిరన్న, కొంగర సుధాకర్, పైడిపల్లి సాంబశివరావు, సంక్రాంతి నరసయ్య, గుడిమెట్ల మోహనరావు, గుమ్మా నరసింహారావు, మాడపాటి మల్లికార్జున్, పారుపల్లి శ్రీనాథ్ బాబు, కొత్త సీతారామయ్య, దామా వెంకటేశ్వర్లు, ఏరువు నరసింహారావు, అబ్బూరి సైదులు, షేక్ జాని, తాటి ఏసు, కొత్త నాగేశ్వరరావు, సంక్రాంతి చంద్రశేఖర్, కురుగుంట్ల శ్రీనివాసరావు, ఓర్సు సీతారాములు, ఎనమద్ది రామకృష్ణ, వడ్లమూడి మధు, రుద్రాక్షుల నరసింహచారి, బైరవ వెంకటేశ్వర్లు, దేవబత్తిని లక్ష్మీతులసి తదితరులు పాల్గొన్నారు.

## శంకరన్న నీ గెలుపును ఆపేదెవరన్న...

- అన్నా నీ వెంటే మేమన్నా...
- బిఆర్ఎస్ ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు అన్నెపాక వెంకన్న...



మహబూబాబాద్/కేసముద్రం/నవంబర్ 27/అక్షరం న్యూస్:-మానుకోట లో శంకరన్న గెలుపును ఆపేదెవరు,అన్నా నీ వెంటే మేమన్నా ఎమ్మెల్యే భానోత్ శంకర్ నాయక్ గెలుపు ఖరారయిందని బీఆర్ఎస్ ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు అన్నెపాక వెంకన్న అన్నారు. ఈ సందర్భంగా ఆదివారం నాడు పత్రిక ప్రకటన విడుదల చేసి మాట్లాడారు..బీఆర్ఎస్ ప్రభుత్వ పాలనలో అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి పేదల జీవితాలలో వెలుగులు నింపిన నాయకుడు సీఎం కేసీఆర్ అని అన్నారు. కళ్యణ లక్ష్మీ,షాదీముబారక్,రైతుబంధు,రైతు బీమా వంటి సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి దేశానికే దిక్చూచిగా నిలిచాయన్నారు. దళిత బంధు ప్రవేశపెట్టి దళితుల జీవితాలలో వెలుగులు నింపిన మహానేత సిఎం కేసీఆర్ అని కొనియాడారు. అదేవిధంగా మానుకోట జిల్లాను అన్ని విధాలుగా అభివృద్ధి పరిచిన ఘనత ఎమ్మెల్యే శంకర్ నాయక్ కే దక్కుతుందన్నారు. పనిచేసే ప్రభుత్వానికి ప్రజలు పట్టం కట్టాలని సీఎం కేసీఆర్ తోనే తెలంగాణ అభివృద్ధి సాధ్యమన్నారు. తెలంగాణ రాకముందు గ్రామాలు ఎట్లుండే ఇప్పుడు ఎలా ఉన్నాయో ప్రజలు ఆలోచించాలన్నారు. ప్రతి ఇంటికి తాగునీటిని అందిస్తున్న ఘనత సీఎం కేసీఆర్ కే దక్కుతుందన్నారు. రైతుబంధు ద్వారా రైతులకు భరోసాను కల్పిస్తున్న బిఆర్ఎస్ ప్రభుత్వాన్ని ఆదరించాలన్నారు. రైతు ఏ కారణం చేతనైనా మృతి చెందితే రైతు బీమా కింద ఐదు లక్షలు అందిస్తున్న ఘనత బిఆర్ఎస్ ప్రభుత్వానికి దక్కుతుందన్నారు. సీఎం కేసీఆర్ ప్రాజెక్టుల ద్వారా విప్లవాత్మక నిర్ణయాలు తీసుకుంటూ రైతులకు సంవత్సరానికి రెండు పంటలు పండే విధంగా చర్యలు చేపట్టారన్నారు. సీఎం కేసీఆర్ సారధ్యంలోని బిఆర్ఎస్ ప్రభుత్వం ప్రస్తుతం రైతులకు ఎకరాకు పదివేలు ఇస్తుండగా ఎన్నికల అనంతరం దాన్ని 16 వేలకు పెంచుతున్నట్లు తెలిపారు. అలాగే కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ పథకం క్రింద రెండు లక్షలు,రూ. 400 కే గ్యాస్ సిలిండర్,సౌభాగ్య లక్ష్మి పథకం కింద పేద మహిళలకు రూ. 3 వేలు,దివ్యాంగులకు నెలకు రూ. 6 వేలు,తెల్ల రేషన్ కార్డుదారులకు సన్నబియ్యం,కుటుంబానికి 5 లక్షల బీమా కల్పిస్తున్నట్లు వెల్లడించారు. 74 సంవత్సరాలు పరిపాలించిన కాంగ్రెస్ పార్టీ ఏం అభివృద్ధి చేసిందని నిలదీశారు. మూడు గంటల కరెంటు చాలని 24 గంటల కరెంటు వద్దని అనడం సిగ్గుచేటన్నారు. కాంగ్రెస్ అభ్యర్థి అక్రమంగా సంపాదించిన పైసలతో ఓటర్లను కొనుక్కోవాలని చూస్తున్నాడని అన్నారు. ప్రజలందరూ కారు గుర్తుకు ఓటు వేసి మానుకోట బీఆర్ఎస్ అభ్యర్థి బానోత్ శంకర్ నాయక్ ను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఈ సందర్భంగా ఆయన కోరారు...

## చల్లా గెలుపు ఖాయం...

### పరకాలలో బీఆర్ఎస్ హ్యాట్రిక్ పక్కా..



హనుమకొండ / పరకాల/ నవంబర్ 27, అక్షరం న్యూస్.

కాంగ్రెస్కు ఓటేస్తే మళ్లీ బావుల దగ్గర కరెంట్ కోసం కాపు కాచే రోజులు వస్తాయని పరకాల బిఆర్ఎస్ అభ్యర్థి,ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి సతీమణి చల్లా జ్యోతి అన్నారు. సోమవారం పరకాల పట్టణంలోని 4, 19, 22 వార్డులలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. పరకాల పట్టన మహిళలు జ్యోతికి మంగళ హారతులతో డప్పు చప్పుళ్ళతో ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా జ్యోతి మాట్లాడుతూ రైతుల సంక్షేమానికి పాటుపడుతున్న బీఆర్ఎస్ ప్రభుత్వాని రైతులు సంపూర్ణ మద్దతు ఇవ్వాలని కోరారు. కాంగ్రెస్ పార్టీకి ఓటేస్తే రైతుల బతుకులు ఆగమవుతాయి. తెలంగాణ ప్రభుత్వంలో రైతులు 24 గంటల కరెంట్తో మంచిగా పంటలు పండించుకుంటున్నారని అన్నారు. కాంగ్రెస్ వస్తే ధరణిని ఎత్తేస్తమంటున్నారని, మళ్లీ పాత రెవెన్యూ వ్యవస్తను తీసుకువచ్చి రైతులను, ప్రజలను ఆఫీసుల చుట్టూ తిప్పుతరాని మండిపడ్డారు. మంచి చేస్తున్న తెలంగాణ ప్రభుత్వానికే అండగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో పట్టణ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, మహిళలు, యువకులు, తదితరులు పాల్గొన్నారు.

## ఖమ్మంలో ధనస్వామ్యని ఓడించండి.. ప్రజాస్వామ్యాన్ని గెలిపించండి..

- సీపీఎం అభ్యర్థి యర్రా.శ్రీకాంత్ పిలుపు.
- ప్రచారంలో దూసుకుపోతున్న యర్రా.శ్రీకాంత్, నియోజకవర్గ వ్యాప్తంగా విస్తృతంగా ప్రచారం..



ఖమ్మం/ తల్లాడ నవంబర్ 27 (అక్షరంన్యూస్)

ఖమ్మంలో ధనస్వామ్యని ఓడించండి ప్రజాస్వామ్యాన్ని గెలిపించండని సీపీఎం అభ్యర్థి యర్రా శ్రీకాంత్ ప్రజలకు పిలుపునిచ్చారు.ఖమ్మం నియోజకవర్గ వ్యాప్తంగా వివిధ డివిజన్లలో సీపీఎం అభ్యర్థి యర్రా.శ్రీకాంత్ ప్రజలకు అభివాదం చేస్తూ ఇంటింటికీ ప్రచార కార్యక్రమం నిర్వహిస్తు ప్రచారంలో దూసుకుపోతున్నాడు. సీపీఎం కార్యకర్తలు పూలమాలలతో పూలువేసి ఘన స్వాగతం పలికారు.ఈ సందర్భంగా యర్రా.శ్రీకాంత్ మాట్లాడుతూ బి.ఆర్.యస్,కాంగ్రెస్ అభ్యర్థులు ఓటమి భయంతో ప్రజలకు ఓటుకి నోటు ఇచ్చి అక్రమ మార్గంలో గెలవాలని చూస్తున్నారని ఆయన ఆరోపించారు.ఖమ్మంలో సీపీఎం అధ్వర్యంలో నిరంతరం ప్రజలను అంటిపెట్టుకొని పోరాడింది సీపీఎం అన్ని, టూ టౌన్ లో మామిళ్ళగుడెం అండర్ రైల్వే బ్రిడ్జి, కొత్త బస్టాండ్ అవినీతి, రోడ్లు, డ్రైనేజీ అనేక రకాల సమస్యలపై నిరంతరం పోరాడింది సీపీఎం అన్ని అన్నారు.ఖమ్మంలో రెండు కార్పొరేట్ శక్తులు ఎన్నికలలో డబ్బుతో గెలవాలని చూస్తున్నారని, వారు ఎప్పుడైన ప్రజా సమస్యలపై పోరాడేరా అన్ని ప్రజలు ఆలోచించి నిత్యం ప్రజల కోసం కార్మికుల కోసం పనిచేస్తున్న నన్ను గెలిపించాలని కోరారు.నేను సామాన్యుడిని అన్ని గత 35 సంవత్సరాలుగా కార్మిక ఉద్యమంలో వారి సమస్యలపై పోరాడుతూ,ఎప్పుడు ఎవరికి ఏ సమస్య వచ్చినా నేను మీకు అందుబాటులో ఉంటానని తెలియజేశారు.గత నలభై ఐదు సంవత్సరాల నుంచి సిపిఎం పార్టీలో ఉంటూనే అనేక పోరాటాలు ప్రజల సమస్యల కోసం కృషి చేశానని తెలిపారు.మీరందరూ నాకు ఓట్లు వేసి గెలిపించగలరని ప్రజలను కోరారు.ఖమ్మంలో ప్రశ్నించే గొంతుక సీపీఎంకే ఓట్టేయండి అన్ని ఆయన పిలుపునిచ్చారు.ఏనాడూ ప్రజా సమస్యలపై స్పందించని, పోరాడని బి.ఆర్.యస్,కాంగ్రెస్ అభ్యర్థులు ఎన్నికలలో డబ్బుతో అక్రమ మార్గంలో గెలవాలని చూస్తున్నారని, ప్రజలను ప్రలోభాలకు గురిచేయకుండ నాపై గెలిచే దమ్ము బి.ఆర్.యస్,కాంగ్రెస్ అభ్యర్థులకు ఉందా అన్ని సీపీఎం అభ్యర్థి యర్రా.శ్రీకాంత్ ప్రత్యర్థులకు సవాల్ విసిరారు. ఈ కార్యక్రమలలో ఖమ్మం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు వై.విక్రమ్, జిల్లా నాయకులు యర్రా.శ్రీనివాసరావు, మీర,వన్ టౌన్ కార్యదర్శి జబ్బార్, హవేలీ కార్యదర్శి డి.తిరుపతిరావు, రఘునాదపాలెం మండల కార్యదర్శి యస్.నవీన్ రెడ్డి,త్రి టౌన్ కార్యదర్శి భూక్యా శ్రీను, టూ టౌన్ కార్యదర్శి బోడపట్ల. సుదర్శన్, అర్బన్ కార్యదర్శి ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

## రిటర్నింగ్ అధికారి అరుణశ్రీ ఆధ్వర్యంలో వీడియో ప్రతినిధులచే ప్రెస్ కాన్ఫరెన్స్



జ్యోతి నగర్ నవంబర్ 27 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

23-రామగుండం నియోజవర్గ పరిధిలోని రిటర్నింగ్ కార్యాలయంలో సోమవారం జరిగిన విలేకరుల సమావేశంలోరిటర్నింగ్ అధికారి అరుణశ్రీలి మాట్లాడుతూ నియోజకవర్గ పరిధిలోని పోలింగ్ కేంద్రాల సంఖ్య, వాటి పరిధిలోని ఓటర్ల సంఖ్య పట్టికను తెలియజేయవలసిందిగా ప్రతినిధులు ప్రతిపాదించాలని తెలియజేశారు.సి-విజిల్ పోర్టల్ లో వచ్చిన ఫిర్యాదుల వివరాలను-తక్షణ చర్యలు, నామినేషన్ అభ్యర్థులకు వ్యయ పట్టిక నమోదు ప్రక్రియ సమర్ధవంతంగా,పారదర్శకంగా నిర్వహిస్తున్నామని మీడియా ప్రతినిధులకు వివరాలు తెలియజేయడం జరిగింది. నామినేషన్ అభ్యర్థుల క్రిమినల్ కేసులు,ఇతర వివరాల కోసంఈసీఐ కేవైసీ పోర్టల్ ద్వారా వివరాలు పొందవలసిందిగా మీడియా ప్రతినిధులకు వివరణ ఇవ్వడం జరిగిందని తెలిపారు.నియోజకవర్గ పరిధిలోని ఎన్నికల నియమావళి ఉల్లంఘన ప్రకారం ఆధారాలు లేని నగదు,ఇతర సామాగ్రిలను జప్తు చేసిన వివరాలను మొత్తాన్ని వివరాలు తెలపడం జరిగిందనీ అన్నారు.నవంబర్ 28 మంగళవారం రోజు సాయంత్రం 5 గంటలకు ప్రచార సమయం ముగిసిందని అనంతరం నవంబర్ 30 గురువారం సాయంత్రం 5 గంటల వరకు సైలెన్స్ పీరియడ్ అని, ఈ సమయంలో ఎలాంటి ప్రచారాలు అసంఘిక కార్యక్రమం జరిగినచ్చి వెంటనే సి విజిల్ పోర్టల్ లో ఫిర్యాదు చేసి తమ సహకరం అందించాలని ప్రతినిధులను కోరారు.పోలింగ్ కేంద్రాల యందు మౌలిక వసతులు,భద్రత పోలీస్, సి.ఆర్.పి.ఎఫ్. బలగాలు ఏర్పాటు చేయడం జరిగిందని, ఈవిఎం మిషన్ల తరలింపు,పూర్తి పోలింగ్ ప్రక్రియ సజావుగా జరిగేలా అన్ని ఏర్పాట్లు చేసామని తెలియజేస్తూ మీడియా ప్రతినిధుల యొక్క సందేహాలపై స్పష్టత ఇస్తూ ప్రెస్ కాన్ఫరెన్స్ నిర్వహించారుఈ ప్రెస్ కౌంటింగ్ సమావేశంలో లిరామగుండం రిటర్నింగ్ అధికారి అరుణశ్రీ, ఏ ఆర్ ఓ కుమారస్వామి,సహాయ వ్యయ పరిశీలకులు అశోక్ కుమార్,కంట్రోల్ రూమ్ నోడల్ అధికారి తిరుపతి,మీడియా అండ్ కమ్యూనికేషన్ ప్లాన్ నోడల్ అధికారి రజిని, ఎలక్ట్రానిక్ మీడియా,పత్రిక ప్రతినిధులు పాల్గొన్నారు

## కాంగ్రెస్ మండల మహిళ కన్వీనర్ గరిగె రాధ నియామకం



రాజన్న సిరిసిల్ల జిల్లా /ఎల్లారెడ్డిపేట్ /అక్షరం న్యూస్ /నవంబర్ :27

కాంగ్రెస్ పార్టీ మండల మహిళా కన్వీనర్ గా గరిగే రాధ నియమితులయ్యారు. సోమవారం కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో గుండారం గ్రామానికి చెందిన గరిగే రాదా ను మండల అధ్యక్షులు సద్ధి లక్ష్మారెడ్డి ప్రకటించారు. గుండారం గ్రామానికి చెందిన గరిగే రాదా వార్డు సభ్యులు గా కొనసాగుతున్నారు . అంతేకాకుండా దేవాలయాల్లో ఉచిత సేవా కార్యక్రమాల్లో పాల్గొంటూ గుండారాం గ్రామంలో మహిళా భవనం కోసం పోరాడారు. మండల మహిళా కన్వీనర్ గా నియమించారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు దొమ్మటి నర్సయ్య, యువజన అధ్యక్షుడు బానోత్ రాజు నాయక్, ఎస్సీ సెల్ అధ్యక్షుడు సూడిది రాజేందర్, ఎస్టీ సెల్ ప్రధాన కార్యదర్శి మున్సింగ్,రాథోడ్ బోడావత్ భాస్కర్ జాదవ్, ప్రశాంత్ రాథోడ్, జిల్లా కార్యదర్శి వంగ గిరిధర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## సత్తుపల్లి గడ్డపై కాషాయపు జెండా ఎగురవేయడం ఖాయం...

- ఖమ్మం పార్లమెంట్ ఇంచార్జ్
- రాష్ట్ర నాయకులు దేవకి వాసుదేవరావు

ఖమ్మం/తల్లాడ నవంబర్ 27 (అక్షరంన్యూస్)

భారతీయ జనతా పార్టీ జనసేన ఆధ్వర్యంలో సత్తుపల్లి నియోజకవర్గ భాజపా అభ్యర్థి నంబూరి రామలింగేశ్వర రావువిజయాన్ని కాంక్షిస్తూ సోమవారం తల్లాడ మండలం కలకోడిమా బస్వాపురం గ్రామాల్లో ఇంటింటి కి కరపత్రాన్ని పంచి ప్రచారాన్ని నిర్వహించారు. ఈ ప్రచార కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు పార్లమెంట్ ఇంచార్జ్ దేవకి వాసుదేవరావు పాల్గొని ఓటర్లను ఓట్లు అభ్యర్థిస్తూరైతులకు మద్దతు ధర 3100 ఇస్తామని రైతులకు ఫసల్ బీమా యోజన ద్వారాబీమా కల్పిస్తామని పేదలకుఉచితంగా4 గ్యాస్ సిలిండర్లు ఇస్తామని నవజాత శిశువులకు రెండు లక్షల రూపాయలు ఫిక్స్ చేస్తామని నిరుద్యోగ యువతకు యుపిసిసి తరహాలోనే పారదర్శక పద్ధతిలోపరీక్షలు నిర్వహిస్తామని స్వయం సహాయ బృందాలకు నామ మాత్రపు వడ్డీతో రుణాలు అధికంగా ఇస్తామని డీజిల్ పెట్రోల్ పై వ్యాట్ తగ్గిస్తామని బీసీ ముఖ్యమంత్రిని చేస్తామని ఎస్సి ఉప వర్గీకరణకు వేగవంతం చేస్తామని ఓటర్లను ఓట్లు అభ్యర్థిస్తూకుటుంబ పాలనను అంతమొందించాలని మన పరిపాలన మనం చేసుకోవాలంటే భాజపాకు ఓటు వేయాలని రామ మందిరం నిర్మించిన పార్టీ అని రామమందిర దర్శన భాగ్యం ఉచితంగా కల్పిస్తామని అభ్యర్థిస్తూ ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తల్లాడ భాజాపా మండల అధ్యక్షులు ఆపతి వెంకట రామారావు, సత్తుపల్లి యోజకవర్గ జనసేన యూత్ అధ్యక్షులు సంగీతం సాయిచంద్, జనసేన తల్లాడ మండల అధ్యక్షులు తెనాలి దినేష్, ఎమ్మార్పీఎస్ నాయకులు బాబురావు, నాయకులు నంబూరు శ్రీనివాసరావు, భాజపా నాయకులు ఖమ్మం త్రీ టౌన్ అధ్యక్షులు దోనవనం దాసు, ఖమ్మం 3 టౌన్ జనరల్ సెక్రెటరీ అంకతి పాపారావు, తల్లాడ మండల కార్యదర్శి రాయల రమేష్, యువ మోర్చా అధ్యక్షులు ఎల్లంకి సుధాకర్, కర్నాటి సతీష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## రవీందర్ రెడ్డి గెలుపుతోనే నియోజక వర్గం అభివృద్ధి మంజులా రెడ్డి

మద్నూర్ / నవంబర్ 27(అక్షరం న్యూస్ - కామారెడ్డి )

కామారెడ్డి జిల్లా బాన్సవాడ నియోజక వర్గం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఏనుగు రవీందర్ రెడ్డి గెలుపు కోసం అయన సతీమణి మంజులా రెడ్డి , రవీందర్ రెడ్డి చెల్లి సూచిత్ర బాన్సవాడ పట్టణంలో వాడ వాడ కు తిరుగుతూ ఓటర్లను అవగాహన కల్పించి గెలుపు కొరకు కృషి చేయడం జరుగుతుంది. సోమవారం రోజున స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు అక్బర్, సోహైల్, అన్వార్, రఘు, భాస్కర్ సహకారం తో పట్టణంలోని పలు విధుల గుండా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. రవీందర్ రెడ్డి సతీమణి మంజులా ఇంటింకి వెళ్లి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కు హస్తం (చెయ్యి ) గుర్తుకు ఓటు వేసి ఆశీర్వదించాలని కోరారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే 6 అంశాలు అమలు చేయడం జరుగుతుందని తెలిపారు. ప్రతి కుటుంబ సభ్యులకు 200 యూనిట్ల కరెంటు ఉచితంగా ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. ప్రతి నెల అవసరమగు వంట గ్యాస్ కేవలం 500 రూపాయలకే ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. మహిళలకు బస్సులో ప్రయాణం ఉచితంగా ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. విద్యార్థులకు స్కాలర్ షిప్ లు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. ఇల్లు లేని నీరు పేదలకు 5 లక్షల రూపాయలతో ఇందిరమ్మ గృహ నిర్మాణం కొరకు ఆర్థిక సహకారం అందించడం జరుగుతుందని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే రైతులకు, పెన్షర్లకు, కౌలు రైతులకు పెద్ద పిటా వేయడం జరుగుతుందని తెలిపారు. బి. ఆర్. ఎస్ ప్రభుత్వ హయాంలో మోసాలు తప్ప మంచి చేసిన పని లేదని తెలిపారు. ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీలను ఇప్పటి వరకు నేరవేర్చ లేదని తెలిపారు. రైతు ప్రభుత్వం చెప్పుకునే బి. ఆర్. ఎస్. ప్రభుత్వం ఇప్పటి వరకు రైతుల యొక్క లక్ష రూపాయలు ఇప్పటి వరకు మాఫీ చేయకుండా రైతన్నలు ఆందోళన చెండటం జరుగుతుందని తెలిపారు. బి. ఆర్. ఎస్. ప్రభుత్వ హయాంలో నిత్యావసర సరుకుల ధరలు ఆకాశం అందటం తో సామాన్య ప్రజల జీవనం గాత్యంత్రం కావడం జరిగిందని తెలిపారు. కావున రాష్ట్రం తో పాటు బాన్సవాడ నియోజక వర్గంలో అన్ని వర్గాల ప్రజలు మార్పు కోరకోవడం జరుగుతుందని తెలిపారు. నవంబర్ 30వ తేదీన ప్రతి ఒక్కరు రవీందర్ రెడ్డి గెలుపు కోసం చెయ్యి గుర్తుకు ఓటు వేసి విజయంలో భాగస్వామ్యం కావాలని కోరారు. బాన్సవాడ పట్టణంలోని గాంధీ చౌక్, జండా గల్లీ, మిస్రి గల్లీ, మదీనా కాలనీ, యన్. జిఓస్ కాలనీ లాలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఏనుగు రవీందర్ రెడ్డి సతీమణి మంజులా, చెల్లి సూచిత్ర, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ప్రచారంలో పాల్గొనడం జరిగింది.

## తెలంగాణ రాష్ట్రంలో బీజేపీ పార్టీ అధికారంలోకి జాతీయ అధ్యక్షుడు జె. పి. నడ్డ

మద్నూర్ /నవంబర్ 27(అక్షరం న్యూస్ -కామారెడ్డి )



జుక్కల్ నియోజక వర్గం అసెంబ్లీ సిటు ఎన్నికల ప్రచారంలో బీజేపీ పార్టీ జాతీయ అధ్యక్షుడు జె. పి. నడ్డ మెనూర్ గ్రామంలో నిర్వహించిన సభలో పాల్గొన్నారు. జుక్కల్ బీజేపీ పార్టీ అభ్యర్థిగా మాజీ ఎమ్మెల్యే అరుణ తారకు అన్ని వర్గాల ప్రజలు ఆశీర్వదించి భారీ మెజారిటీ తో గెల్పించాలని జె. సి. నడ్డ కోరారు. సమావేశం లో జె. సి. నడ్డ మాట్లాడుతూ తెలంగాణా రాష్ట్రం లో బీజేపీ పార్టీ అధికారంలోకి రావడం ఖాయం అని తెలిపారు. రాష్ట్ర ప్రజలు మార్పును కోరకోవడం జరుగుతుందని తెలిపారు. ఓటు హక్కు కలిగిన వారు కమలం (పువ్వు ) గుర్తుకు ఓటు వేసి అరుణ తార విజయంలో భాగస్వామ్యం కావాలని కోరారు. అరుణ తార ఎమ్మెల్యే గా ఉన్నప్పుడు జుక్కల్ నియోజక వర్గంలోని గ్రామాలకు మహర్థషా ఏర్పడే విధంగా అభివృద్ధి పనులు చేపట్టడం జరిగిందని తెలిపారు. కావున బీజేపీ పార్టీ అభ్యర్థిగా అరుణ తార కు ఆశీర్వదించి రాష్ట్ర అసెంబ్లీకి సాగ పంపాలని ఓటర్లను కోరడం జరిగింది. ఈ కార్యక్రమం లో జుక్కల్ నియోజాకా వర్గం బీజేపీ పార్టీ శ్రేణులు, రాష్ట్ర కోఆర్డినేటర్ ప్రసన్నజిత్ కాలే, తదితరులు పాల్గొన్నారు.

## నెక్కొండలో ఉద్యమ బిడ్డకు జననీరాజనం

- గులాబీమయమైన పల్లెలు
- ప్రచారంలో దూసుకుపోతున్న పెద్ది
- నేను రైతు బిడ్డను రైతుల కష్టాలు నాకు తెలుసు
- ప్రచార కార్యక్రమంలో మాట్లాడిన బిఆర్ఎస్ అభ్యర్థి పెద్ది సుదర్శన్ రెడ్డి..



వరంగల్, నెక్కొండ, అక్షరం న్యూస్ :

నెక్కొండలో ఉద్యమ బిడ్డకు జననీరాజనం పలికిన గ్రామాల ప్రజలు సోమవారం రోజు వరంగల్ జిల్లా నెక్కొండ మండలంలోని నర్సంపేట నియోజకవర్గ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి పెద్ది సుదర్శన్ రెడ్డి నాగారం, చిన్నకొర్పోల్, గుండ్రపల్లి, మడిపల్లి, పెద్దకొర్పోల్, వెంకట్ తండా, నెక్కొండ టౌన్ గ్రామాలలో ప్రచార కార్యక్రమం నిర్వహించారు. పెద్ద ఎత్తున మహిళలు బతుకమ్మ, బోనాలతో, గౌడ కులస్తులు వారి వేషధారణతో ఆహ్వానించారు. గ్రామాలలో పెద్ది సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ.. కాంగ్రెస్ గత 70 సంవత్సరాల పరిపాలనలో చేయని అభివృద్ధి మళ్లీ మాకు ఒక్క అవకాశం ఇవ్వమని అడగడం సిగ్గుచేటు అని కాంగ్రెస్ ప్రభుత్వం పై మండిపడ్డారు. కరోనా వంటి కష్టకాలంలో కూడ బీఆర్ఎస్ ప్రభుత్వం రైతుబంధు,ఆసరా పింఛన్లు వంటి పథకాలను ఆపకుండా ఇచ్చిన ఘనత ఒక్క కేసీఆర్ ప్రభుత్వమే అని వారు తెలిపారు. కరోనా కష్టకాలంలో కాంగ్రెస్ నాయకులకు ప్రజలు గోసలు గుర్తు రాలేదా అని వారు ప్రశ్నించారు మంచి చేసిన నాయకుని ప్రజలు గుర్తించి ఆశీర్వదించాలని కోరారు. ప్రతి గ్రామం అభివృద్ధి పదంలో ఉంది మిగిలిన పనులను అభివృద్ధి చేసే బాధ్యత కూడా నాదే అని ప్రజలకు భరోసానిచ్చారు. గ్రామాలలో ప్రజల కోరిక మేరకు కుల సంఘాలకు కావలసిన కమ్యూనిటీ హాల్ కూడా ఏర్పాటు చేసే బాధ్యత నాదే అని సంఘం పెద్దలకు హామీ ఇచ్చారు. బీఆర్ఎస్ ప్రభుత్వం గెలిచిన వెంటనే అత్తకు 5వేలు కోడలుకు 3 వేలు కూడా కేసీఆర్ ప్రభుత్వం తీసుకురాబోతుందని వారు తెలిపారు. నేను రైతు బిడ్డని రైతుల కష్టాలు నాకు తెలుసు రైతుల పట్ల అవగాహన లేని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని గెలిపించి ప్రజలు ఆగం కావద్దని కోరారు. కాంగ్రెస్ బిజెపి చేసిన కుట్రల కుప్పటి తో నేడు రైతుల కడుపును కొట్టి రైతులకు రావలసిన రైతు బంధు కూడా రాకుండా ఈసీకి ఫిర్యాదు చేశారని తెలిపారు. దయచేసి కాంగ్రెస్, బీజెపి నాయకులు చేస్తున్న అరాచకాలను ప్రజలు గమనించాలని తెలిపారు. గత డెబ్బై సంవత్సరాల కాంగ్రెస్ పాలనలో జరగని పెద్దకొర్పోల్ వట్టే వాగు బ్రిడ్జిని ఎన్నోసార్లు అసెంబ్లీలో కొట్లాడి మరి తీసుకొచ్చిన ఘనత నర్సంపేట నియోజకవర్గంలో ఒక్క పెద్ది సుదర్శన్ రెడ్డి, అని తెలిపారు. ప్రజలంతా నన్ను ఆశీర్వదించి మరోసారి అధిక మెజార్టీతో గెలిపిస్తే పల్లెలో మిగిలిన పనులన్నీ సంపూర్ణంగా పూర్తిచేసే బాధ్యత నాది అని ప్రజలకు హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో మండల నాయకులు,గ్రామ సర్పంచులు ఉప సర్పంచులు,ఎంపిటిసి,వార్డు మెంబర్లు, బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఓం నమశ్శివాయ నామస్మరణతో మారుమోగిన శివాలయం....

**దీపాలు వెలిగించిన మహిళా భక్తులు...**



ఖమ్మం/వైరా నవంబర్ 27 (అక్షరంన్యూస్)

వైరా పట్టణంలోని పాత శివాలయం అయ్యప్ప క్షేత్రం పల్లిపాడు శివాలయాల్లో పులిగుట్ట లక్ష్మీనరసింహస్వామి దేవాలయం సాయిబాబా మందిరంలో ఉన్న శివలింగం కు భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించారు. ఆ పరమ శివునికి అత్యంత ప్రీతికరమైన కార్తీక పౌర్ణమి ఆదివారం రావడంతో శివాలయాల్లో భక్తులు బారులు తీరారు. ఉదయం పుణ్య స్థానం ఆచరించి ప్రదక్షణ చేసి సాయంత్రం శివాలయాల్లో కార్తీకదీపం వెలిగించారు ఓం నమశ్శివాయ నామస్మరణతో ఆలయ ప్రాంగణాలు మారుమోగాయి స్థానిక రాజరాజేశ్వరి స్వామివారి దేవాలయం శివాలయం నందు జ్వాలా తోరణం ఉత్సవం దీపోత్సవం పంచామృతాలతో అభిషేకములు బిల్వ గుడి సేవలు అన్న ప్రసాద వితరణ కార్తీక విశేష అర్చనలు వైరా శ్రీ హరి హరి సుత అయ్యప్ప క్షేత్రం దీపారాధనలు కార్తీక దామోదర భిషేకములు అత్యంత వైభవంగా జరిగాయి ..పాత శివాలయంలో సహస్రదీపాలంకరణలో దీపాలు వెలిగించారు శివ నామస్మరణతో మారు మోగింది జ్వాలాతోరణం కార్యక్రమాలను శివాలయం ఆలయ ప్రధాన అర్చకులు కేతముక్కల సురేష్ కుమార్ శాస్త్రి ఉమా శంకర్ శాస్త్రి కేతముక్కల అనిరుద్ శర్మ ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి.. మండలంలో ఉన్న శివాలయాల్లో శివ వైష్ణవ శక్తిపీఠాలన్నీ మారుమోగాయి. సూర్యోదయానికి ముందే పెద్ద ఎత్తున మహిళలు కార్తీక 365 వత్తులతో వెలిగించేందుకు ప్రాంతాల శివాలయాలకు చేరుకుని వెలిగించారు ఆలయ ప్రాంగణంలో మట్టి ప్రమిదలు ఉసిరికాయ నిమ్మకాయ పరిధిలోను మరికొందరు పిండి ప్రమిదలు లోను నెయ్యి నువ్వులు నూనెతో దీపాలు వెలిగించి కోరికలు తీర్చాలని కొందరు కోర్కెలు తీరాయని మరికొందరు మొక్కుకున్నారు. కార్తీక పౌర్ణమి కి వచ్చే భక్తుల కోసం శివాలయంలో కావలసిన ఏర్పాట్లను చేశారు భక్తులు పౌర్ణమి సందర్భంగా ప్రత్యేక అభిషేకాలు నిర్ణయించుకోవడానికి కార్తీక్ దీపాలు వెలిగించడానికి అత్యధిక సంఖ్యలో వచ్చే మహిళా భక్తులకు కావలసిన ఏర్పాట్లను శివాలయం కమిటీ ఏర్పాటు చేశారు. ఆవరణలో కార్తిక దీపాలు వెలిగించేందుకు సులువుగా ఉండే విధంగా బెంచ్ లను ఏర్పాటు చేశారు. ఆలయాలకు మండలం పట్టణం నుండే కాకుండా పరిసర మండలలా నుండి భక్తులు సందర్శించి ప్రత్యేక పూజ కార్యక్రమంలో పాల్గొన్న నందున కావాల్సిన ఏర్పాట్లను తీర్థ ప్రసాదాలు అందించడానికి ఏర్పాట్లు చేశారు. ఈ కార్యక్రమాన్ని చూసేందుకు ఆలయాల లోపల ఆలయాల బయట ఆరుబయట ప్రాంతాల్లో ఉండి జ్వాలాతోరణ కార్యక్రమం కనులారా చూసేందుకు పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చారు శివాలయాలతో పాటు వైష్ణవఅమ్మవారి ఆలయాలలో తదితర దేవాలయాల్లో కూడా కార్తీక దీపాలను వెలిగించారు.అన్ని శివాలయాల్లో భక్తి జనసందోహంతో భక్తులు నిండిపోయారు.

## అభిషేక ఆధ్వర్యంలో టిఆర్ఎస్‌లో చేరిక



జ్యోతి నగర్ నవంబర్ 27 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

ఎన్టిపిసి కృష్ణానగర్ లో గల బిజెపి సీనియర్ నాయకుడు చల్లా శ్రీనివాస్ డిప్యూటీ మేయర్ నడిపెల్లి అభిషేక్ రావు ఆధ్వర్యంలో గౌరవ ఎమ్మెల్యే చంద్రన్న చేతుల మీదుగా కండువా కప్పుకొని బిఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ ముఖ్య నాయకులు చంద్రమౌళి ఆర్ శ్రీనివాస్ కార్యకర్తలు పాల్గొన్నారు

# దేశమంతా నమ్మి ఏకైక గ్యారెంటీ నరేంద్ర మోఢీ పాలన

- కమలం గుర్తుకే ఓటు వేయండి.
- అస్సాం ముఖ్యమంత్రి హిమంత్ భీశ్వ శర్మ.



వరంగల్ జిల్లా /సంగెం /నవంబర్ 27/అక్షరం న్యూస్ విలేఖరి, అధరసాని రాజేశ్వర్ రావు.

సంగెం మండలంలోని పెట్రోల్ పంపు నుండి అంబేద్కర్ సెంటర్ వరకు స్ట్రీట్ కార్నింగ్ మీటింగ్ కి సోమవారము మధ్యాహ్నాము అస్సాం ముఖ్యమంత్రి హిమంత్ భీష్మ శర్మ పాల్గొన్నారు. మీటింగ్ ఉద్దేశించి అస్సాం ముఖ్యమంత్రి మాట్లాడుతూ..కాంగ్రెస్ పార్టీ ఈ గ్యారెంటీ ఆ గ్యారెంటీ అని అంటుంది, ఏ ఒక్కటి కూడా అమలు చేయలేదు.ఢిల్లీలో లేదు కాంగ్రెస్ ప్రభుత్వము అని అస్సాం ముఖ్యమంత్రి హిమంత్, భీస్వా శర్మ అన్నారు. రాహుల్ గాంధీకీ 54 సంవత్సరాలు..నాకు కూడా 54 సంవత్సరాలు నాకు పెళ్లి అయింది పిల్లలు ఉన్నారు. కానీ రాహుల్ గాంధీకి పెళ్లి కాలేదు ఇంతవరకు రాహుల్ గాంధీ జీవితాంతం కూడా యువనేతగా ఉంటాడా? మరి ఇప్పటివరకు రాహుల్ గాంధీ జీవితానికి గ్యారెంటీ లేదు. నీకే మీ అమ్మ సోనియా గాంధీ గ్యారెంటీ ఇవ్వట్లేదు తెలంగాణకి ఏం గ్యారెంటీ ఇస్తారు? నీ గ్యారెంటీ నువ్వు ఇచ్చుకోలేవు, ఈ ప్రజలకు ఏమి ఒప్పుకున్నది ఇవ్వగలుగుతావు?అందుకే కర్ణాటకలో కూడా గ్యారంటీలో అని చెప్పి అక్కడ ఒక గ్యారెంటీ కూడా అమలు చేయలేదు. హిమాచల్ ప్రదేశ్ లో కూడా గ్యారెంటీ ల పేరు చెప్పి గెలిచి అక్కడ కూడా ఏం చేయలేదు.ఈ దేశంలో గ్యారెంటీకి మారుపేరు నరేంద్ర మోడీ.అందుకే కమలం పువ్వుకు ఓటు వేసి పరకాల నియోజకవర్గంలో బిజెపి అభ్యర్థి పగడాల కాళీ ప్రసాద్ రావు కి అధిక మెజారిటీతో గెలిపించగలరని కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి కార్యవర్గ సభ్యులు పెసరు విజయ చందర్ రెడ్డి, బిజెపి మండల పార్టీ అధ్యక్షుడు బుట్టి కుమారస్వామి, జిల్లా నాయకులు మొలుగూరి చౌకీదర్ శ్రీనివాస్, మరియు బిజెపి కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## పూల కోసం పోయి బావిలో శవమైన యువకుడు..



కరీంనగర్,సైదాపూర్,నవంబర్27(అక్షరం న్యూస్):పూల కోసం,పాల కోసం వ్యవసాయ బావి కాడికి వెళ్లి పూరెళ్ళ నాగరాజు (28)అనే యువకుడు బావిలో పడి శవమై తేలాడు.పోలీసులు గ్రామస్తుల వివరాలు ప్రకారం.మండలంలోని బోమ్మకల్ గ్రామవాసి పూరెళ్ల నాగరాజు ఇంట్లో నోములు ఉన్నందున తేదీ 25.11.2023 న ఉదయం వ్యవసాయ బావి వద్దకు వెళ్ళి పాలు,పూల తీసుకు రావడానికి వెళ్లి ఎంతకీ తిరిగి రాకపోవడంతో కుటుంబ సభ్యులు,గ్రామంలో కలియ తిరిగినా ఆచూకీ లభించలేదని,తేదీ 27.11.2023 సోమవారం ఉదయం కౌలు దారు బావి కాడికి వెళ్లి కరెంట్ పెట్టే సమయంలో బావిలో శవం తేలి ఉండడంతో కుటుంబ సభ్యులకు సమాచారం ఇవ్వడంతో బావి కాడికి వెళ్లి చూడగా మృతదేహం నాగరాజు దే నని ధృవికరించుకుని,పోలీసులకు మృతుడి బాబాయ్ పూరెల్ల శ్రీనివాస్ పోలీసులకు పిర్యాదు చేయగా,ఎస్ఐ జన్ను ఆరోగ్యం కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

# కెసిఆర్ సహాకారం తోనే మైనారిటీలా అభ్యున్నతి హన్మంత్ షిండే

**మద్నూర్ /నవంబర్ 27(అక్షరం న్యూస్ -కామారెడ్డి )**



జుక్కల్ నియోజక వర్గం బి. ఆర్. ఎస్. పార్టీ ముస్లిం మైనారిటీలా సమావేశం బిచ్కుంద కేంద్రంలోని బండాయప్ప ఫంక్షన్ హాల్ లో ఏర్పార్చుడం జరిగిందని మైనారిటీ సీనియర్ నాయకుడు కలిం పటేల్ తెలిపారు. సమావేశంలో నియోజక వర్గం ముస్లింలు మాట్లాడుతూ బి. ఆర్. ఎస్. ప్రభుత్వం రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్ మైనారిటీలా అభ్యున్నతి కొరకు పాటుపడే వ్యక్తి అని తెలిపారు. మైనారిటీల సంక్షేమం కొరకు షాదీ ముబారక్, రాష్ట్ర వ్యాప్తంగా 205 మైనారిటీ గురుకుల పాఠశాలల ద్వారా పెద విద్యార్థులకు ఆంగ్ల మద్యమం లో ఉచిత విద్యను అందిస్తున్నారని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా గంగా జమున తహజిబ్ లాంటి వాతావరణం ఏర్పార్చి అన్ని వర్గాల వారు సోదరా భావంతో కలిసి మెలిసి ఉండే వాతావరాన్ని రాష్ట్ర వ్యాప్తంగా ఏర్పార్చుడం జరిగిందని తెలిపారు. ముస్లిం అభ్యున్నతి కొరకు పాటుబడుతున్న బి. ఆర్. ఎస్. ప్రభుత్వం కు ముస్లింల మద్దతు పుష్కాలంగా ఉంటదని తెలిపారు. జుక్కల్ నియోజక వర్గం నుండి మరో సారి కారు గుర్తుకు ఓటు వేసి హన్మంత్ షిండే 4వ విజయంతో అయన రాష్ట్ర మంత్రి వర్గంలో చోటు కలుగే విధంగా కార్యాచరణ తో పాటు ముస్లింలు అందరు అయన గెలుపు కొరకు ప్రతి రోజు ప్రార్థనలు చేయడం జరుగుతుందని తెలిపారు. బి. ఆర్. ఎస్. ప్రభుత్వ హయాంలో ఇమామ్, మౌజన్ లకు ప్రతి నెల జిత బత్యం కెసిఆర్ సంక్షేమం ద్వారానే సాధ్యం అయ్యిందని తెలిపారు. ఇటు సంక్షేమ పథకాలతో పాటు అటు ముస్లిం విద్యార్థులకు ఉచిత నాణ్యమైన విద్య అందిస్తున్న విషయం సభ సమూకంగా తెలియజేశారు. జుక్కల్ నియోజక వర్గం లో బిచ్కుంద కేంద్రంలో హన్మంత్ షిండే కృషి స్వభావం తో ఉర్దూ జూనియర్ కళాశాల మంజూరు చేసి వారి పిల్లలకు పెద్ద పిటా వేయడం జరిగిందని తెలిపారు. అందరు కలిసి కట్టుగా ఏర్పడి లోకల్ లో ఎల్లప్పుడూ ఉండే హన్మంత్ షిండే గెలుపులో ప్రతి ఒక్కరు భాగస్వామ్యం కావాలని నియోజక వర్గం సీనియర్ నాయకుడు కలిం పటేల్ పిలుపునిచ్చారు.

సమావేశం లో ఎమ్మెల్యే హన్మంత్ షిండే మాట్లాడుతూ మైనారిటీలా అభ్యున్నతి కొరకు ఎల్లప్పుడు ఆలోచించే కెసిఆర్ ద్వారానే ముస్లింలకు పెద్ద పిటా వేయడం జరుగుతుందని తెలిపారు. మైనారిటీలా విద్యార్థుల కొరకు గురుకులాలు, పేద కుటుంబంలోని ఆడ పిల్లల పెళ్లి ఖర్చులకు ఆర్థిక సహాకారం, షాదీ ఖానా, కబ్రస్థాన్ ప్రహరీ గోడల కొరకు నిధులు మంజూరు నియోజక వర్గంలో నిర్మాణాలు, కొన్ని దగ్గర పనులు పూర్తి చేసి ఇవ్వడం జరిగిందని తెలిపారు. కాంగ్రెస్, బీజేపీ పార్టీ వారు కేవలం ఎన్నికల సమయంలో వచ్చి లేనిపోని మాటలు చెప్పి వెళ్లిపోవడం తప్ప కష్ట సుఖలలో ఉన్నప్పుడు ఎవరు కూడా సహకారం మనోదైర్యం ఇవ్వరని తెలిపారు. నేను మీ ఇంటి వాడిని అనుకోని స్థానికంగా ఉండి ఎల్లప్పుడూ మీకు 24 గంటల పాటు బిచ్కుంద కేంద్రంలో అందుబాటులో ఉండి మీకు సేవాలు అందించడానికి స్థానికంగా ఉండటం జరుగుతుందని తెలిపారు. మైనారిటీ విద్యార్థులు కూడా 10వ తరగతి వరకు చదివి తమ యొక్క భవిష్యత్తును నాశనం కాకుండా వారు కూడా ఇంటర్, డిగ్రీ ఉన్నత చదువు చదవాలనే ఆలోచనతో రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్ దృష్టికి తీసుకోవెల్లి బిచ్కుంద కేంద్రంలో ఉర్దూ మీడియం కాలేజీ ప్రారంభించి విద్యార్థులు ఉన్నత విద్య నేర్చుకునేటట్లు పార్టీ ద్వారా సేవాలు అందించడం జరిగిందని తెలిపారు. వెనుకబడిన జుక్కల్ నియోజక వర్గం నుండి ఉర్దూ ఇంటర్ పూర్తి చేసుకొని విద్యార్థులు, విద్యార్థినియులు డైట్ సెట్ రాసి వారు కూడా ఉర్దూ టీచర్ ట్రైనింగ్ పూర్తి చేసుకొని డియస్సి ద్వారా ఉర్దూ ఉపాధ్యాయ పోస్టులు పట్టుదల కృషి శ్రమ తో ప్రభుత్వ టీచర్ ఉద్యోగాలు సాధించాలని మనస్ఫూర్తిగా మైనారిటీ విద్యార్థులు విజయాలు సాధించాలని హన్మంత్ షిండే సభ ద్వారా తెలియజేయడం జరిగింది. బి. ఆర్. ఎస్. ప్రభుత్వం మైనారిటీలకు అన్ని రకాలుగా సహకారం అందించడం జరుగుతుందని తెలిపారు. సభలో హన్మంత్ షిండే కు మైనారిటీ వర్గాలు సన్మానం చేసి వారి యొక్క విజయంలో ప్రతి ముస్లిం ఓటర్లు కారు గుర్తుకు ఓటు వేసి భారీ విజయాన్ని అందించడం జరుగుతుందని తెలిపారు.నియోజక వర్గం నుండి వచ్చిన మైనారిటీ ముస్లింలు హన్మంత్ షిండే కు మద్దతు పలుకుతూ నవంబర్ 30న కారు గుర్తుకు ఓటు వేసి గెల్పించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమం లో జుక్కల్ నియోజక వర్గం మండలాల నుండి ముస్లిం మైనారిటీలు పాల్గొన్నారు. ఈ సమావేశానికి విజయవంతం చేసిన మైనారిటీ సీనియర్ నాయకులు కలిం పటేల్, అసద్, కోప్షన్ మెంబర్ జావీద్, మొయిన్ పటేల్, సుల్తాన్, తదితరులకు ప్రత్యక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమం లో నియోజక వర్గం మైనారిటీలు, తదితరులు పాల్గొన్నారు.

# బీజేపీ,బీ ఆర్ ఎస్ దొందు దొందే..కాంగ్రెస్ నాయకులు చక్ర దర్ రెడ్డి



రాజన్న సిరిసిల్ల/ముస్తాబాద్/నవంబర్-27(అక్షరం న్యూస్)

బీజేపీ బీ ఆర్ ఎస్ రెండు ఒకటేనని అన్నారు

ఢిల్లీ లిక్కర్ స్కామ్ కేసులో బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత కు ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ నోటీసులు జారీ చేసినకవిత ను ఎందుకు అరెస్టు చేయడం లేదని కాంగ్రెస్ నాయకులు కనమేని చక్రధర్ రెడ్డి ప్రశ్నించారు. బీ ఆర్ ఎస్ బీజేపీ పార్టీ లు రెండు ఒకటేనాని తేటతెల్లం అయింది అన్నారు.సోమవారం ముస్తాబాద్ మండల కేంద్రం లో కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో యెల్ల బాల్ రెడ్డి ఆధ్వర్యంలో పత్రిక సమావేశంలో మాట్లాడారు.బీజేపీ అభ్యర్థి రాణి రుద్రమదేవి ముస్తాబాద్ రోడ్ షోలో కేకే మహేందర్ రెడ్డి చుట్టపు చూపుగా వస్తారని మాట్లాడడం సమంజసం కాదని దానిని తప్పు బట్టారు.కేకే స్థానికుడు అని స్వంత ఖర్చులతో పార్టీ ని నడపరని అన్నారు స్థానికుడు యినా కేకే ప్రజలకు సాయం చేశాడని, ప్రజలు కుల సంఘలకు ఆర్థిక సాయం అందచేసి పేదల ప్రజల పక్షాన నిలుస్తున్నారని అన్నారు

: కేకే మహేందర్ రెడ్డి కి సామాజిక ఓట్లు చీల్చడానికి రాణి రుద్రమదేవి కి బీ ఆర్ ఎస్ లోపాయకారి ఒప్పందం తో టికెట్ ఇవ్వడం జరిగింది అని అన్నారు ప్రజలు ఇదంతా నిశితంగా గమనిస్తున్నారని , కేటీఆర్ గెల్పించడానికి ప్రయత్నం అన్నారు. ఎన్నికల కమిషన్ కేసీఆర్ అల్లుడు హరీష్ రావు జనగామ లో ఎన్నికల ప్రచారం లో నిబంధనలకు విరుద్ధంగా చెప్పడం వలనే రైతు బంధు ఆగిపోయింది అన్నారు ఎన్నికల కోడ్ ఎలాంటి సంక్షేమ పథకాలు ప్రవేశ పెట్టారదుఅన్నారని

చేసింది వారే దానిని కాంగ్రెస్ పై అపదు వేస్తున్నార అన్నారు కావాలని రైతుల కడుపు మీద కొట్టే పనులు కాంగ్రెస్ చేయదని అన్నారు బీ ఆర్ ఎస్ నినాదం యినా సారు కారు పదహారు మళ్ళీ రారు అని ఎద్దేవా చేశారు.కరెంట్ పై కాంగ్రెస్ పై విష ప్రచారం చేస్తున్నారని అన్నారు.రేవంత్ మాట్లాడిన మాటలను ఎడిట్ చేసి జిమ్మిక్కులు చేస్తున్నారు ని అన్నారు

సర్వేలన్ని రాష్ట్రము లో కాంగ్రెస్ అనుకూలంగా ఉందని తెలిపుతున్నాయి అన్నారు.రాష్ట్రంలో మార్పు రావాలి అని ప్రజలు కోరుకుంటున్నారని అన్నారు.ఏ ఊరు కు వెళ్లిన బ్రహ్మరథం పడుతూ భరోసా చెపుతున్నారనిఅన్నారు 30 న జరగబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి కేకే మహేందర్ రెడ్డిని బారి మెజార్టీ ఇవ్వాలని కోరారు ఈ సమావేశంలో కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు గజ్జెల రాజు ఎంపిటీసీ గుండెల్లి శ్రీనివాస్,ఒరుగంటి తిరుపతి, దీటి నర్సింలు నరేష్ కుమార్.తదితరులు పాల్గొన్నారు

# రెండేళ్లుగా ఉద్యోగం ఇవ్వకుండా ఖాళీలేవని తిప్పుతున్న ఎన్టిపిసి కాంట్రాక్టర్లు...

**బోరున విలపిస్తున్న కార్మిక కుటుంబాలు**



జ్యోతి నగర్ నవంబర్ 27 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

ఎన్ టి పి సి ప్లాంట్ లో గత 35 సంవత్సరాల నుండి ప్లాంటు లోని ఎలక్ట్రికల్ విభాగంలో ఆపరేషన్ డిపార్ట్మెంట్లో, హౌస్ కీపింగ్ లో, అలాగే టౌన్షిప్ లోని ఎలక్ట్రికల్ మరియు ఇతర విభాగాలలో పనిచేస్తున్న కార్మికులను 60 సంవత్సరాలు పైబడిన అని చెప్పి పనిలో నుండి ఆపినారు, అలాగే కొంతమంది అనారోగ్యం వలన మృతి చెందిన కార్మికులు ఉన్నారు.ఈ యొక్క కార్మికుల డిపెండ్లను డ్యూటీలోకి తీసుకోవడంలో ఎన్టివిసి యాజమాన్యం అనేక రకాలుగా ఇబ్బందులు పెడుతూ రెండు సంవత్సరాలు, సంవత్సరం ఉన్నారా నుండి పనిలోకి తీసుకోకుండా కాలయాపన చేస్తున్నారు. ఇట్టి విషయంలో ఈ యొక్క కార్మికుల డిపెండెంట్ లు అనేక సార్లు సంబంధిత కాంట్రాక్టర్లు మరియు అధికారుల దగ్గరికి వెళ్లిన మొరపెట్టుకున్నప్పటికీ స్పందించలేదు. జెఎసి యూనియన్ నాయకులు కూడా వెళ్లి మాట్లాడినప్పటికీ ఏదో ఒక కారణం చెప్పి ఇప్పటివరకు వారిని పనిలోకి తీసుకోవడం లేదు. కారణం అడిగితే మీ స్థానములో వేరే వాళ్ళు చేస్తున్నారు అక్కడ ఖాళీలు లేవు అని చెప్పుతు మిమ్ములను వేరే చోటికి పంపిస్తాము అంతవరకు ఆగండి చెప్పుతూ కాలయాపన చేస్తున్నారు. ఇప్పటికే ఈ యొక్క కార్మికులు గత రెండు సంవత్సరాలు, సంవత్సర ఉన్నారా, కాలం నుండి యాజమాన్యాల చుట్టూ ,సంబంధిత కాంట్రాక్టర్ల చుట్టూ తిరిగి తిరిగి అలిచిపోయిన ఈ కార్మికులు చివరకు ఈరోజు గేట్ నెంబర్ టు వద్దకు వచ్చి ప్లాంట్ లోపటికి వెళుతున్న కాంట్రాక్టు కార్మికుల సమక్షంలో వారి గోడు చెప్పుకుంటూ మాకు న్యాయం జరిగేలాగా చూడండి అని చెప్పుకుంటూ ఏడ్చారు. వీరి గోడు విన్న కార్మికులు కంటతడి పెట్టుకున్నారు.ఈపరిస్థితి ఏర్పడింది. ఇదే సమయంలో ఎన్టిపిసి యునైటెడ్ ఫోరం నాయకులు చిలుక శంకర్ రాధారపు రాజ మల్లయ్య చింతల సత్యం పెగడపల్లి వెంకటస్వామి హాజరై వీరి విషయంలో మేము కూడా అనేక దఫాలుగా యాజమాన్యంతో చర్చించి వీరిని పనిలోకి పెట్టుకోవాలని ఎన్ని విధాల కోరినప్పటికీ ఎన్టిపిసి యాజమాన్యం మొండి వైఖరి వలన ఈ యొక్క కార్మికులను పనిలో పెట్టుకోవడంలేదు. ఎందుకంటే వీరి స్థానంలో వేరే వాళ్ళని పెట్టినారు. వీళ్లను పనిలోకి తీసుకోవాలంటే వాళ్లను ఆపాలి కానీ వాళ్లను ఆపే పరిస్థితి సంబంధిత యాజమాన్యానికి లేదు ఎందుకంటే వీళ్లను వాళ్లే పెట్టినారు కాబట్టి. వీళ్లను ఆపితే యజమానికి ఎలాంటి ఇబ్బంది ఉంటుందో కార్మికుల అర్థం చేసుకోవాలి.ఇలాంటి పరిస్థితి టౌన్ షిప్ లోని ఎలక్ట్రికల్ డిపార్ట్మెంట్లో పనిచేస్తున్న బాబూజీ అనే కార్మికుడు అనారోగ్యంతో చనిపోతే అతని స్థానంలో అతనికి సంబంధించినటువంటి వ్యక్తిని కాకుండా వేరే ఒక మనిషిని పెట్టినారు. డిపెండెంట్ కార్మికుడిని పెట్టుకోమని అడిగితే సంబంధిత అధికారి రవిసభావాత్ తీసుకోవడం లేదు ఏజీఎం హెచ్ ఓ డి హెచ్ఆర్ గ చెప్పినప్పటికీ కూడా ఇతనిని తీసుకోవడం లేదు. కారణం అడిగితే తన ప్లేసులో వేరే ఒకరు ఉన్నారు అని అంటున్నాడు ఈ ఇతనిని ఆపడానికి ఈ సార్ కు ఎందుకు ఇబ్బంధొ కార్మికుల అర్థం చేసుకోవాలి. అలాగే ప్లాంట్ లోపట ఎలక్ట్రికల్ డిపార్ట్మెంట్లో ఎండి మౌలానా, టి జిమ్మికిలాల్ అనే కార్మికుల విషయంలో కూడా సంబంధిత డిపార్ట్మెంట్ ఇదే సమాధానం చెబుతున్నారు. అలాగే మెయిన్ ప్లాంటు లో కె నారాయణ, హౌస్ కీపింగ్ లో జి యాదగిరి సిహెచ్ రాజయ్య తో పాటు తదితరుల విషయంలో కూడా ఇదే పరిస్థితి కొనసాగుతుంది అని ఆవేదన వ్యక్తం చేశారు.ఇప్పటికైనా ఎన్టిపిసి యాజమాన్యం పై విషయాలపై ఆలోచన చేసి ఈ యొక్క డిపెండెంట్ కార్మికులను వారి వారి స్థానాలలోనే వెంటనే తీసుకోవాలని కోరుతున్నాము. లేనియెడల మళ్ళీ పెద్ద ఎత్తున ఉద్యమాలు చేయక తప్పదని ఎన్ టి పి సి యాజమాన్యానికి తెలియజేస్తున్నాను యునైటెడ్ ఫోరం నాయకులు చిలుక శంకర్ నాంసాని శంకర్ బి చందర రాదారపు రాజ మల్లయ్య చింతల సత్యం ఆర్ లక్ష్మణ్ పి. వెంకటస్వామి నాగభూషణం సత్యం శ్రీనివాస్ టి శ్రీనివాస్. తెలిపారు.

## పరకాల మహిళలు బిజెపి పార్టీని గెలిపిస్తారు...

- ఓటుకు పదివేలు ఇచ్చిన ధర్మారెడ్డిని బొంద పెట్టాలి...
- బిజెపి ప్రచారంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే మొలుగూరి ...



హనుమకొండ / పరకాల/ నవంబర్ 27, అక్షరం న్యూస్.

పరకాల పట్టణంలో భారతీయ జనతా పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ పగడాల కాళీ ప్రసాద్ ఎన్నికల ప్రచారంలో భాగంగా సగర వీధి, భూపాలపల్లి రోడ్, పోచమ్మ గుడి, మెయిన్ రోడ్డుపై పరకాల మాజీ ఎమ్మెల్యే మొలుగూరి బిక్షపతి ప్రచారం నిర్వహించారు. పరకాల పట్టణ మహిళలు మంగళహారతులతో స్వాగతం పలుకుతూ, ప్రజలు బాణాసంచా పేల్చి సంతోషం వ్యక్తం చేశారు. బిజెపి పార్టీకి జై కొడుతూ పరకాల ప్రాంతమంతా కాషాయమై ఉత్సాహంగా ప్రచారం నిర్వహించారు. ఈ ప్రచారంలో ఆయన మాట్లాడుతూ 25 రాష్ట్రాల్లో పరిపాలించే భారతీయ జనతా పార్టీ అని 25 రాష్ట్రాల సంక్షేమ పథకాలు అందించే భారతీయ జనతా పార్టీ గెలిపిస్తే తెలంగాణలో ప్రజాస్వామ్యుతంగా బీసీ ముఖ్యమంత్రి గెలుస్తాడని అన్నారు. పరకాల మహిళలకు ఓటర్లకు నిజా నిజాలు తెలుసని అన్నారు. పరకాలలో ఇద్దరు రెడ్డి సామాజిక వర్గానికి చెందిన వ్యక్తులు పోటీ చేస్తున్నారని నర్సంపేట అభివృద్ధికి ఆటంకం కలిగించిన వ్యక్తిని రేవూరి ప్రకాష్ రెడ్డి అని, రెండో వ్యక్తి పరకాల ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి పరకాలను అన్ని రకాల అన్యాయం చేసిన వ్యక్తి అని అన్నారు. ఎక్కడ మొరం కనపడితే అక్కడ దొంగలించడమే ధర్మారెడ్డికి తెలుసు అని పరకాలలో రెండుసార్లు గెలిచి వేల కోట్లు సంపాదించిన ధర్మరెడ్డి బొంద పెట్టాలని గుర్తు చేశారు. పరకాలలో ఒక బీసీ బిడ్డ బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ కాళి ప్రసాద్ కు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ ప్రచారంలో బిజెపి రాష్ట్ర నాయకులు దేవు సాంబయ్య, దేవునూరి మేఘనాథ్,దుబాసి వెంకటస్వామి, పట్టణ అధ్యక్షుడు మార్త బిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

## రెండు కోట్ల 18 లక్షల నగదు పట్టుకున్న ఎన్నికల అధికారులు... కేసు నమోదు



జ్యోతి నగర్ నవంబర్ 27 పెద్దపల్లి జిల్లా అక్షర న్యూస్

ఆదివారం రాత్రి10:10 గంటలకు ఎన్టీపీసీ కృష్ణ నగర్ లోని ఒక ఇంట్లో అసెంబ్లీ ఎలెక్షన్ లలో ఓటర్లకు పంచేందుకు డబ్బులు దాచిపెట్టినరని అనుమానంగా ఉందని అట్టి ఇంటిని తనిఖీ చేయాలని సి విజిల్ అప్లికేషన్ ద్వారా వచ్చిన ఫిర్యాదులపై రామగుండం నియోజక వర్గ ఫ్లయింగ్ స్క్వాడ్ / మెజిస్టిట్ టీం నెంటర్-%×౩% ఇన్ చార్జి మహమ్మద్ సినదుద్దీన్ గారు తన టీం తో కృష్ణ నగర్ లోని హౌస్ నెంబర్ 5-6-151/%దీ% నందు తనిఖీ చేయగా అట్టి ఇంట్లో రామగుండం నియోజక వర్గ అసెంబ్లీ ఎన్నికలలో పోటీ చేస్తున్న ఒక అభ్యర్థి కి చెందిన నగదు రూ. 2,18,90,000-00 (రెండు కోట్ల పద్దెనిమిది లక్షల తొంభై వేల రూపాయలు). అభ్యర్థి ఫోటో ముద్రించిన సీసాపు వాటర్ బాటిల్ డబ్బాలు అభ్యర్థి ప్రచార కర పత్రాలు మరియు అభ్యర్థి ఫోటో ముద్రించిన టీ షర్టులు లను పంచుల సమక్షం లో స్వాధీనపర్చుకుని ఐ టి డిపార్ట్మెంట్ వారికి సమాచారం అందించి, ఈ రోజు స్వాధీన పరచుకున్న నగదు ఇతర వస్తువులను తదుపరి చర్య నిమిత్తం ఎన్టీపిసి పోలీస్ స్టేషన్ తీసుకు వచ్చి ఎస్సై జీవన్ కు అందచేయగా కేసు నమోదు చేసి విచారణ చేపట్టడం జరిగిందని రామగుండం పోలీస్ కమిషనరేట్ కమిషనర్ వేమా రాజేశ్వరి ఒక ప్రకటనలో తెలిపారు. కేసు వివరాలను వివరించారు

**స్వాధీన పరచుకున్న నగదు మరియు వస్తువులు**

1). రూ. 2,18,90,000-00 (అక్షరాల రెండు కోట్ల పద్దెనిమిది లక్షల తొంభై వేల రూపాయలు నగదు)

2). అభ్యర్థి యొక్క పార్టీ ప్రచార కర పత్రాలు-06 బండల్స్

3). అభ్యర్థి ఫోటో ముద్రించిన 30-టీ షర్టులు

4). అభ్యర్థి ఫోటో ముద్రించిన 1800 సీసపు వాటర్ బాటిల్(90 డబ్బాలు)

తేదీ: 26/11/2023 రోజున సాయంత్రం 05 :00 గంటలకు రామగుండం నియోజక వర్గ ఫ్లయింగ్ స్క్వాడ్ / మెజిస్టిట్ టీం నెంటర్-%ఎ×××% ఇన్ చార్జి %దీ%. నవీన్ గారు తన టీం తో రామగుండం %దీ% పవర్ హౌస్ గడ్డ వద్ద వాహన తనిఖీ లు చేయుచుండగా, అనుమనస్పదంగా వెళ్తున్న ఒక ఇన్నోవా వాహనం నెం %ఞా-10-ఞు%-2002 ఆపి తనిఖీ చేయగా, అట్టి వాహనంలో కల బ్యాగ్ లో రూ. 50 లక్షల నగదు ఎటువంటి రశీదులు లేకుండా పట్టు బడడం తో వాహన యజమాని ని నగదు గురించి ప్రశ్నించగా నగదుకి సంభందంచిన ఏ విధమైన రశీదులు కానీ ఆధారాలు కానీ చూపక పోవడంతో, అట్టి 50 లక్షల నగదుని పంచుల సమక్షం లో స్వాధీన పర్చుకుని తదుపరి చర్య గురించి డిస్ట్రిక్ట్ గ్రీవెన్స్ కమిటీ కి అప్పీల్ గురించి నివేదించనైనది .

## సండ్ర ను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని బిసి (ఆర్.కృష్ణయ్య) జాతీయ సంఘ నాయకుల పిలుపు

నవంబర్ 27 ( (అక్షరంన్యూస్)

కల్లూరు పట్టణ కేంద్రంలోని బిఆర్ఎస్ మండల కార్యాలయంలో బీసీ జాతీయ సంక్షేమ సంఘం (ఆర్ కృష్ణయ్య ) ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా బిసి ఐక్యవేదిక జిల్లా అధ్యక్షులు మేకల సుగుణారావు, తెలంగాణ బి సీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు పిండిప్రోలు రామ్మూర్తి లు మాట్లాడుతూ,బీసీల ఆర్థిక అభివృద్ధికి కేసిఆర్ ఎంతో కృషి చేశారని అన్నారు.బీసీల ఆత్మగౌరవం పెంచడానికి

చాకలి ఐలమ్మ మొదలుకొని సర్దార్ పాపన్న గౌడ్ వరకు ప్రతి నియోజకవర్గ కేంద్రాల్లో వారి విగ్రహాలను నెలకొల్పారని, చట్టసభలకు ఎంపిక విషియం లో బీసీ లకు సముచిత స్థానం కల్పించారని, వద్దిరాజు రవిచంద్ర లాంటి నాయకులను గౌరవిస్తూ రాజ్యసభ సభ్యులుగా ఎంపిక చేశారని అన్నారు.

# ముస్లింలసంక్షేమానికి బీఆర్ఎస్ ప్రభుత్వం పెద్దపీట

- ఎల్లారెడ్డి ఎమ్మెల్యే బీఆర్ఎస్ అభ్యర్థి: జాజల సురేందర్
- ఎల్లారెడ్డిలో విజయవంతమైన మైనారిటీల ఆశీర్వాద సభ
- వేలాదిగా తరలివచ్చిన మైనారిటీలు





కామారెడ్డి జిల్లా/ఎల్లారెడ్డి/నవంబర్ 27/అక్షరం న్యూస్:గత పాలకులు ముస్లిం మై నారిటీలను పట్టించుకోలేదని తెలంగాణలో బి.ఆర్.ఎస్ ప్రభుత్వం ఏర్పడిన తరువాత ముస్లింలకు అండగా నిలిచి ముస్లింల సంక్షే మానికి పెద్ద పీట వేసిందని ఎల్లారెడ్డి ఎమ్మె ల్యే బీఆర్ఎస్ అభ్యర్థి జాజాల సురేందర్ అన్నారు సోమవారం పట్టణ కేంద్రంలోని ముత్యపు రాఘవులు ఫంక్షన్ హాల్లో ఏర్పా టుచేసిన నియోజకవర్గంలోని6మండలాల ముస్లిం మైనారిటీల ఆశీర్వాద సభకుఆయ న ముఖ్య అతిథిగా హాజరయ్యారు ఈ సం దర్భంగా మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభు త్వం అన్ని వర్గాల వారితో సమానంగా ము స్లిం మైనారిటీలను కూడా సంక్షేమ పథకా లు అందజేస్తుందని మతసామరస్యాన్ని కా పాడుతూ అన్ని వర్గాల వారితో సమానం గా షాది ముబారక్ రంజాన్ తోఫా ముస్లిం మైనారిటీల విద్యార్థులకు ప్రత్యేక గురుకు ల పాఠశాలల ఏర్పాటు వంటి అనేక రకాల సదుపాయాలను ఏర్పాటుచేసిందని అన్నా రు తనకు ఎటువంటి భేదాభావాలు లేవని గత 20ఎండ్లుగా నియోజకవర్గ ముస్లిం స హెూదరులతో ఉన్న మంచి సంబంధాలే దీని కి నిదర్శమని అన్నారు తాను కేవలం ఎన్ని కల్లో లబ్ధిపొందడానికే కాకుండా ప్రతి సంవ త్సరంముస్లిం సోదరులకు రంజాన్ నెలలో ఇఫ్తార్ విందు వంటి మతసామరస్యాన్ని పెంచి ప్రేమను పంచే కార్యక్రమాలలో పా ల్గొంటున్నానని గుర్తుచేశారు తనకు మరో సారి ఆశీర్వదించి భారీ మెజారిటీతో గెలి పించాలని ఈ సందర్భంగా ఆయన విజ్ఞప్తి చేశారు నియోజకవర్గ ప్రజలకు ఒక అన్నగా తమ్ముడిగా సొంత కుటుంబ సభ్యునిగా ఉండి అన్ని విధాలుగాఅందుబాటులో ఉం టూ ఆపద సమయాలలో ఎన్నో సేవలను అందించానని గుర్తు చేశారు బి.ఆర్.ఎస్ ప్రభుత్వహయాంలో ఇమామ్ లకు వేతన సదుపాయాన్ని కల్పించామని మసీదుల మరమ్మత్తులకు నిధులను కేటాయించి మ సీదులను అభివృద్ధిపరచడంలో పాలు పం చుకుంటున్నానని అన్నారు ఈద్గా ఖబ్రిస్తా న్ ల ప్రహరీల నిర్మాణానికి కృషి చేశానని తెలిపారుఎంతో మంది పేద ముస్లింలను అక్కునచేర్చుకొని వారిని ఆపద సమయం లో ఆదుకుని వారికి సీఎంఆర్ఎఫ్ చెక్కుల ను అందజేసినట్లు తెలిపారు ఈనెల 30న జరిగే ఎన్నికల్లో మరొక్కసారి కారు గుర్తుకు ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాల ని మిగిలిన అభివృద్ధి పనులతో పాటు పేద ముస్లిం మహిళలకు కుట్టుమిషన్లను అంద జేస్తానని ఈ సందర్భంగా ఆయన హామీ ఇ చ్చారు బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే మహిళలకు గ్యాస్ సిలిం డర్ కేవలం 400 రూపాయలకే అందజేస్తామని తెల్లరేషన్ కార్డు కలిగిన ప్రతి మహిళ కు సౌభాగ్య లక్ష్మి పథకం ద్వారా నెలకు 30 00 రూపాయలు అందజేస్తామని అన్నారు గత ప్రభుత్వాల హయాంలో ముస్లింలు అ భివృద్ధి చెందలేదని బీఆర్ఎస్ ప్రభుత్వం అన్ని వర్గాల వారితో సమానంగా ముస్లింల ను కూడా సంక్షేమ పథకాలు అందజేస్తుంద ని తెలిపారు అందుబాటులో ఉండి సేవల ను అందించే నాయకుడిని గుర్తించి ఆశీర్వ దించి మరోసారి భారీమెజార్టీతో గెలిపించా లని హాజరైన మహిళలకు ప్రత్యేకంగా ఆ యన విజ్ఞప్తి చేశారు సమావేశానికి నియో జకవర్గంలోని 6 మండలాల ముస్లింలు మ హిళలువేల సంఖ్యలో హాజరయ్యారు ఈ కార్యక్రమంలో మునిసిపల్ చైర్మన్ కుడు ముల సత్యనారాయణ జడ్పీటిసి ఉషగౌడ్ మొహమ్మద్ ఇమ్రాన్ సాజిద్ మహమ్మద్ ఇజాస్ అహ్మద్ మస్రూర్ మున్సిపల్ కోఆ ప్షన్ మెంబర్ షేక్ ముజీబుద్దిన్ జిల్లా పరి షత్ కో ఆప్షన్ మెంబర్ సయ్యద్ మొయి నుద్దిన్ మెట్రో యూసఫ్ ఖాన్ నజీబ్ బర్క తుల్లా ఖాన్ తదితరులు టిఆర్ఎస్ పార్టీ మైనారిటీ నాయకులు కార్యకర్తలు భారీ సంఖ్యలో హాజరయ్యారు

# కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మట్టా రాగమయి కి ఘన స్వాగతం పలికిన కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, మహిళలు







**మట్టా రాగమయి కి గ్రామ గ్రామాన నీరాజనం పలికిన మహిళలు..**

ఖమ్మం/ తల్లాడ నవంబర్ 27 (అక్షరంన్యూస్)

తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ జాతీయ నేతలు సోనియా గాంధీ రాహుల్ గాంధీ నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని సత్తుపల్లి నియోజకవర్గం అభ్యర్థిని మట్ట రాగమయి అన్నారు. తల్లాడ, ఎన్టీఆర్ నగర్ నారాయణపురం గ్రామాల్లో సత్తుపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మట్ట రాగమయి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. మట్టా రాగమయి కిపూలతో కోలాటాల ఆటలతో డప్పులతో ఘన స్వాగతం పలికిన కాంగ్రెస్ శ్రేణులు,మహిళలు...ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నవంబర్ 30న జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని గెలుపు కోసం పార్టీ కార్యకర్తలు కృషి చేయాలని కోరారు. కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన వంద రోజుల్లో అమలు చేసే గ్యారెంటీ పథకాలను ఇంటింటికి విస్తృత ప్రచారం చేయాలని కోరారు. కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి రావడం ఖాయం అని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ పది సంవత్సరాల పరిపాలనలో తెలంగాణ రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి నెట్టారని పేదలకు సంక్షేమ పథకాలు అమలు చేయటం లో వి ష ల వం య వ్యా ర ని విమర్శించారు. వచ్చే ఎన్నికల్లో తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని అన్నారు. సత్తుపల్లి నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. గ్యారంటీ పథకాలను వంద రోజుల్లో అమలు చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు జక్కంపూడి కృష్ణమూర్తి, దూడేంటి వీరారెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కాపా సుధాకర్, వేమిరెడ్డి కృష్ణారెడ్డి,సర్పంచ్ పొట్టేటి సంధ్యారాణి, దగ్గుల రఘుపతి రెడ్డి, మాజీ ఎంపీపీ సరికొండ లక్ష్మి పద్మావతి, మాజీ జెడ్పిటిసి ముకర ప్రసాద్, గొడుగునూరి లచ్చిరెడ్డి, పొట్టేటి జనార్దన్ రెడ్డి, రాయల రాము, తుమ్మలపల్లి రమేష్, గోపిశెట్టి వెంకటేశ్వరరావు,వడ్డేల రామారావు, మారెళ్ళ మల్లికార్జునరావు, తాళ్లూరి జోసఫ్, ఎర్రి నరసింహారావు, యూత్ మండల అధ్యక్షుడు కటిక కిరణ్ కుమార్, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు అభిమానులు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



Printed, Published and Owned by Shaik Yacoob Pasha, at Sri Venkateshwara Printers. Published at 7-4-29, Medarabasti Kothagudem, Bhadradri Kothagudem Districrt-507 101, Districrt : Khammam Editor: Shaik Yacoob Pasha, RNI NO. TELTEL/2018/75419, e-mail: aksharamtsnews@gmail.com. Mobile : 9391690609